13-05Pg1fVRS.qxd:13-05Pg1fVRS.qxd 1/1/02 7:11 AM Page 1



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-5-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 102 పేజీలు: 16 వెల: 6.50

రెండుగా చీలిన అన్నాడిఎంకె

5లో

ఉపగ్రహ ప్రయోగాల్లో స్పేస్ ఎక్స్ రికార్డు

నీట్ పరీక్ష రద్దు

- ప్రశ్నపత్రం లీకేజి నిర్ధారణతో ఎన్‌టిఎ నిర్ణయం
- త్వరలో మళ్లీ పరీక్ష
- అదనపు ఫీజులు లేవన్న ఎన్‌టిఎ
- సిబిఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశం

గుంటూరు మే 12 ప్రభాత వార్త ప్రతినిధి : వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ 2026 పరీక్ష రద్దయింది. దేశవ్యాప్తంగా మే 3వ తేదీన జరిగిన ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేష నల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) మంగళవారం అధికారికంగా ప్రక టించింది. రాజస్థాన్‌లోని సికార్ వేదికగా గెస్ పేపర్ రూపంలో జరిగిన ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం నిజమని తేలడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టిఎ స్పష్టం చేసింది. అయితే త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని ఎన్‌టిఎ తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ కేసును దర్యాప్తు చేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)కి అప్పగించింది. నీట్ 2026 కోసం విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ అలాగే కొనసాగుతుందని ఎన్‌టిఎ స్పష్టం చేసింది. గతంలో ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లోనే మళ్లీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించింది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొంది.కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డ్ వివరాలు అన్నీ కేవలం ఎన్‌టిఎ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రకటిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్దని హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కేవలం అధికారిక సమాచారాన్నే అనుసరించాలని ఎన్‌టిఎ సూచించింది.

ప్రశ్నపత్రం లీకేజీ బాధ్యత ఎవరిది ?

వైద్య వృత్తిలోకి ప్రవేశించేందుకు దేశవ్యాప్తంగ లక్షలాది మంది విద్యార్థులు నీట్ 2026 పరీక్షకు హాజర య్యారు. ఎంతో తపనతో ఏళ్ల తరబడి రాత్రి పగలు కష్టపడి చదివారు. తల్లిదండ్రులు తమ >>2

రాష్ట్రంలో ఇక విద్యావిప్లవం

వర్సిటీలలో కొత్త కోర్సులకు శ్రీకారం

క్వాంటం టెక్నాలజీపై ఎయులో తొలి కోర్సు

లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం

విద్యార్థులకు జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ

గడిచిన 23 నెలల్లో 7 లక్షల మందికి ఉద్యోగాలు: సిఎం చంద్రబాబు



మంగళవారం గువాహతిలో హిమంత ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు-2లో

విజయవాడ,మే 12, ప్రభాతవార్తప్రతినిధి: విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చేలా వివిధ కోర్సులు రూపొందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టనున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తోన్న కోర్సులను పునర్ వ్యవస్థీరించాలన్నారు.ఇందుకు వీలుగా అధ్యయనం. పునశ్చరణ అవసరమన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొట్ట మొదటగా కోర్సును ప్రారంభించటంపై ఆంధ్రా యూని వర్సిటీని అభినందించాలన్నారు. రీసెర్చ్, ఇన్నో వేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. గేమ్ చేంజర్‌లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ లాంటి రంగాల్లోనూ కొత్త కోర్సులు రావాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా ఈ కోర్సులు రావాల్సిన అవసరముందన్నారు.

ఈ మేరకు సిఎంఓ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో ఎపిలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని సిఎం అన్నారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వా మ్యాలు కుదుర్చుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ యూనివర్సిటీకి ఏదో ఒక పారిశ్రామిక సంస్థ అనుసంధానమై ఉండేలా చూడాలని సూచనలు చేశారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ కోసం ఓ విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను అందిపుచ్చుకునేలా ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకూ వివిధ పాఠ్యాంశాలను మార్పు చేయటంతో పాటు కెరీర్ బిల్డింగ్, కేరక్టర్ బిల్డింగ్ జరిగేలా ఉండాలన్నారు. ఆరోగ్యం, టెక్నాలజీతో పాటు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేర్పించేలా ఈ పాఠ్యాం శాలు ఉండాలని సూచించారు. దీని కోసం ఐఐటీ చెన్నై సహా వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి సిఫార్సులు తీసుకుని విద్యాశాఖలో అమలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యూనివ ర్సిటీ రికార్డులను కూడా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు లాజిస్టిక్స్, ఏవియే >>2

12 టవర్లలో 288 క్వార్టర్లు

రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపు పూర్తి: మంత్రి నారాయణ

విజయవాడ. మే12, ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని ప్రాంతంలోఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపుగా పూర్తయ్యాయని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. అధికారులు, మంత్రుల నివాస భవన నిర్మాణాలు తుది దశలో ఉన్నాయన్నారు. వారం రోజుల్లో ఎమ్మెల్యే, 20 రోజుల్లో ఎమ్మెల్సీ భవనాలు సాధారణ పరిపాలన (జీఏడీ) శాఖకి అప్పగిస్తామని వివరించారు. ఈ భవనాలకు సంబంధించిన మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. గ్రూప్ 1, గ్రూప్ 2 టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయన్నారు. రైతుల్లో 98.6 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని పేర్కొన్నారు. మంగళవారం రాజధాని అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పలు వివాదాల కారణంగా కొన్ని ప్లాట్లు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. 2027 ఆగస్ట్ నాటికి ఐకానిక్ టవర్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనుల్లో కీలక పురోగతి సాధించినట్లు తెలిపారు. రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగవంతం చేసినట్లు మంత్రి నారాయణ వివరించారు.అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి పక్క రాష్ట్రాల్లో ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారని అన్నారు. 30,753 మంది రైతులు 35,017 ఎకరాలు రాజధాని కి భూములు ఇచ్చారని, 34,525 ఎకరాలకు ప్లాట్లు ఇచ్చామని తెలిపారు. 674 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. కొంతమంది రైతులు కోర్టులకు వెళ్లడం, కుటుంబ వివాదాల కారణంగా ప్లాట్లు కేటాయింపు జరగలేదని, కావాలని కొంతమంది అమరావతి పై రాజకీయ కుట్ర చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. 98.06 రైతులకు ప్లాట్లు కేటాయించా మన్నారు. భూములిచ్చినా ప్రభుత్వం ప్లాట్లు ఇవ్వలేదని ప్రచారం చేసే వాళ్ళు నిజాలు తెలుసుకోవాలన్నారు. లాటారి ద్వారానే ప్లాట్ల కేటాయింపు జరిగిందన్నారు. పూర్తయిన >>2

మంగళవారం గువాహతిలో ప్రధాని మోడీతో అసోం సిఎం హిమంత బిశ్వశర్మ 5లో

అసోం పీఠంపై హిమంత వరుసగా రెండోసారి సిఎం

మండుటెండలు.. పిడుగుల వానలు

రాష్ట్రంలో విభిన్న వాతావరణం

2లో

నేడు అసెంబ్లీలో విజయ్ బలపరీక్ష

అన్నాడిఎంకె చీలికవర్గం మద్దతుతో టివికెకు 147 మంది మద్దతు లభించే అవకాశం

మ ంగళవారం చెన్నైలో రెబల్ ఎమ్మెల్యేలను కలిసిన విజయ్

చెన్నై, మే 12: అసెంబ్లీలో బలపరీక్షకు సిద్ధం అవుతున్న తరుణంలో విజయ్‌కు అనుకోని పరిణా మాలు అనూహ్యంగా ఎదురయ్యాయి. ఒకే ఒక్క ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే సేతుపతి బలపరీక్షలో పాల్గొనవద్దని మద్రాస్ హైకోర్టు ఆదేశాలిచ్చింది. దీనితో విజయ్ బలం 119కి తగ్గింది. అయినా కూడా మెజార్టీపరంగా విజయ్‌కు మంగళవారం అనుకోని విజయాలు వచ్చిచేరాయి. అన్నాడిఎంకె లోని చీలికవర్గం ఎమ్మెల్యేలు 27 మంది సీనియర్ నాయకుడు షణ్ముగం నేతృత్వంలో విజయ్‌కు మద్దతు పలికేందుకు సిద్ధం అయ్యారు. దశాబ్దా లుగా వస్తున్న రాజకీయ వైరుధ్యాన్ని కాదని డిఎంకెతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేద్దామన్న అన్నాడిఎంకె నేత మాజీ సిఎం పళనిస్వామి వాదనను తీవ్రంగా విభేదించిన సీనియర్ నాయ కులు షణ్ముగం, వేలుమణి, సి విజయభాస్కర్‌లు పళనిస్వామి నిర్వహించిన సమావేశం నుంచిబయటకువచ్చేసారు. అంతేకాకుండా >>2

ఎపికి 10, తెలంగాణకు 21 టిఎంసిల కృష్ణా జలాలు

రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై కెఆర్‌ఎంబి కీలక నిర్ణయం

విజయవాడ,మే 12, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల తాగునీటి అవసరాల మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్‌ఎంబి) కీలక నిర్ణయం తీసుకుంది. ఎపి, తెలంగాణ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పచ్చజెండా ఊపింది. ఆగస్టు 15 వరకు ఎపికి 10 టిఎంసిలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టిఎంసిలు వాడుకునేందుకు కెఆర్‌ఎంబి అనుమతించింది.హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు అంగీకారం కుదిరింది.

నాగార్జున సాగర్‌లో ఆగస్టు 15 వరకు కోటా

నాగార్జున సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఎపికి 10 టిఎంసిల నీటిని కేటాయించగా, తెలంగాణకు సాగర్ నుంచి 16 టీఎంసీలు, శ్రీశైలం నుంచి 6 టిఎంసిల చొప్పున మొత్తం 21 టిఎంసిలను వినియోగించు కునేందుకు కెఆర్‌ఎంబి అనుమతించింది. సమావేశంలో కెఆర్ >>2

కడప మాజీ డిప్యూటీ మేయర్‌కు 14 రోజులు రిమాండ్

కడప మే,12 ప్రభాతవార్త : కడప మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డిని మొబైల్ కోర్టు జడ్జి 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప మాజీ డిప్యూటీ మేయర్ అంటే నిత్యానంద రెడ్డి పెద్ద దస్తగిరి హత్య కేసులో ముద్దాయిగా ఉండటంతో మంగళవారం రోజు కడప మొబైల్ కోర్టులో రిమ్స్ పోలీసులు హాజరుపరచగా ఆయనను 14 రోజులు రిమాండ్ విధిస్తూ కడప సెంట్రల్ జైలుకు తరలించారు. పెద్ద దస్తగిరి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి గత కొన్ని >>2

12-5pg2exHMNWJQE.qxd:12-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1

మంగళవారం గువాహతి విమానాశ్రయంలో నితిన్ గడ్కరీ, సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహననాయుడు, మంత్రి లోకేష్

గడ్కరీ 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'

ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గవాహటిలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసోం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వీరు, గవాహటి విమానాశ్రయంలో గడ్కరీని కలిశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా అని అభివర్ణించిన లోకేష్, ఆయనను కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ చూపిస్తున్న ఉత్సాహం తమందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని వేగంగా, బలంగా నిర్మించాలన్న ఆయన తపన అమోఘమని కొనియాడారు.

ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గడ్కరీ ప్రశంసించారని లోకేష్ వెల్లడించారు. ఏపిలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నిర్మించేందుకు తాము చేస్తున్న కృషికి ఆయన ప్రోత్సాహం ఎంతో విలువైనదని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ భేటీలో చంద్రబాబు, గడ్కరీ పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

విజయ్ బలపరీక్ష

>> విజయ్‌కు మద్దతివ్వనున్నట్లు ప్రకటించారు. దీనితో అసెంబ్లీలో విజయ్ బలం ఇపుడు 147 దాటుతోంది. దీనితో ఆయన బలపరీక్షను సులువుగా అధిగమిస్తారన్న ధీమా టివికె ఎమ్మెల్యేల్లో ఏర్పడింది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్; సిపిఐ, సిపిఎం, విసికె, ఐయుఎంఎల్ వంటి పార్టీలు కప్పదాటువేసినా తన మెజార్టీకి ఏమాత్రం ఢోకాలేని విధంగా విజయ్ ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధంచేసారు. అందులోభాగంగానే వేలుమణి,షణ్ముగంల ప్రకటన ఆహ్వానంమేరకు వారి నివాసాలకు వెళ్లి అన్నా డిఎంకె రెబెల్ ఎమ్మెల్యేందరినీ కలుసుకున్నారు. తనతో కలిసి వచ్చిన ఎమ్మెల్యేలకు ఎప్పటికీనష్టం జరగనీయనన్న భరోసా కల్పించడంతో వారంతా విజయ్‌కు అసెంబ్లీ బలపరీక్షలో మద్దతిచ్చేందుకే నిర్ణయించారు. ఇందుకోసం వారు ఒక ప్రత్యేక కూటమిగా ఏర్పడి మద్దతిస్తారని సమాచారం. ఇప్పటికే రెబెల్ ఎమ్మెల్యేలు ప్రొటెం స్పీకర్‌కు తమ పార్టీ శాసనసభా పక్ష నాయకుడిగా వేలుమణిని గుర్తించాలని కోరుతూ లేఖరాసారని చెపుతున్నారు. అయితే వీరి నిర్ణయాన్ని పళనిస్వామి తీవ్రంగా వ్యతిరేకిస్తూ తానే లెజిస్లేచర్‌పార్టీనాయకుడినని చెపుతున్నారు. అయితే వీరిద్దరిలో ఎవరిని శాసనసభా పక్షనేతగా గుర్తిస్తారనేది అసెంబ్లీలో తేలిపోతుంది. స్పీకర్ నిర్ణయం ఆధారంగా కూడా పార్టీలో చీలిక ఏర్పడుతుంది. అన్నాడిఎంకెకు 47 సీట్లు అసెంబ్లీలో ఉండగా వారిలో ఇప్పటికిప్పుడు 30 మంది వరకూ టివికె విజయ్‌కు సంపూర్ణమద్దతుప్రకటిస్తున్నట్లు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. దీనితో బుధవారం నాడు సిఎం విజయ్ బలపరీక్ష అత్యంత సులువుగా గట్టెక్కుతారని పార్టీ వర్గాల్లోను, విజయ్ కూటమిలోనూ అత్యంత ధీమా వ్యక్తం అవుతోంది. మద్దతు కూడగట్టడంలో విజయ్ కూడా దూకుడుగానే ఉన్నారు. షణ్ముగం నివాసానికివెళ్లి రెబెల్ ఎమ్మెల్యేందరితోనూ భేటీ అయ్యారు. వారంతా బహిరంగంగానే తమ మద్దతును ప్రకటించారు. దీనితో విజయ్ బలపరీక్షలో సులువుగా గట్టెక్కేందుకు అనువైన వాతావరణం ఏర్పడింది.

రైతులు పిఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు : మంత్రి నాదెండ్ల

విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులు వచ్చే సీజన్‌లో వరిలో పిఆర్ 126, 1010 రకాలను సాగు చేయొద్దని రైతులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సాధారణంగా నూకల శాతం 25శాతం లోపు ఉండాలని ఈ 2 రకాల్లో 56 శాతానికి మించి వస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వైసిపి హయాంలో వ్యవస్థల నిర్వీర్యంలో సాగుదారులు పడిన కష్టాలను గుర్తించి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యంసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని గణాంకాలతో సహా వివరించారు. వైసిపి ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి 57 శాతం అదనంగా, గత ఏడాదితో పోలిస్తే 18 శాతం అదనంగా ధాన్యం సేకరించామన్నారు. ఇప్పటివరకు

19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి తెలిపారు. ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11,550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఇంధన సరఫరాపై ప్రభుత్వం నిరంతరం సమీక్షనిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని నాలుగురోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామన్నారు. వాణిజ్య సిలిండర్ల ధర పెరిగినందున వీటినిమళ్లించేందుకు ప్రయత్నించిన ఏడు ఏజెన్సీ లపై చర్యలు తీసుకున్నామని నిఘాను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

ఎసిబికి చిక్కిన మున్సిపల్ డిఇ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే12, ప్రభాతవార్త: కాంట్రాక్టర్ వద్ద నుండి 10వేల రూపాయలు లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపల్ డిఇ శశిధర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ కానూరి పవన్ ను బిల్లుల మంజూరుకు సొమ్ములు డి ఈ డిమాండ్ చేసారు.డియికీ విడతల వారీగా సొమ్ములు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే మామూళ్ళ కోసం వత్తిడి పెరగడంతో విసుగు చెందిన కాంట్రాక్టర్ ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అదికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా డిఇ ని పట్టుకున్నారు.

288 క్వార్టర్లు

>> భవనాలను సాధారణ పరిపాలనా శాఖ (జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్) కు అప్పజెపుతామని మంత్రి నారాయణ వివరించారు. అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మొత్తం 12 టవర్లలో 288 ఆధునిక ఫ్లాట్లు నిర్మిస్తున్నారు. వీటిని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. క్లబ్ హౌస్, ఆసుపత్రి, స్విమ్మింగ్ పూల్, భద్రతా వ్యవస్థలు, సౌరశక్తి వినియోగం, వర్షపు నీటి సంరక్షణ, మురుగునీటి శుద్ధి వంటి సదుపాయాలు కల్పించనున్నారు.రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం దాదాపు రూ.524.70 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని వివరించారు.

నీట్ పరీక్ష రద్దు

ఆస్తులు, ఆరోగ్యం, భవిష్యత్తు పణంగా పెట్టి పిల్లలను చదివించారు.ఇప్పుడు ప్రశ్నపత్రం లీకేజీతో పరీక్ష అర్ధాంతరంగా రద్దయింది. ప్రపంచంలోనే అతిపెద్ద పరీక్షగా చెప్పబడుతున్న నీట్ నిర్వహణలో ఎన్‌టిఎ సామర్థ్యంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన 2024 నీట్ పరీక్ష పేపర్ కూడా లీకయ్యింది. అయినా ప్రశ్నపత్రం తయారీలో ఎన్‌టిఎ ఎటువంట భద్రతా ప్రమాణాలు పాటించలేదని, గత లీకేజీ వ్యవహారం నుండి ఎటువంటి గుణపాఠం నిర్వలేదని ప్రస్తుత లీకేజీతో తేటతెల్లం అవుతుంది. ఇలా ప్రతి సంవత్సరం నీట్ ప్రశ్నపత్రం లీకవ్వతుండటంతో ఎన్‌టిఎ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తున్నాయి. ప్రతి ఏడు పరీక్షల రద్దుతో పిల్లల మానసిక స్థితి దెబ్బతిసే చర్యలకు ఎవరుబాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

కార్పొరేట్ , కోచింగ్ సెంటర్లకు పండుగ

రేయింబవళ్లు కష్టించి నీట్ పరీక్ష రాసి విశ్రాంతి తీసుకుంటున్న విద్యార్థులకు గట్టి షాక్ తగిలింది. నీట్ ఫలితాలు వచ్చేంత వరకు వినోద, విహార యాత్రలతో ఎంజాయ్ చేయాలనుకున్న విద్యార్థులకు నిరాశే మిగిలింది. నీట్ పరీక్ష రద్దుతో తిరిగి పుస్తకాలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. మరల పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన సమయం ఆసన్నమైంది. తిరిగి నీట్ పరీక్ష జరిగేంత వరకు కార్పొరేట్, కోచింగ్ సెంటర్లు, కళాశాలలకు వెళ్లాల్సిన దుస్థితి విద్యార్థులకు నెలకొంది.ఈసారి మరింత టఫ్‌గా పేపర్ వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే ఆయా కోచింగ్ సంస్థలు విద్యార్థులను భయపెడుతున్నాయి. దీన్నే ఆసరాగా చేసుకొని కార్పొరేట్ కళాశాలలు, కోచింగ్ సెంటర్లు అదనంగా ఫీజులు వసూలు చేసేందుకు సిద్ధం అయ్యాయి. టెస్ట్ పేపర్లు, కొత్త మెటీరియల్, హాస్టల్, రవాణా ఇలా పేరేదైన విద్యార్థుల నుండి అదనంగా డబ్బులు దండుకొని పండుగ చేసుకునేందుకు రెడీ అయ్యాయి.

రాష్ట్రంలో ఇక విద్యావిప్లవం

>> షన్, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని సిఎం తెలిపారు. పాలిటెక్నిక్‌లు ఇంజనీరింగ్ కళాశాలల ద్వారా ఎనర్జీ, లాజిస్టిక్స్, క్వాంటం, ఎఐ లాంటి రంగాల్లో నైపుణ్యాలు పెరగాలని స్పష్టం చేశారు. దీంతో పాటు జిల్లాల వారీగా స్కిల్ మ్యాప్ తయారు చేయటం ద్వారా ఏ ప్రాంతంలో ఎంత మంది నిపుణుల లభ్యత ఉందనేది తెలియచేసే అవకాశముందన్నారు. గడచిన 23 నెలల్లో ఇప్పటి వరకూ 7 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని.. స్వయం ఉపాధితో పాటు ఎంఎస్ఎంఈల ద్వారా కూడా ఉపాధి వచ్చిందన్నారు. వివిధ శాఖల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చిన వివరాలను ఓ సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. త్వరలోనే నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను వెల్లడించాలని సూచించారు. రాష్ట్రంలోని యువత ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఏమేరకు నైపుణ్యాలు కలిగి ఉన్నారో ర్యాండమ్ స్కిల్ ఆడిట్ నిర్వహించాలని సిఎం సూచనలు చేశారు. ఈ విషయంలో ప్రపంచ స్థాయి అత్యుత్తమ నైపుణ్యాలు మన యువతకు అందేలా చేయాలని.. దీని కోసం ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు స్కిల్ గ్యాప్ అడ్వైజర్లను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు మెరుగవటంతో పాటు ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరుగుతాయన్నారు. పీఎం సేతు ప్రాజెక్టు ద్వారా ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని సూచించారు

మండుటెండలు..

పిడుగుల వానలు

రాష్ట్రంలో విభిన్న వాతావరణం

విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఎండ ప్రభావం చూపుతుందని వెల్లడించారు. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందిని, ఇది రాగల 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందన్నారు. అల్పపీడనం నుంచి ఉత్తర తమిళనాడు, రాయలసీమ, కర్ణాటక మీదుగా మరాఠ్వాడా వరకు ద్రోణి విస్తరించి ఉందని తెలిపారు. వీటి ప్రభావంతో బుధవారం అల్లూరి, పోలవరం, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. చెట్ల కిందకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అల్లూరి జిల్లా జీకే వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు, పోలవరం జిల్లా చింతూరు కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో (07) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మంగళవారం కర్నూలు నగరడోనలో 42.9డిగ్రీలు, ప్రకాశం కొప్పెర్పాడులో 41.9 డిగ్రీలు, మర్కాపురం కంభంలో 41.7 డిగ్రీలు పల్నాడు గురజాలలో 41.3 డిగ్రీలు అనంతపురం తెరన్నపల్లి, వైఎస్సార్ కడప జమ్మలమడుగులో 41.1 డిగ్రీలు అనకాపల్లి దేవరపల్లిట 41.1 డిగ్రీలు, పశ్చిమగోదావరి తాడేపల్లిలో 40.6 డిగ్రీలు, చిత్తూరు రాయలపేటలో 40.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.

వారం - వర్జ్యం

13-05-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
ఏకాదశి మ.1.24
ఉత్తరాభాద్ర రా.12.13
వర్జ్యం : ఉ.10.25-ఉ.11.57
దు. ఉ.11.38-మ.12.30
శుభసమయం: ఉ.8.30-9.30
రాహుకాలం - మ.12.00-1.30

వార్తాఫలం

మేషం:మీరు తలపెట్టిన కార్యక్రమాలు, వ్యవహారములు విజయవంతమవుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

వృషభం: విలువైన పత్రములు డాక్యుమెంట్స్ మొదలైన వాటిలో జాగ్రత్త అవసరం. పురోభివృద్ధి మాత్రం నామమాత్రమే.

మిథునం: విలువైన వస్తువుల కొనుగోలు విషయాలలో తగిన శ్రద్ధ చూపడం చెప్పదగినది. విందు, వినోదాలు పాల్గొంటారు.

కర్కాటకం: మిమ్ములను మోసం చేసే ప్రయత్నాలు ఫలించవు. నేర్పుతో ముఖ్యుల వద్ద గుర్తింపు పొందుతారు. వస్త్రలాభం.

సింహం:సంతాన విద్యా విషయాలు పురోభివృద్ధిలో ఉంటాయి.కొంతమేర జాగ్రత్తలు అవసరం.ఆధ్యాత్మికరంగంలో పాల్గొంటారు.

కన్య :భాగస్వామ్య వ్యాపారాలలో జాగ్రత్తలు అవసరం. పెట్టుబడుల విషయంలో తొందరపాటువద్దు. వాహనసౌలభ్యం.

తుల :కోర్టు కేసుల నుండి బయట పడతారు. ఎంతోకాలంగా ఊరిస్తున్న అవకాశాలు లాభిస్తాయి.స్థలాలు కొనుగోలు.

వృశ్చికం: కుటుంబంలో మరొకరి సంపాదన ప్రారంభమయ్యే సూచన లున్నాయి. ఆత్మీయవర్గానికి ధన సహాయం చేస్తారు.

ధనుస్సు: విధి నిర్వహణలో పై అధికారుల ప్రశంసలు అందుకుంటారు. వాహనాల విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండండి.

మకరం: తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాల పరంగా ఆటంకాలు తొలగిపోతాయి.

కుంభం: పని వత్తిడి అధికంగా ఉంటుంది. మనస్సు విశ్రాంతిని కోరుకున్న పరిస్థితులు అందుకు అంగీకరించవు.

మీనం: ముఖ్యంగా ఎంతసేపూ ఆర్థిక వనరులను పెంపొందించుకునే విషయం పైనే దృష్టిని సారిస్తారు. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

పెంచిన ధరలను వెంటనే నిలిపివేయాలని ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ

విజయవాడ, మే 12, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ.8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ.10 పెంచినట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. ఎపిఎస్ఎడిఎ చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ధరల పెంపును అమలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల ఆందోళనలు, సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధిత ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో నేడు (బుధవారం) ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

మంగళవారం గువవాతిలో సిఎం చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

అసోంలో సిఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: అసోం రాష్ట్ర సిఎం హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ఆయన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి హజరైన ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో పాటుగా కీలక అతిథిగా సభా వేదికపై ఆశీనులయ్యారు.సీఎంగా బాధ్యతలు స్వీకరించిన హిమంత బిశ్వశర్మను ఆయన అభినందించారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్‌తో కలిసి గత రాత్రి గువాహతి చేరుకున్నారు.ఆ సందర్భంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.నేడు షెడ్యూల్‌ను అనుసరించి సిఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌తో కలిసి అసోం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో పలువురు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సరదాగా సంభాషించారు. రాష్ట్రాభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలు వివరించారు.ఏపీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఎన్నికల కమీషనర్ కీలక సమావేశం

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కీలక సమావేశం నిర్వహించింది. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేతా అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల సన్నాహకాలు, ప్రీఎలక్షన్ కార్యకలాపాల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్, మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీలు, అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని ఎస్ఈసీ సమీక్షించారు. ఓటరు జాబితాల సవరణ, రిజర్వేషన్ల ఖరారు, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ప్రీఎలక్షన్ పనులను వేగవంతం చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేతా అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆలస్యం లేకుండా అన్ని ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటికే రాజకీయ పార్టీల్లో చర్చ మొదలైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ సంస్థల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సన్నాహకాలను వేగవంతం చేస్తోంది.

సిబిఐ డైరెక్టర్ పదవికి ఆరుగురి పేర్ల పరిశీలన

హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త: దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐకి కొత్త డైరక్టర్‌ను ఎంపిక చేసేందుకు మంగళవారం సాయంత్రం ప్ర ధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ భేటీ అయ్యింది. ప్రధాని కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మోదీతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా పాల్గొన్నారు. ఈ భేటీలో ఈ నెల 25వ తేదీన పదవీ విరమణ చే స్తున్న సిబిఐ ప్రస్తుత డైరక్టర్ ప్రవీణ్ సూద్ స్థానంలో కొత్త బాస్‌ను ఎంపిక చేసేందుకు ఎనిమిది మంది సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లను పరిశీలించారని సమాచారం. ఇందులో ఉమ్మడి ఎపి కేడర్‌కు చెం న జాతీయ పోలీసు అకాడమి డైరక్టర్ అమిత్ గార్గ్‌తో పాటు ఉత్తరాది రాష్ట్రా లకు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారులు శత్రుజిత్ సింగ్ కపూర్, జిపి సింగ్, అజయ్ కుమార్ శర్మ. పీయూష్ ఆనంద్, సతీష్ గోల్చా, రా డైరక్టర్ పరాగ్ జైన్, మహారాష్ట్ర డిజిపి సదానంద్ దాతేల పేర్లను ఈ భేటీలో పరిశీలించినట్లు తెలిసింది. ఇందులో నుంచి ఒకరిని సిబిఐ డైర క్టర్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే సిబిఐ కొత్త బాస్ పేరును అధికారికంగా ప్రకటించాల్సి వుంది.

14 రోజులు రిమాండ్

>> రోజులుగా పోలీసులకు దొరకకుండా అజ్ఞాతంలోనికి వెళ్లి హైకోర్టులో ముందస్తుబేయిల్‌కు దరఖాస్తు చేసుకొనడం జరిగింది. ముందస్తు బెయిల్ కోసం మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి దరఖాస్తును హైకోర్టు తిరస్కరించడంతో సోమవారం నాడు తన తన న్యాయవాది తో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. దీంతో జిల్లా ఎస్పీ తెన్సి పోలీసులకు అప్పగించడం జరిగింది. సోమవారం సోమవారం, మంగళవారం విచారించిన ప్రిన్సి పోలీసులు ఎట్టికేలకు కడప మొబైల్ కోర్టులో హాజరు పరిచారు దీంతో మొబైల్ కోర్టు మాజిస్ట్రేటు ఆసియా ప్రియ మాజీ డిప్యూటీ మేయర్‌కు 14 రోజులు రిమాండ్ విధించి కడప సెంట్రల్ జైలుకు తరలించాలని రిమ్స్ పోలీసులకు ఆదేశించడంతో వారు కడప సెంట్రల్ జైలుకు తరలించారు. అజ్ఞాతంలో ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్‌ను తిరస్కరించడంతో సోమవారం నాడు కోర్టులో లొంగిపోతున్నాడు అన్న సమాచారం పోలీసులకు అందడంతో జిల్లా కోర్టు ప్రాంగణమంతా పోలీసులు నిండిపోయారు. కోర్టుకు వచ్చే ప్రతి వాహనాన్ని విస్తృత తనిఖీలు చేశారు. అయితే ఇటిక్యాలకు మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి తన న్యాయవాదితో కలిసి పోలీస్ కార్యాలయానికి వెళ్లి లొంగిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకొని పోలీస్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డిని కడప చిన్న చౌక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి తీసుకుపోయారు.

టిఎంసిల కృష్ణా జలాలు

>>ఎంబి సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఎపి జలవనరుల శాఖ ఇఎన్సీ నర్సింహమూర్తి పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ అధికారులు ఎపి ఇప్పటికే ఎక్కువ నీటిని వాడుకుందని ప్రస్తావించారు. సాగర్‌లో ఎపికి 10 టిఎంసిలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని స్పష్టం చేశారు. అయితే తాగునీటి అవసరాల దృష్ట్యా ఇరు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు.

ఈ నెల 14న మళ్లీ భేటీ

త్రిసభ్య కమిటీ సమావేశం సాఫీగా సాగిందని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. ఆగస్టు 15 వరకు ఎపి నీటి అవసరాల కోసం 10 టిఎంసిలు, తెలంగాణకు శ్రీశైలం నుంచి 6, సాగర్ నుంచి 16 టిఎంసిలు వినియోగించుకోవచ్చు అని ఆయన ప్రకటించారు. ఈ నెల 14న జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. సాగునీటి విడుదల, ఇన్‌ఫ్లోలపై అప్పుడు సమీక్షించనున్నారు.

ఎసిపి సత్యానందం ఇంటిలో పేలిన సిలిండర్

ఒకరి మృతి

విజయవాడ, మే12,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ నగర పరిధిలోని పటమటలంకలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఓ ఇంట్లో ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎసి కంప్రెషర్‌లో చెలరేగిన మంటలు గ్యాస్ సిలిండర్‌కు అంటుకోవడంతో సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఎసిపి సత్యానందం ఇంట్లో ప్రమాదం చోటుచేసుకోగా ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ నెల 7న సత్యానందం కుటుంబ సభ్యులు విదేశాలకు వెళ్లగా పదో తేదీన సత్యానందం సైతం విదేశాలకు వెళ్లారు. ఈ క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగగా అపార్ట్‌మెంట్ వాసులు కిందికి దిగి మంటలను గమనిస్తుండగా ఒక్కసారిగా సిలిండర్, ఏసీ కంప్రెషర్ పేలిపోయాయి. పేలుడు ధాటికి అపార్ట్‌మెంట్ బాల్కనీ గోడ, గ్రిల్స్ ఎగిరి పడగా ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

13-05Pg3exHMNWJQECPR.qxd:13-05Pg3exHMNWJQECPR.qxd 1/1/02 6:50 AM Page 1

ఖైదీల్లో మానసిక పరివర్తన కలిగించాలి

జైళ్లశాఖ అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

మంగళవారం సచివాలయంలో జైళ్లశాఖ అధికారులతో సమీక్షిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ,మే 12 ప్రభాతవార్తప్రతినిధి: ఖైదీల్లో శిక్షా కాలంలో మానసిక పరివర్తన కలిగించాలని హోం మంత్రి అనిత అన్నారు. వారిలో మానసిక పరిపక్వతను తీసుకుని వచ్చి. శిక్ష అనంతరం సమాజంలో గౌరవం జీవించడానికి నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఉపయోగంలో లేని జైళ్లను మరమ్మతులు చేసి సంబంధిత ఇతర కార్యకలాపాలకు వినియోగించే అవకాశాలపై నివేదిక సిద్ధం చేయాలని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 106 జైళ్లు (ఫంక్షనింగ్ నాన్ ఫంక్షనింగ్ కలిపి) ఉండగా, అందులో 25 నాన్ ఫంక్షనింగ్ జైళ్ల వివరాలను ప్రత్యేకంగా జాబితా చేయాలని హోం మంత్రి అనిత అన్నారు. అమరావతి సచివాలయంలో హోం మంత్రి అనిత జైలుశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజమండ్రి, విశాఖపట్నం జైళ్లలో అధికరద్దీ ఉన్న నేపథ్యంలో, కొన్ని నాన్‌ఫంక్షనింగ్ జైళ్లను మరమ్మతులు చేసి ఖైదీలను అక్కడికి తరలించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జైళ్లలో ఓవర్ క్రౌడింగ్‌ను తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే కొత్త జిల్లాల్లో కొత్త జిల్లా జైళ్ల స్థాపనపై ప్రతిపాదనలు ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ఒక జిల్లా జైలు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళిక రూపొందించాలన్నారు. భీమునిపట్నం జైలు కూల్చివేతపై పూర్తి నివేదిక ఇవ్వాలని చెప్పారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. చింతపల్లి జైలు ప్రస్తుతం నాన్‌ఫంక్షనల్‌గా ఉందని ఐటిడిఏ నిధులతో పునరుద్ధరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జైళ్లతో పాటు రీహాబిలేటేషన్. డీఎడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాల్లో భూముల కేటాయింపు అంశాన్ని పరిశీలించాలన్నారు.జైళ్ళ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిపిఎస్ కేసుల కోసం ప్రత్యేక ఎంఏపిఎస్ కోర్టుల ఏర్పాటు అంశంపై నివేదిక ఇవ్వాలని చెప్పారు. జైళ్లలో సైక్రాటిక్ సపోర్టు అందించే విధానంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. పెరోల్‌పై విడుదలైన ఖైదీల పూర్తి వివరాలు సేకరించి వారిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జైళ్లలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నియంత్రించేందుకు ఎన్ఎల్‌జెడి పరికరాలు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని, ఖైదీలు మరియు సిబ్బంది ద్వారా మొబైల్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జైళ్లలో ఆత్మహత్యల నివారణపై, జైళ్లలో నుంచి వీడియోలు బయటకు వెళ్లకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్వల్పకాల దీర్ఘకాల జైలు సంస్కరణలపై ఎస్ఓపి ఆధారిత కార్యాచరణ రూపొందించాలని, జైళ్ల శాఖకు కొత్త వాహనాల అవసరంపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు: మంత్రి లోకేష్

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: హనుమాన్ జయంతి సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే కార్యదక్షత హనుమంతుడి సొంతమన్న ఆయన, పవనపుత్రుడి దీవెనలు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.ఇక మంత్రులు కందుల దుర్గేష్, కొలుసు పార్ధసారధి, వంగలపూడి అనిత, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ శ్రీ బాలవీరాంజనేయస్వామి.అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, సత్యకుమార్ యాదవ్ తదితరులు వేర్వేరు సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు ప్రకటనల్లో హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు తక్షణమే న్యాయం చేయాలి: డి.సిఎం పవన్

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: బంగ్లాదేశ్‌లో 500 రోజులకు పైగా జైలులో ఉన్న ఇస్కాన్ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు తక్షణమే న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఆయనకు వైద్య సహాయం అందించడంతో పాటు, వెంటనే బెయిల్ మంజూరు చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొందరు మానవ హక్కుల కార్యకర్తలు ప్రదర్శిస్తున్న మౌనాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.ఈ అంశంపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ "500 రోజులకు పైగా జైలు, పదేపదే బెయిల్ నిరాకరణ. ఆయన తరఫు న్యాయవాదులను కూడా కోర్టు హాలులో బెదిరిస్తుంటే ఇక న్యాయం ఎలా జరుగుతుంది? మైనారిటీ హిందూ సమాజం హక్కుల కోసం పోరాడటం నేరమా?" అని ప్రశ్నించారు. ఒక ఆధ్యాత్మిక గురువును నేరస్థుడిలా చూస్తూ, ఆయన గొంతు నొక్కుతుంటే ప్రపంచం మౌనంగా ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు.'కొన్ని అంశాలపై హ్యాష్‌ట్యాగ్‌లతో రాత్రికి రాత్రే స్పందించే నకిలీ సెక్యులరిస్టులు, సెలెక్టివ్ మానవ హక్కుల కార్యకర్తలు ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు? వారి మానవత్వానికి కూడా ఫిల్టర్ ఉందా?" అని పవన్ విమర్శించారు. చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు వెంటనే న్యాయపరమైన సహాయం, వైద్యం అందించి, బెయిల్‌పై విడుదల చేయాలని ఆయన కోరారు.

తిరుమల సమాచారం

జై శ్రీరామ్..జై శ్రీరామ్ నామంతో హోరెత్తిన తిరుమల

హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు

తిరుమల,మే 12 ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండలు మంగళవారం ఉదయం 'జై శ్రీరామ్..జై శ్రీరామ్..శ్రీ ఆంజనేయం'నామంతో హోరెత్తింది. హనుమజ్జయంతి పర్వదినాన ఆలయం పరిసరాలు మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు "జైశ్రీరామ్"నినాదాలు ప్రతిధ్వనించాయి. ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రిలోని "బాలాంజనేయస్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజనాదేవికి"అర్చకులు విశేష అభిషేకాలు నిర్వహించారు.బాలాంజనేయస్వామికి ఉపచారాలు, పంచామృతస్నపన తిరుమంజనం నిర్వహించారు.భక్తులు బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సింధూరం ధరించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు, కీర్తి గడిస్తారని తెలిపారు.

జపాలి హనుమాన్‌కు పట్టువస్త్రాలు : తిరుమలలో పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతిన టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర,టిటిడి అదనపు ఇఒ చిరుమామాళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ సురేంద్రతో కలసి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు జరుగుతున్నాయని, భక్తులందరూ సంతోషంగా దర్శనాలు చేసుకుంటున్నారని చెప్పారు. భక్తులందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. అనంతరం ఆలయ మహంతు సింధూర వస్త్రంతో అధికారులను సత్కరించారు.జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టించారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్చరణలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. స్వయంగా టిటిడి ఇఒ రవిచంద్ర, అద నపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

జూన్ 26 నుంచి శ్రీవారి జ్యేష్టాభిషేకం

తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 26వతేదీ శుక్ర వారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంక ర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాల కవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వతేదీ ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులు

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హర్షం

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం2019 ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జీఓ ఎంఎస్ నంబర్14 విడుదల చేసింది. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కలెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేసింది. విశాఖపట్నం కలెక్టర్‌ను ఆంధ్ర ప్రాంతానికి ప్రతినిధిగా నియమించగా, తిరుపతి కలెక్టర్‌ను రాయలసీమ ప్రాంతానికి ప్రతినిధిగా నియమించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రాంతీయ స్థాయిలో ట్రాన్స్‌జెండర్ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డులో నామినేట్ సభ్యులుగా ముగ్గురు ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం కల్పించింది. కోట ప్రేమ్ సాగర్ రాయ్, నక్క జీవన్ కుమారి, బోను దుర్గలను బోర్డు సభ్యులుగా నియమించింది. ఈ నియామకాల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన సమస్యలు నేరుగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, నియమిత సభ్యుల పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నియామకాలు అమల్లో ఉంటాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి అంశాల్లో మరింత సహకారం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం2019 అమల్లో భాగంగా సంక్షేమ బోర్డు కీలక పాత్ర పోషించనుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు సమాన హక్కులు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు ఇకట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డుకు సభ్యులను నియమించడంపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం శైలజ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులు,సంక్షేమంపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ట్రాన్స్ జెండర్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను మే 4వ తేదీన మంత్రి లోకేశ్ దృష్టికి తాను తీసుకెళ్లానని ప్రస్తావించారు.ఈసందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేయడం కూటమి సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనమని రాయపాటి శైలజ పేర్కొన్నారు.

గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్షా ఫలితాలు

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించిన వివిధ పరీక్షా ఫలితాలను విడుదల చేయడం జరిగిందని ఆ విద్యాసంస్థల కార్యదర్శి ఎ. కృష్ణ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కళాశాలల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ ఏడాది ఏప్రిల్ 24న రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఆర్ ఎస్ క్యాట్- 2026, ఏపీ జె ఆర్ సి డిసి సెట్ 2026 పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది మొత్తం 7,569 సీట్ల కోసం 76,376 మంది దరఖాస్తు చేసుకోగా, 66,300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.వీటిలో క్యాట్ ప్రవేశ పరీక్షలో (5వ తరగతి) హెచ్. వర్షిత్, శ్రీసత్యసాయి జిల్లా (96/100), మార్కులు, ఆకాష్ రెడ్డి విజయనగరం జిల్లా 97/100 మార్కులు, మోక్షిత్ శ్రీకాకుళం జిల్లా 90/100 మార్కులు, కొర్లపాటి రక్షిత ఎన్టీఆర్ జిల్లా 96/100 మార్కులు సాధించారన్నారు. ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షలో ఎంపీసీ విభాగంలో కొత్తకోట మహాలక్ష్మి, విజయనగరం జిల్లా (144/150) మార్కులు, బైపీసీ విభాగంలో తోలేటి బెర్నిస్ దియా, తూర్పు గోదావరి జిల్లా (145/150) మార్కులు, ఎంఇసి లో నందమూరి సాయి శశాంక్ తూర్పుగోదావరి జిల్లా 143/150 మార్కులు, సీఈసీలో నందుపిల్లి లాస్య ప్రియ తూర్పుగోదావరి జిల్లా 141/150 మార్కులు, ఇఇటిలో చాలమల సాయి సిద్ధార్థ తూర్పుగోదావరి జిల్లా 141/150 మార్కులు, సిజిటిలో వెల్దుర్తి మోక్షిత్ తూర్పుగోదావరి జిల్లా 139/150 మార్కులు సాధించారన్నారు. ఏపీ ఆర్ డి సి సెట్ ప్రవేశపరీక్షలో బిఏ గ్రూపులో కొర్ర రాజేష్, పార్వతీపురం మన్యం జిల్లా (101/150) మార్కులు, బికామ్ లో మండల్ల అర్జునరెడ్డి పల్నాడు జిల్లా 127/150 మార్కులు, బీఎస్సీ కెమిస్ట్రీలో చిప్పాడ వరుణ్ సాయితేజ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 112/150 మార్కులు, బీఎస్సీ (డేటా సైన్స్ అండ్ కంప్యూ టర్ సైన్స్)లో నోడగాన జై కిరణ్ పార్వతి పురం మన్యం జిల్లా 109/150 మార్కులు, బిఎస్సి (జువాలజీ)లో మత్తూర్తి లక్ష్మి సూర్యకాంత్ విశాఖపట్నం జిల్లా 79/150 మార్కులు సాధించారన్నారు.

ఫలితాల కోసం విద్యార్థులు తమ ఐడి ద్వారా సంబంధిత వెబ్‌సైట్‌లో ఫలితాలను చూసుకోవచ్చునని తెలిపారు.ఎంపికైన విద్యార్థుల జాబితా మరియు కౌన్సెలింగ్ వివరాలను పాఠశాలలకు ఈనెల 13న పంపడం జరుగుతుందన్నారు.జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి జరిపే కౌన్సిలింగ్ తేదీలు, ప్రదేశము, అర్హత సాధించిన విద్యార్థుల వివరాలను ఈనెల 13వ తేదీన ప్రక టించడం జరుగుతుందని అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా తెలుసు కోగలరన్నారు.

ప్రారంభమైన ఈఎపి సెట్ ప్రవేశ పరీక్షలు

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి మంగళవారం నుంచి ఏపీ ఈఏపీ సెట్ ప్రవేశ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల కోసం 48 పట్టణాల్లో 142 పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈఏపీ సెట్‌కు 3 లక్షల 55 వేలమంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.దాదాపు అందరు హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు.నేటి నుంచి 18 వరకు ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు జరుగుతాయి. ఈనెల 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 12, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు రెండు స్లాట్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. కంప్యూటర్‌లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష ప్రారంభానికి నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరిస్తామని ముందే ప్రకటిస్తామని వెల్లడించడంతో విద్యార్థులు అప్రమత్తమయ్యారు.పూర్తి సీసీ కెమేరా నిఘాతో పరీక్షలు నిర్వహిస్తున్నారు.పరీక్షా కేంద్రాలో మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసారు. వైద్య సహాయకులను నియమించారు.ఇక ఈఏపీ సెట్ పరీక్ష కేంద్రాలను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ మధుమూర్తి పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని తెలి పారు. ప్రతి ఏడాది 52 శాతం మాత్రమే సీట్లు భర్తీ అవుతున్నాయని ఈసారి ఇంజినీరింగ్‌లో క్వాంటం టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టామని వెల్లడించారు.

టిడిపి ప్రాంతీయ సంధానకర్తలకు జిల్లాలు కేటాయింపు

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: టీడీపీ ప్రాంతీయ సంధానకర్తలకు (జోనల్ కోఆర్డినేటర్‌లు) అధినేత చంద్రబాబు జిల్లాల కేటాయించారు. నేటి నుంచి జిల్లాల వారీగా సమీక్షలు చేపట్టాలని జోనల్ కోఆర్డినేటర్లకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు. బెందాళంఅశోక్‌కు అనకాపల్లి,విశాఖపట్నం జిల్లాల కేటాయించారు. సుజయ్ కృష్ణరంగరావు కాకినాడ, అమలాపురం, మంతెన వెంకట సత్యనారాయణ రాజుకు చిత్తూరు, రాజంపేట, తిరుపతి, అరిమిల్లి రాధాకృష్ణకు శ్రీకాకుళం, విజయనగరం,అరకు, మద్దిపాటి వెంకటరాజుకు నెల్లూరు,ఒంగోలు,ప్రత్తిపాటి పుల్లరావుకు నర్సాపురం, ఏలూరు,రాజమండ్రి, దమచర్ల సత్యకు అనంతపూర్, హిందుపూర్, పెళ్లకూరు శ్రీనివాసుల రెడ్డికి కర్నూలు, నంధ్యాల, కడప, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డికి మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ, బిటి నాయుడుకు బాపట్ల, నరసరావుపేట జిల్లాలు కేటాయించారు.

24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్

రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి



విజయవాడ, మే 12,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులకు వేగవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డీలర్ టెంపరరీ రిజిస్ట్రేషన్ అనంతరం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్‌కు ఆమోదం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఫ్యాన్సీ నంబర్ వాహనాలకు మాత్రమే మినహాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు. గడువులోపు సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ ఆమోదం అయినట్లు పరిగణించనున్నట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ఆమోదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

ఎస్వీప్రాణ దానట్రస్ట్‌కు భారీ విరాళం రూ.1.03 కోట్లు అందజేసిన దాత

తిరుమల,మే 12 ప్రభాతవార్తప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌ల్లో ఎస్వీప్రాణదాన ట్రస్ట్ కూడా ప్రధానం. ఈట్రస్ట్‌కు ముంబైకి చెందిన విజయ్ రమేష్ చంద్ర మంగళవారం 1.03 కోట్లు విరాళంగా అం దించారు. దాత తిరుమలలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి విరాళం డిడిని అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం: 24/2026-27, తేది: 07.05.2026
అనకాపల్లి (R&B) డివిజన్‌లో రూ. 3.97 లక్షల మొత్తానికి 01 పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 15.05.2026 మ.3.00గం.ల నుంచి 18.05.2026 మ.3.30గం.ల వరకు. తదుపరి వివరాలు http://www.apeprocurement.gov.in ఇ-మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును.
సం/-, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి.
DIPR.NO. 20343/CL/ADVT/1/1/2022-23 తేది: 12.05.2026

రూ.28కోట్లతో గండి ఆలయ పునర్నిర్మాణం: మంత్రి ఆనం

వేంపల్లె:మే 12 ప్రభాత వార్త: పాపాఘ్ని నదీ తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి శ్రీవీరాంజనేయస్వామి ఆలయం అత్యంత పవిత్ర మైనదని, పురాణాల ప్రకారం శ్రీరామచంద్రుడే స్వయంగా ఈ స్వామి విగ్రహాన్ని మలిచారనే ప్రతీతి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేక మహోత్సవాలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. గండి ఆలయ పునర్నిర్మాణం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం మొత్తం రూ.28.05కోట్లు వెచ్చించిందన్నారు. ప్రస్తుతం ఆలయానికి ఏటా రూ.5.62 కోట్ల ఆదాయం వస్తోందని, స్వామివారి పేరిట రూ.9.47 కోట్లు ఫిక్సెడ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గండి క్షేత్రాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 706 ఆలయాల అభివృద్ధి కోసం రూ.832 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 5 వేల భజన మందిరాల నిర్మాణానికి రూ.750 కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6,170ఆలయాలకు ప్రతి నెలా అర్చకుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 63ఆలయాల అభివృద్ధికి రూ.53.36 కోట్లు, 79భజన మందిరాల నిర్మాణానికి రూ.12.95కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్‌రెడ్డి,దేవాదాయశాఖ డిప్యూటీకమిషనర్‌పట్టెంగురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు పర్యాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన
సమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414. వెబ్:- www.pnbhousing.com
B.O: విశాఖపట్నం: గ్రౌండ్ ఫ్లోర్, ఇ.నం: 14-21-13/2, గురజాడ స్కూల్ ఎదురుగా, లక్ష్మీనారాయణ నగర్, రింగ్ రోడ్, అనకాపల్లి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531001.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A మరియు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయనది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D మరియు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వారిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని ఉన్నారు. మరియు క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నది అక్కడ ఏది ఉందో అది అలా" ప్రాతిపదిక అమ్మివేయబడుతుంది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును ఇట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(ల)/తనఖాదారు(ల)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. అమ్మకం యొక్క మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు (A)	డిమాండ్ మొత్తం & తేదీ (B)	స్వాధీనతా యొక్క స్వభావం (C)	తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D)	రిజర్వు ధర (RP) (E)	బయానా (RP యొక్క 10%) (F)	బిడ్ సమర్పణకు చివరి తేదీ (G)	బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H)	ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I)	వేలం తేదీ మరియు సమయం (J)	తెలిసిన అభ్యంతరాలు/కోర్టుకేసులు ఉన్నట్లయితే (K)
HOU/VSKP/0818/564607, పుత్రేవు మూర్తి/ పుత్రేవు వరలక్ష్మి, B.O: విశాఖపట్నం	రూ.23,90,104.05 & 14.02.2025	భౌతికంగా స్వాధీనం	ప్లాట్ నం.31 32, సర్వే నం.104, పులగాలిపాలెం, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530047, విశాఖపట్నం, ఇండియా	రూ. 22,59,000	రూ. 2,25,900	24.06.26	రూ. 10,000	22.05.2026 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం.	25.06.2026 మ.02.00 గం. నుండి మ.3.00 గం.	తెలియదు

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొనవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరేటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిములు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతుడైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో అట్టి వాని నిజాలను తామే స్వయంగా తెలుసుకొనవలసి ఉంటుంది. 1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఏటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజక్షన్ గానీ లేదు. మరియు కాలమ్ నెం.లో స్టేటస్ పేర్కొనబడింది. 2) కాలమ్ నెం.కెలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవైనా అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో వానిని సర్వేక్షించుకోవలెను. కానీ టైటిల్ యొక్క డాక్యుమెంట్ల వేదిమీలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు బిడ్డరు/బిడ్ దరఖాస్తుకు ముందు ఆఫర్ ఇచ్చేముందు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డరు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావతును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితోసహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చెల్లింపుగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన పిదప మాత్రమే సేల్ బిడ్డరు(లు) యొక్క పేరిట నిర్ధారించబడుతుంది. విక్రయ పరిగణన మొత్తం యొక్క మిగతా 75% మొత్తం కొనుగోలుదారునకు విక్రయ నిర్ధారణ పత్రం యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమైతే ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి సర్ఫాసి చట్టం యొక్క ఏర్పాట్లు (ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. 4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన ప్రధాన కార్యాలయం 605A, 6వ అంతస్తు, మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్-500038 యందు గల M/s. Foreclosureindia.com అధీకృత అధికారి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ info@bankauctions.in ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఏటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదైన ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, విజయ్ సుంద్రీయాల్/మాధవ్/సంతోష్/తరుణ్ రెడ్డి తో వీరు సమన్వయంతో వ్యవహరించాలి, మొబైల్: 7428193765/9948562888/8050298521/9392320800, టోల్‌ఫ్రీ నెం.-1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com, PNBHFL యొక్క అధీకృత వ్యక్తి లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.
ప్రదేశము: విశాఖపట్నం, తేది: 13.05.2026 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

pnb Housing Finance Limited Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన
సమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414. వెబ్:- www.pnbhousing.com
బ్రాంచ్ చిరునామా: 3వ అంతస్తు, దత్ ఐల్యాండ్ బిల్డింగ్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003, ఆంధ్రప్రదేశ్
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A మరియు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయనది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D మరియు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వారిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని ఉన్నారు. మరియు క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నది అక్కడ ఏది ఉందో అది అలా" ప్రాతిపదిక అమ్మివేయబడుతుంది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును ఇట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(ల)/తనఖాదారు(ల)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. అమ్మకం యొక్క మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు (A)	డిమాండ్ మొత్తం & తేదీ (B)	స్వాధీనతా యొక్క స్వభావం (C)	తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D)	రిజర్వు ధర (RP) (E)	బయానా (RP యొక్క 10%) (F)	బిడ్ సమర్పణకు చివరి తేదీ (G)	బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H)	ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I)	వేలం తేదీ మరియు సమయం (J)	తెలిసిన అభ్యంతరాలు/కోర్టుకేసులు ఉన్నట్లయితే (K)
HOU/VSKP/0217/351442, గోదావరి ఫ్యూయల్ పాయింట్ / హరిబాబు దోకల / రోశేశ్వరి దోకల, B.O: విశాఖపట్నం	రూ. 29,04,516.58 & 23.07.2021	భౌతికంగా	ప్లాట్ నం. 245, సర్వే నం. 64 8, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530046.	రూ. 67,11,000	రూ. 6,71,100	28.05.2026	రూ. 20,000	19.05.2026 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం.	29.05.2026 మ.02.00 గం. నుండి మ.3.00 గం.	*తెల్పు/ తెలియదు

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొనవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరేటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిములు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతుడైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో అట్టి వాని నిజాలను తామే స్వయంగా తెలుసుకొనవలసి ఉంటుంది. 1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఏటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజక్షన్ గానీ లేదు. మరియు కాలమ్ నెం.లో స్టేటస్ పేర్కొనబడింది. 2) కాలమ్ నెం.కెలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవైనా అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో వానిని సర్వేక్షించుకోవలెను. కానీ టైటిల్ యొక్క డాక్యుమెంట్ల వేదిమీలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు బిడ్డరు/బిడ్ దరఖాస్తుకు ముందు ఆఫర్ ఇచ్చేముందు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డరు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావతును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితోసహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చెల్లింపుగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన పిదప మాత్రమే సేల్ బిడ్డరు(లు) యొక్క పేరిట నిర్ధారించబడుతుంది. విక్రయ పరిగణన మొత్తం యొక్క మిగతా 75% మొత్తం కొనుగోలుదారునకు విక్రయ నిర్ధారణ పత్రం యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమైతే ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి సర్ఫాసి చట్టం యొక్క ఏర్పాట్లు (ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. 4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన ప్రధాన కార్యాలయం 605A, 6వ అంతస్తు, మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్-500038 యందు గల M/s. Foreclosureindia.com అధీకృత అధికారి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ info@bankauctions.in ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఏటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదైన ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, విజయ్ సుంద్రీయాల్/మాధవ్/సంతోష్/తరుణ్ రెడ్డి తో వీరు సమన్వయంతో వ్యవహరించాలి, మొబైల్: 7428193765/9948562888/8050298521/9392320800, ఇ-మెయిల్: auction@pnbhousing.com, PNBHFL యొక్క అధీకృత వ్యక్తి లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.
ప్రదేశము: విశాఖపట్నం, తేది: 12.05.2026 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు, ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

న- ఆండర్సన్

సాగుకు జవసత్వాలు!

ఒక దశాబ్ద కాలంగా దేశవ్యాప్తంగా సాగు గాడి తప్పిందన్న విస్తృత విశ్లేషణలు విశేషంగా వినపడుతున్నాయి. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తృణధాన్యాలు, ఉద్యాన పంటలు రైతు ఆదాయాన్ని పెంచుతాయనే అంచనాలున్నాయి.కానీ ఇప్పుడు వాటి విస్తీర్ణం తగ్గుతోంది. దేశవ్యాప్తంగా 'వరి' సాగు పెద్ద ఆదాయ 'సిరి' కాదనే వాదనల మధ్య ఎంతో మంది రైతులు ఇతర పంటల వైపు మొగ్గుచూపారు. పంట సాగులోఉత్పత్తుల నిల్వ, ప్రాసెసింగ్ వంటి అన్ని అంశాల్లో మానవేతర సాగు ద్వారానే పంట దిగుబడులు పెరిగి సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చుననే హితవు వినబడుతుంది. అటు రైతులు ఇటు వ్యవసాయ శాస్త్రజ్ఞులు కూడా ఆధునిక సాగు యంత్రాలు పరికరాలు వాడకానికి ప్రోత్సహిస్తున్నారు. ఎవరెన్ని ప్రత్యామ్నాయాలు చూపినా వాటిని స్వీకరించడానికి రైతు సిద్ధంగానే ఉన్నాడు. కాగా కొత్త ప్రత్యామ్నాయ సాగులో రైతుకు విశేషమయిన ఆర్థికలబ్ధి పొంద గలరనన్న నమ్మకం చిక్కితేతప్ప కొత్త ఆలోచనల వైపు మొగ్గు చూపలేడు. కొద్ది కాలం క్రితం 'చేనుకు చేవ – రైతుకు రొఖ్ఖం' అనే నినాదం కింద అధిక ఎరువులతో అధిక సాగుబడి అనే ధోరణితో రైతులు అహర్నిశలూ శ్రమపడి వ్యవసాయ క్షేత్రాలను పటిష్టం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సాగు వ్యయకర్తనం, పంటల మార్పిడి,అధిక ఎరువుల నుండి పంటల నియంత్రణ అనే అంశాలమీద ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఈ అంశాల ప్రాతిపదికగా విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టింది.పశ్చిమాసియా యుద్ధ ప్రభావం రసాయనిక ఎరువుల ధరల పెంపు, లభ్యతలో సంక్లిష్ట సమస్యలు తలెత్తి ఏకంగా ఎరువుల మోతాదులను నియంత్రించాలనే ఆలోచన పుట్టింది. ఎక్కడో సౌదీ అరేబియా నుంచి రావాల్సిన యూరియా వంటి ఎరువులు భారత్‌కు చేరుకోకపోవడం పెద్ద సమస్యగా ఏర్పడింది. అయినా ఆయా ఎరువుల్ని రైతుకందించడంలో ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. అంతే తప్ప ధరలు పెంచలేదు. అదేవిషయాన్ని నరేంద్రమోడీ ప్రజల ముందు ఏకరువు పెట్టి ఎరువుల వాడకం క్రమేపీ తగ్గించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకతను చెప్తూ వచ్చారు. సాంప్రదాయ సాగులో అత్యధిక దిగుబడుల కోసంచేసిన ప్రయత్నమే రైతులోకంలో అలజడి సృష్టించింది. సమస్య రైతు దురదృష్టానిదా?పంట నాణ్యతదా, సాగు నిర్వహణ యాజమాన్యంలో లోపాలా? అన్నది విశ్లేషించుకుంటే 'కర్నుడి చావుకు సవాలక్ష కారణాలు' అన్నట్లు అన్నీ రైతునెత్తిన పిడుగు పడేట్లు చేశాయి.రైతు వ్యవసాయం పట్ల ఆసక్తి కోల్పోయే పరిస్థితులు తలెత్తాయి.ఐదారేళ్ల క్రితం 'కోవిడ్' తర్వాత ఇంతవరకు జరిగిన సాగు అధ్యాయాలను తెరచి చూసుకుంటే రైతు ఆత్మహత్యలు కూడా వ్యవసాయాన్ని కృంగ దీసే పరిస్థితులు తెచ్చిపెట్టాయి. ప్రధానిగా నరేంద్రమోడీ ఎరువులపై సాగు ఖర్చు నియంత్రణ కోరుకుంటే రైతులు ప్రధానంగా పంట మార్పిడిచేసి భూసారాన్ని పెంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ పట్టుపడ్తోంది. కారణమేదైనా తెలంగాణలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయన్న వాస్తవాల్ని కాదనలేం. సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుంటే పంటల మార్పిడి ద్వారానే దిగుబడులు పెరుగుతాయని అందుకే పదిశాతం విస్తీర్ణంలోనైనా 'వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల ఆవశ్యకత ఉంది. వరిని ఆరుతడి పంటలనూ ప్రత్యామ్నాయంగా సాగు చేయడం అవసరమని తెలంగాణ రాష్ట్రవ్యవసాయ కమిషన్ ఇటీవల తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. నీరు సమృద్ధిగా అవసరమైన 'వరి' సాగును ఒకసారికే పరిమితం చేయడం అవసరమని ప్రభుత్వానికిచ్చిన నివేదికలో పేర్కొంది.ఈనివేదిక రాష్ట్రంలో అమలు చేయగల వ్యవసాయ విధానాన్ని రూపొందించేందుకు మార్గదర్శకం కావచ్చు. రాష్ట్రంలోయేటా 'వరి'సాగు విస్తీర్ణం పెరుగుతోంది.ఉద్యాన పంటలు సాగు బాగా తగ్గిపోతోంది.కూరగాయల పెంపకానికి కూడా ఓ మోస్తరు రైతులు ఇష్టపడం లేదు.ఈరీత్యా వాతావరణ జోన్ల ఆధారంగా పంటల ప్రణాళికను రూపొందించి పంట మార్పిడికి నిర్దిష్ట లక్ష్యాలను, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కమిషన్ సూచిస్తోంది. సుస్థిర వ్యవసాయం, సాగు వ్యయ ఆదాయ, సహజవనరుల సంరక్షణవంటి అంశాలను ఆహార భద్రతకు తోడ్పడాలని నివేదికలో పేర్కొంది.ప్రాసెసింగ్ యూనిట్లు, ప్యాక్‌హౌస్‌లు, కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలి. అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించే వ్యవస్థను రూపొందించాలి. కేరళ, మహారాష్ట్ర ప్రాంతాలలోఉన్నట్లు కూరగాయల క్లస్టర్, ఎన్‌పిసి ఏర్పాటు అవసరం. మార్కెట్లలో దళారీ వ్యవస్థ అత్యంత ప్రమాదకరంగా రైతు ప్రయోజనాలను దెబ్బకొడ్తోందన్న నిశ్చితాభిప్రాయానికి కమిషన్ వచ్చింది. ఇది నిజమేకాకుండా రైతుకోణంలో చూస్తే వ్యయ ప్రయా సలకోర్చి పంట పండించినా తీరా ఉత్పత్తుల విక్రయం సమయంలో దళారుల జోక్యంధరల నిర్ణయంలో గిట్టు బాటు ధర లేకుండా చూసి బోల్తాకొట్టిస్తారు. అందుకే పంట ఉత్పత్తుల విషయంలో దళారీ వ్యవస్థ ఉండరాదు.పంటల విక్రయంలోనూ వారిపాత్రను కుదించాలని కమిషన్ అభిప్రాయపడింది. రైతు ప్రయోజనాలు కాపాడే విషయంలో కమిషన్ నివేదికలోని అన్ని అంశాలపైనా రైతుపరంగా చర్చించడానికి అసెంబ్లీ సిద్ధంగా ఉంది. ఒకే రకమైన పంటల సాగుతో నేలసారం దెబ్బతింటుంది కనుక తప్పనిసరిగా పంటల మార్పిడికి తెలంగాణ సిద్ధపడాల్సిన అగత్యం ఏర్పడుతోంది. కాస్త ఆలస్యమైనా రైతుకమిషన్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో నివేదికను సిద్ధం చేసినందున అసెంబ్లీలో చర్చించి తెలంగాణ సాగును బలోపేతం చేయడం అవసరమే.

పాఠశాల నుంచి ఇంటర్ వరకు ఒకే గొడుగు!

ఒకే విద్యా వాతావరణంలో కొనసాగితే విద్యా ర్థుల్లో భయం తగ్గి, సృజనాత్మకత పెరుగుతుందని విద్యా మానసిక శాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ వ్యవస్థ విజయవంతం కావాలంటే కేవలం పరిపాలనా ఉత్తర్వులు సరిపోవు.మౌలిక సదుపాయాల విస్తరణ, నాణ్యమైన అధ్యాపక నియామకాలు, పాఠ్యాంశాల సమన్వయం, డిజిటల్ వనరుల కల్పన,గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం వంటి అంశాల్లో ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో ముందుకు సాగాల్సి ఉంటుంది. లేదంటే ఇది కూడా గతంలో వచ్చిన అనేక విద్యా సంస్కరణల మాదిరిగానే కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. విద్య అనేది కేవలం పరీక్షల వ్యవస్థ కాదు, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి. అలాంటి విద్యా వ్యవస్థలో మార్పులు చేపట్టేటప్పుడు రాజకీయ ప్రయోజనాలకన్నా విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల

రాష్ట్ర విద్యా వ్యవస్థలో మరో కీలక సంస్కరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యా సంస్థలను ఒకే పరిపాలనా వ్యవస్థ కిందకు తీసుకురావాలనే యోచనకు రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం వేర్వేరు శాఖల ఆధీనంలో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాలలను సమన్వయంతో నడిపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రానున్న విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. విద్యార్థుల నిరంతర విద్యాభ్యాసం, ఉపాధ్యాయుల వినియోగం మౌలిక సదుపాయాల సమీకరణ, పరిపాలనా వ్యయాల తగ్గింపు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖ నిర్మాణం విభజిత పద్ధతిలో కొనసాగుతోంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఒక శాఖ పరిధిలో ఉండగా, ఇంటర్మీడియట్ విద్య మరో ప్రత్యేక బోర్డు ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఫలితంగా పాఠ్యాంశాలు, బోధనా విధానాలు, ఉపాధ్యాయ నియామకాలు, పరీక్షా విధానాల్లో అనేక అసమానతలు కనిపిస్తున్నాయి. పదో తరగతి వరకు ఒక విధానంలో చదివిన విద్యార్థి, ఇంటర్‌కు చేరిన వెంటనే పూర్తిగా భిన్నమైన విద్యా వాతావరణాన్ని ఎదుర్కొంటున్నాడు. ఈ మార్పుకు చాలా మంది విద్యార్థులు అలవాటు పడలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారని విద్యా నిపుణులు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా కొత్త జాతీయ విద్యా విధానం–2020 అమలులోకి వచ్చిన తర్వాత విద్యా నిర్మాణంలో సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. 5+3+3+4 విధానంలో పాఠశాల విద్యను పునర్వ్యవస్థీకరించాలని కేంద్రం సూచించింది. ఈ నేపథ్యంలోనే పదో తరగతి తరువాతి రెండు సంవత్సరాలను కూడా పాఠశాల విద్యలో భాగంగానే పరిగణిస్తూ, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యతో అనుసంధానం చేయాలనే ఆలోచన బలపడింది. ఇప్పటికే పలు రాష్ట్రాలు ఈ దిశగా చర్యలు ప్రారంభించాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే మార్గంలో అడుగులు వేస్తూ, 'స్కూల్ కాంప్లెక్స్' విధానాన్ని మరింత విస్తరించి జూనియర్ కళాశాలలను అందులో భాగం చేయాలని చూస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వందలాది జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. అనేక కళాశాలల్లో పూర్తిస్థాయి అధ్యాపకులు లేక గెస్ట్ లెక్చరర్లతోనే బోధన సాగుతోంది. కొన్ని కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పదులలోకి పడిపోగా, మరికొన్ని చోట్ల తరగతులే లేకుండా మారిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పాఠశాలలతో జూనియర్ కళాశాలలను అనుసంధానంచేస్తే విద్యార్థుల ప్రవాహం పెరిగేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు అదే విద్యా సముదాయంలో ఇంటర్ విద్యను కొనసాగించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా బాలికలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ప్రస్తుతం ఇంటర్ చదువుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో చాలా మంది బాలికలు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు. ఒకే క్యాంపస్‌లో ఇంటర్ సదుపా యం ఉంటే తల్లిదండ్రుల్లో భద్రతాభావం పెరిగి విద్యార్థుల ప్రవేశాలు అధికమయ్యే అవకాశముంది. విద్యాహక్కు చట్టం కొనసాగిస్తూ 'స్కూల్



టు కాలేజ్' మార్పును సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటోందని విద్యావర్గాలు చెబుతున్నాయి.మరోవైపు ఉపాధ్యాయ వనరుల వినియోగం కూడా ఈ మార్పుతో మెరుగుపడే అవకాశం కనిపిస్తోంది. ఒకే పరిపాలనా వ్యవస్థలోకి తీసుకువస్తే సబ్జెక్టు నిపుణులను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఇంగ్లిష్ వంటి విషయాల్లో నాణ్యమైన బోధన అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్యస్వతంత్ర లక్ష్యాలతో ఏర్పడిన ప్రత్యేకదశ అని, దానిని పూర్తిగా పాఠశాల విద్యలో కలిపేస్తే అకాడమిక్ నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని కొందరు విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షల దృష్ట్యా ఇంటర్ స్థాయిలో ప్రత్యేక బోధన అవసరమని వారుచెబుతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, సైన్స్‌రంగాలకు పునాది వేసే దశ ఇంటర్మీడియట్ కావడంతో దాని ప్రత్యేకతను కాపాడాలని సూచిస్తున్నారు. అదేవిధంగా జూనియర్ లెక్చరర్ల సేవా నిబంధనలు, పదోన్నతులు, పరిపాలనా హోదాలపై కూడా స్పష్టత అవసరమని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఈ సంస్కరణను కేవలం విలీనంగా కాకుండా సమగ్ర విద్యా పునర్నిర్మాణంగా ప్రచారంచేస్తోంది. విద్యార్థి ఒకే విద్యా వాతావరణంలో నిరంతరంగా అభ్యసిం చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. డిజిటల్ తరగతులు, కామన్ లైబ్రరీలు, సమగ్ర ప్రయోగశా లలు, క్రీడా మైదానాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వంటి సదుపాయాలను ఒకే విద్యా సముదాయంలో కల్పించేందు కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించి 'ఇంటి గ్రేటెడ్ ఎడ్యుకేషన్ క్యాంపస్'లుగా అభివృద్ధి చేసే అవకాశా లను కూడాపరిశీలిస్తున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం వేలసంఖ్య లో ప్రభుత్వ పాఠశాలలు,వందలాది జూనియర్ కళాశాలలు పనిచేస్తున్నాయి. కానీ విద్యార్థుల నమోదు గణాంకాలను పరిశీలిస్తే ప్రభుత్వ విద్యాసంస్థలపై ఆధారపడే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు తెలుస్తోంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 'మన ఊరు–మన బడి' వంటి పథకాలు అమలు చేసినప్పటికీ, ఇంటర్ స్థాయిలో అదేస్థాయి సంస్కరణలు జరగలేదనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలతో ఇంటర్ విద్యను అనుసంధానం చేయడంద్వారా ప్రభుత్వ విద్యపై మళ్లీ ప్రజల్లోవిశ్వాసం పెంపొందించాలని ప్రభుత్వం యత్నిస్తోంది.ఇక విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించే కోణంలో కూడా ఈ నిర్ణయాన్ని పరిశీలిస్తున్నారు. పదోతరగతి వరకు ఒక వాతావరణంలో చదివిన విద్యార్థి అకస్మాత్తుగాకార్పొరేట్ ఇంటర్ కళాశాలల ఒత్తిడికి గురవుతూ మానసిక ఆందోళనలకు లోనవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఒకే విద్యా వాతావరణంలో కొనసాగితే విద్యార్థుల్లో భయం తగ్గి, సృజనాత్మకత పెరుగుతుందని విద్యా మానసిక శాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు.అయితే ఈవ్యవస్థ విజయవంతం కావాలంటే కేవలం పరిపాలనా ఉత్తర్వులు సరిపోవు. మౌలిక సదుపాయాల విస్తరణ, నాణ్యమైన అధ్యాపక నియామకాలు, పాఠ్యాంశాల సమన్వయం, డిజిటల్ వనరుల కల్పన, గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం వంటి అంశాల్లో ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో ముం దుకు సాగాల్సి ఉంటుంది. లేదంటే ఇదికూడా గతంలోవచ్చిన అనేక విద్యా సంస్కరణల మాదిరిగానే కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. విద్య అనేది కేవలం పరీక్షల వ్యవస్థకాదు, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి. అలాంటి విద్యా వ్యవస్థలో మార్పులు చేపట్టేటప్పుడు రాజ కీయ ప్రయోజనాలకన్నా విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. 'ఇంటర్ దాకా ఒకే గొడుగు కిందకు" అనే ప్రభుత్వ ఆలోచన అమలులో సఫలమైతే రాష్ట్ర విద్యా రంగంలో ఇది చారిత్రక మలుపుగా నిలిచే అవకాశం ఉంది. అదే సమయంలో అమలులో నిర్లక్ష్యం జరిగితే ప్రభుత్వ విద్య



కీర్తి కాంక్ష లేకుండా చేసేదేదో చక్కగా చేయడమే విజయానికి మూలం.

హరివంశ రాయ్ బచన్



చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉండే సిరిసంపదలేవీ తిరిగి చేకూర్చలేవు.

ఆదిశంకరాచార్యులు

ప్రజావాక్కు

పసిడి మాట ప్రధాని నోట

బామ్మ మాట బంగారు బాట అంటారే, ఆ తరహాలో ప్రధాని చెప్పిన బంగారు మాట ప్రస్తుతం దేశం ఆచరించాల్సిన బాట. దశాబ్దాలక్రితం నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఒక పూట తిండి మానేస్తే దేహానికీ, దేశానికీ మంచిది అని పిలుపునిచ్చారు. దేశంలో ఆహార ఉత్పత్తి చాలక, దిగుమతులు భారమైన స్థితిలో అప్పటి ఆహార భద్రతకి ఊతమిచ్చే సందేశం అది. ఇప్పుడు మళ్లీ నేటి ప్రధాని మోడీజీ పది శాతం వంటనూనె వినియోగం తగ్గిస్తే కుటుంబ ఆరోగ్యానికీ, దేశఆర్థికానికీ మేలు చేస్తుంది అని, బంగారం కొనడం ఒక ఏడాది పాటు మానెయ్యమని.ఈ రెండు సూచనలు దేశ ప్రజలు కళ్ళుమూసుకుని పాటించవచ్చు. తమ అలవాట్లను, ఆకర్షణల్ని కట్టడి చెయ్యడం ద్వారా. మిగిలిన సూచనలు కష్ట తరమైనవి. పెట్రోల్ వాడకం తగ్గించడానికి కార్ పూలింగ్ లాంటివి పాటించమని, ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెంచమని,ప్రయాణాలు తగ్గిస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్ లాంటి అవకాశాల్ని వెతకమని. ఈ సూచనలు కూడా మంచివే కానీ అమలుచెయ్యగల స్కోప్ తక్కువ.ఇవి అమలు కావాలంటే ఆ తరహా వ్యవస్థని అంచెలవారీగా నిర్మించాలి

– డా. డి.వి.జి.శంకర రావు,విజయనగరం

అడుగంటిపోతున్న భూగర్భ జలాలు

దేశంలో రోజురోజుకు మారిపోతున్న వాతావరణ పరిస్థితులు సమతుల్యత లేని కాలాలు దృష్ట్యా అడుగంటిపోతున్న భూగర్భ జలాలతో ప్రతి ఏటా జలాలు తగ్గుతూ అటు సాగునీటికి ఇటు త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు అంత ఇంత కావు. వేసవి కాలంలో అయితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.పరిష్కార మార్గాల చర్యలు తీసుకుంటేనే భవిష్యత్ తరాలకు నీళ్లను ఇవ్వగలం.

– మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లుకనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటలకోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం,నిద్రసరిగా లేకపోవడం,శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది.అలాగే సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టితగ్గిపోతోంది. స్నేహితులతో ఆడుకోవడం,మాట్లాడడంతగ్గిపిల్లలుఒంటరిగామారుతున్నారు.

– ఎన్. కృష్ణ, హైదరాబాద్

అసాధారణ ఉష్ణోగ్రతలు

భారతదేశ వాతావరణ పరిస్థితులను బట్టి మనది ఉష్ణమండల దేశంగా పరిగణిస్తారు. మనదేశంలో వివిధ ప్రాంతాలలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉండటంకద్దు. వేసవిలో అయితే అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉంటాయి. ఈమధ్యకాలంలో పిల్లలు,యువతీ యువకులు, స్త్రీలు, పురుషులు ఉష్ణతాపం తట్టుకోలేకనో లేక పాశ్చాత్య ధోరణిలోనో ఉండి లాగూలు,పొట్టిగౌనులు, స్కర్ట్‌ల వంటి దుస్తులు ధరించి మండు వేసవిలో యధేచ్ఛగా సంచరిస్తున్నారు. సాధారణంగా సూర్యకిరణాలవేడిమి 30నుంచి35 డిగ్రీల సెల్సియస్ అంతకు మించితే సూర్యకిరణాలలో అల్ట్రా వయొలెట్ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కిరణాలు చర్మానికి నేరుగా సోకితే చర్మ క్యాన్సర్లువచ్చే ప్రమాదం ఉంది. పాశ్చాత్యదేశాలలో సూర్యకిరణాల వేడిమి, తీక్షణత 30–32 డిగ్రీల సెల్సియస్‌కు మించదు కాబట్టి అక్కడి ప్రజలు లాగూలు, పొట్టి గౌనుల వంటివి ధరించినా వారికి పెద్ద ప్రమాదం ఉండదు. ఎటొచ్చీమన భారత్‌లో జాగ్రత్తలు ఎక్కువగా తీసుకోవాలి.

– కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

ముందు ప్రభుత్వం ఆచరించాలి

ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికి ప్రపంచీకరణలో భాగంగా ఐటిఉద్యోగాలు సృష్టించాలి.కృత్రిమ మేధస్సు పై యువత అవగాహన పెంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలి. కాలం చెల్లిపోయిన యోగ, ధ్యాన,హస్త సాముద్రికము జ్యోతిష్యము, దైవభక్తి పేరుతో ఈకాలం యువతీ యువత విపరీతంగా ప్రవర్తిస్తూ ఉన్నారు. వర్క్ ఫ్రంహోం వలన పెట్రోల్ వినియోగం తగ్గుతుందని తద్వారావాళ్లకు ధనం ఆదావుతుందని, ఐటీ కంపెనీలకు లాభాలు బాగా వస్తాయని ప్రధాని సూచించడంకూడా ఆయన విజ్ఞతకే వదిలేయాలి. భారతీయ జనతా పార్టీ ఒక అద్భుతమైన శక్తిగా ఇప్పుడు మారిపోయింది. వచ్చే ఎన్నికల సమయానికి నియంతృత్వ పోకడలు అవలంబించినా ఆశ్చర్యం లేదు.

– వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

తనిఖీ అధికారులను నియమించాలి

ఇంటర్విద్యనుపాఠశాల విద్యలోకలపాలి అని నిర్ణయం తీసుకొన్న ప్రభుత్వం డాక్టరేట్ లెక్చరర్లను స్కూల్ ఎడ్యుకేషన్ తనిఖీ అధికారులుగా నియమించడం అవసరం. పరిపాలనపరంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించాలి. గురుకులాల్లో పని చేస్తున్న లెక్చరర్లకు గెజిటెడ్ హోదా కలిపించాలి.

–రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. –ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. –ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

'లే ఆఫ్'లతో సరికొత్త సామాజిక సంక్షోభం!

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతోంది. ఈ మార్పుకు ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరణ. ఒకప్పుడు మనిషి శ్రమతో జరిగే పనులు ఇప్పు డు యంత్రాలు, అల్గోరిథమ్స్ చేతిలోకి వెళ్లిపోయాయి. ఫలితంగా, ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు ఖర్చులను తగ్గిం చేందుకు ఉద్యోగులను తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నా యి.'లే ఆఫ్' అనే పదం ఇప్పుడు కేవలం కార్పొరేట్ టర్మ్ కాదు – ఇది లక్షలాది కుటుంబాల ఆందోళనగా మారింది. ఇటీవలి కాలంలో ఐటీ, స్టార్టప్, ఫైనాన్స్, ఈకామర్స్ రంగాల్లో భారీ స్థాయిలో లే ఆఫ్స్ జరుగుతున్నాయి. మంచి అనుభవం, మంచి పనితీరు ఉన్న ఉద్యోగులే ఒక్కసారిగా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎఐ ఆధారిత టూల్స్, ఆటోమేషన్ పెరుగుదల కంపెనీల కు లాభదాయకంగా కనిపించినా, ఉద్యోగుల జీవితాలను సంక్షోభంలోకి నెడుతోంది. ఈ పరిస్థితిలో ప్రధానంగా ఎదురయ్యే ప్రశ్న – ఉద్యోగులు తప్పేంటి? టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా కంపెనీలు తమ వ్యూహాలను మార్చుకోవడం సహజమే. కానీ, ఉద్యోగులను ఒక్కసారిగా బయటకు పంపడం ఎంతవరకు సమంజసం? ఉద్యోగం కోల్పోయిన వ్యక్తి కేవలం ఆదాయం కోల్పోవడం కాదు – అతని కుటుంబ భద్రత, పిల్లల భవిష్యత్తు, మానసిక స్థితి అన్నీ ప్రభావితం అవుతాయి. ఇక్కడ ప్రభుత్వాల పాత్ర కీలకం అవుతుంది. ఇప్పటివరకు లే ఆఫ్స్‌ను కేవలం ప్రైవేట్ కంపెనీల అంతర్గత వ్యవహారంగా చూసిన ప్రభు త్వాలు, ఇకపై ఈ సమస్యను సామాజిక సమస్యగా గుర్తిం చాలి. ఉద్యోగ భద్రత, స్కిల్ డెవలప్మెంట్, రీఎంప్లాయ్ మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వాలు చురుకైన పాత్ర పోషించాలి. మొదటిగా లే ఆఫ్ అయిన ఉద్యోగులకు తాత్కాలిక ఆర్థిక భద్రత కల్పించే విధంగా ప్రత్యేక పథకా లు తీసుకురావాలి. నిరుద్యోగ భృతి వంటి వ్యవస్థలను బలోపేతం చేయాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ విధానాలు అమల్లో ఉన్నప్పటికీ, మన దేశంలో ఇవి ఇంకా పరిమితంగానే ఉన్నాయి. ఒక ఉద్యోగి అకస్మాత్తుగా ఆదాయం కోల్పోతే, అతనికి కనీస జీవన భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. రెండవది, స్కిల్ డెవలప్మెంట్‌పై దృష్టి పెట్టాలి. ఎఐ వల్ల మారుతున్న ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలు నేర్పించే ట్రెనింగ్ ప్రోగ్రామ్‌లు అందుబాటులోకి తీసుకురావాలి. డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో ఉచిత లేదా సబ్సిడీ ట్రెనింగ్ ఇవ్వాలి.'రీస్కిలింగ్' 'అప్‌స్కిలింగ్' అనేవి ఇప్పుడు అవసరం మాత్రమే కాదు – అవి జీవనాధారం. మూడవది, కంపెనీలపై కొన్ని నియంత్రణలు విధించాలి. లే ఆఫ్ చేయడానికి ముందు కంపెనీలు ఉద్యోగులకు ముందస్తు నోటీసు ఇవ్వడం, సరైన పరిహారం చెల్లించడం తప్పనిసరి చేయాలి. అదేవిధంగా, ఉద్యోగులను తొలగించే ముందు వారికి ట్రెనింగ్ ఇచ్చే అవకాశాలు కల్పించాలని చట్టబద్ధంగా నిర్దేశించాలి. కేవలం లాభాల కోసం ఉద్యోగులను త్యాగం చేసే సంస్కృతిని నియంత్రించాలి. నాలుగవది, స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలను ప్రోత్సహించాలి.ఉద్యోగాలుకోల్పోయిన వారికిస్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు లోన్లు,సబ్సిడీలు ఇవ్వాలి. స్టార్టప్ ఎకోసిస్టమ్ బలపడితే,కొత్త ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి. ఉద్యోగుల పరంగా చూస్తే, ఈ పరిస్థితి ఒకహెచ్చరిక.ఒకే స్కిల్ లేదా ఒకే ఉద్యోగంపై ఆధారపడే కాలం ముగిసింది.నిరంతరం నేర్చుకోవడం, మార్పుకు అనుగుణంగా మారడం అవసరం.ఎఐను శత్రువుగా కాకుండా,సాధనంగా ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి. టెక్నాలజీని అర్థంచేసుకున్నవారికి అవకాశాలు ఎప్పుడూఉంటాయి. సమాజపరంగా చూస్తే, లేఆఫ్స్ కేవలం ఆర్థికసమస్యకాదు. ఇది ఒక సామాజిక సంక్షోభం. నిరుద్యోగం పెరిగితే, అసమానతలు పెరుగుతాయి.అది చివరికి సామాజిక అస్థిరతకు దారితీస్తుంది. అందుకే, ఈసమస్యను సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా, ఎఐ యుగం ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తోంది. కానీ ఆ ప్రపంచం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. కంపెనీలు, ప్రభుత్వాలు, ఉద్యోగులు – ఈ ముగ్గురు కలిసి పనిచేస్తేనే ఈ సంక్షో

అంచనాలను మించిన అప్పుల్లో తెలుగు రాష్ట్రాలు

ఇస్కా రాజేష్ బాబు

తెలుగు రాష్ట్రాలు అప్పుల వలయంలో విలవిలలాడుతున్నాయి. ఏళ్ల క్రితం చేసిన పాత అప్పుల అసలు, వడ్డీ చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అప్పులు చేయాల్సి వస్తోంది. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం చేతికి అందుతున్నది చాలా తక్కువగా ఉంటోంది. గత మూడేళ్ల సగటును తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బహిరంగ మార్కెట్ రుణాల్లో 58శాతం సొమ్ము పాత అప్పుల కిస్తీలు, వడ్డీల చెల్లింపుకే వెళ్లిపోయింది. రాష్ట్రానికి 42 శాతమే సొమ్ము అందింది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, 2025–26 సంవత్సరపు బడ్జెట్‌లపై ఓ అధ్యయనం పేరిట రిజర్వు బ్యాంకు విడుదల చేసిన నివేదిక ఈ అంశాలను వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరంలో తెచ్చిన అప్పుల్లో 70 శాతం,2024–25లో తెచ్చిన అప్పుల్లో 56శాతం, 2025–26లో తెచ్చిన అప్పుల్లో 49శాతం సొమ్మును పాత అప్పులు, వడ్డీలు తిరిగి చెల్లించడానికే వినియోగించింది. దక్షిణాదిలో అత్య ధికంగా అప్పులు చేసిన రాష్ట్రంగా తమిళనాడు రూ.95, 300 కోట్లతో నిలిచింది. ఆ తర్వాత ఎక్కువగా అప్పులు చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. కర్ణాటక రూ.12,000 కోట్లు, కేరళ రూ.36,338 కోట్లు రుణ సమీకరణ చేశాయి. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దేశించుకున్న రుణ అంచనాలు కేవలం కాగితా లకే పరిమితమయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రతిపాదనలు రూ.54,009 కోట్లు ఉండగా ఇప్పటి వరకు సేకరించిన రుణాలు అక్షరాలా రూ.83,300 కోట్లకు (154.23 శాతం)చేరాయి. ఆర్థిక సంవత్సరం ముగియక ముందే బడ్జెట్ అంచనాల కంటే దాదాపు రూ.29,000 కోట్లకుపైగా అదనపు అప్పులు చేయడం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వైఫల్యానికి అద్దం పడుతున్నది. రాష్ట్ర సొంత ఆదాయ మార్గాలు సృష్టించుకోవడంలో విఫలమైన తెలం గాణ సర్కార్ ప్రతి నెలా అప్పు చేస్తేగానీ బండి నడవని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికే అప్పుల కుప్పగా మారిన తెలంగాణపై ఈ అదనపు భారం భవిష్యత్తులో తీవ్ర పరి ణామాలకు దారితీసే ప్రమాదం ఉన్నది. సంక్షేమ పథకాలు, జీతభత్యాల కోసం కూడా అప్పుల వైపు చూడటం ఆర్థిక క్రమశిక్షణారాహిత్యమేనని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరిట గ్యారంటీ అప్పులు చేసింది. 2025 మార్చి నాటికి సవరించిన అంచనాల ప్రకారం ఈ అప్పులు రూ.2,41,528 కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో రాష్ట్ర అప్పుల శాతం పెరిగిపోతోంది. ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీలో అప్పులు 25శాతానికి

మించకూడదు. కానీ ఆ పరిమితి దాటుతున్నాయి.2021లో 28.8శాతం, 2022లో 28శాతానికి చేరాయి. 2025–26లో రాష్ట్ర బడ్జెట్ అంచనాల ప్రకారం జీఎస్‌డీపీలో అప్పులు 27.5శాతం వరకు ఉంటాయని ఆర్బీఐ పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వం గతంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న నేపథ్యంలో భవిష్యత్తులో తిరిగి చెల్లించాల్సిన అప్పుల మొత్తం గణనీయంగా పెరగనుంది. 2025–64 మధ్యలో అప్పుల అసలు సొమ్మే రూ.3,63,883 కోట్లు కట్టాల్సి ఉందని, వడ్డీలు దీనికి అదనమని ఆర్బీఐ నివేదికలో వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది నెలల్లో రూ.69,300 కోట్లు, ఏపీ సర్కార్ రూ.56,072 కోట్ల అప్పు సేకరించించినట్టు గణాంకాలు వెల్లడించారు. 2025–26లో తెలంగాణ ప్రభుత్వం మొదటి మూడు నెలల్లో రూ.17,400 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ.32,500కోట్లు, మూడో త్రైమాసికంలో రూ.19,400కోట్లు ఇలా తొమ్మిది నెలల్లో రూ.69,300 కోట్ల అప్పులు చేసినట్టు వెల్లడించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి మూడు నెలల్లో రూ.26,572 కోట్లు, రెండో క్వార్టర్‌లో రూ.17,600 కోట్లు, మూడో త్రైమాసికంలో రూ.11,900 కోట్లు. ఇలా తొమ్మిది నెలల్లో రూ.56,072 కోట్ల రుణ సమీకణ చేసినట్టు వివరించారు. కేంద్రం విడుదల చేసిన డాటా ప్రకారం బిజెపిపాలిత మహారాష్ట్ర రూ.99,000 కోట్ల రుణ సమీకరణతో దేశంలోనే మొదటిస్థానంలో నిలిచింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పిందా? అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితులను గాలికొదిలేసిందా?అంటే తాజా గణాంకాలు అవుననే సమాధానం చెప్తున్నాయి. ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే తెలంగాణ సర్కార్‌చేసిన అప్పులు బడ్జెట్ అంచనాలను మించిపోయి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఇది చాలదన్నట్టు ప్రభుత్వం ఆర్బీఐ నిర్వహించినసెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా మరో రూ.2,540కోట్ల రుణాన్ని సమీకరించింది.ఇందులో 19ఏండ్ల కాలపరిమితితో 7.75 వార్షిక వడ్డీకి రూ.540 కోట్లు, 28 ఏండ్ల కాలపరిమితితో 7.70 వడ్డీకి రూ.1,000 కోట్లు, 30ఏండ్ల కాలపరిమితితో 7.69 వడ్డీకి మరో రూ.1,000 కోట్లు తీసుకున్నది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఆర్బీఐ నుంచి తెచ్చిన మొత్తం అప్పు రూ.85,840 కోట్లకు చేరింది. ఇది రాష్ట్ర బడ్జెట్‌లో పేర్కొన్న రూ.54,009 కోట్ల వార్షిక రుణ సమీకరణ లక్ష్యంకంటే 58.93అధికం.గత ఐదేండ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ అప్పులు భారీగా పెరిగాయి. 2022–23లో వార్షిక బడ్జెట్ అంచనాలో కేవ లం 61 శాతానికే పరిమితమైన రుణాలు ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరగడం గమనార్హం. రాష్ట్ర సొంత ఆదాయ వనరులు ఆశించిన స్థాయిలో పెరుగకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఇతర ఖర్చుల కోసం పూర్తిగా మార్కెట్ రుణాలపైనే ఆధారపడుతున్నది. అంచనాలకు మించి అడ్డగోలుగా తెస్తున్న అప్పులు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీలు భవిష్యత్తులో రాష్ట్ర ఖజానాకు పెనుభారంగా మార దం,

అసోం పీఠంపై హిమంత

వరుసగా రెండోసారి అధికారంలోకి

మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం

గువాహతి, మే 12: అస్సాంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వంలో రెండోసారి సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారంచేసారు. మంగళవారం గువాహతిలోని ఖానాపారాలో అత్యంత ఘనంగాజరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు,మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య హిమంత బిశ్వ శర్మ చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అస్సాం సంప్రదాయ వస్త్రధారణలో ఉన్న శర్మ, ప్రమాణం చేస్తున్న సమయంలో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హిమంతతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో కేంద్ర మాజీ మంత్రి రామేశ్వర్ తేలి, అసోం గణ పరిషత్ (ఏజీపీ) అధ్యక్షుడు అతుల్ బోరా, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) నేత చరణ్ బోరో, సీనియర్ బీజేపీ నేత అజంత నియోగ్ ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్‌తో పాటు 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ జాతీయ నాయకులు హాజరయ్యారు. వీరితో పాటు అస్సాంలోని వైష్ణవ మఠాలకు చెందిన 15 మంది సత్రాధికారులు వంటి ప్రముఖ మత పెద్దలు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో హిమంత బిశ్వ శర్మ రెండోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఆయన తొలిసారిగా 2021లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాయకత్వంలో బీజేపీ ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో తన రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ప్రమాణ స్వీకారానికి ముందు బీజేపీ, ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా హిమంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు

సహనం, దయాభావం జడ్జిలకు చాలా ముఖ్యం

యువన్యాయవాదులు, జడ్జిలను ప్రోత్సహించాలి: సిజెఐ సూర్యకాంత్

న్యూఢిల్లీ, మే 12: న్యాయమూర్తులు ముఖ్యంగా యువ న్యాయవాదుల పట్ల సహనం, దయాభావంతో వ్యవహరించాలని, వారిని ప్రోత్సహించాలని సుప్రీంకోర్టు హితవు పలికింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇటీవల ఓ యువ న్యాయవాదిని ఉద్దేశించి జడ్జి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, బార్ అసోసియేషన్ జోక్యంతో వివాదం సామరస్యంగా పరిష్కారమైనందున ఈ కేసును తాము మూసివేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈనెల 4న ఏపీ హైకోర్టులో జస్టిస్ రాజశేఖర్‌రావు, ఓ యువ న్యాయవాది కోపంతో ఫైళ్లను పోడియంపై కొట్టారని భావించి, అతడిని పోలీసు కస్టడీకి పంపిస్తానని హెచ్చరించారు. ఆ న్యాయవాది చేతిలోంచి ఫైలు జారిపోయిందని తెలిపారు. ఈ ఘటనపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ తీర్మానాలు చేయడంతో సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు న్యాయమూర్తి కేవలం మౌఖికంగా వ్యాఖ్యానించారని, ఎటువంటి లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వలేదని ధర్మాసనం గుర్తుచేసింది. ఈ సందర్భంగా, బెంచ్‌బార్ న్యాయమూర్తులు న్యాయవాదులు మధ్య వివాదాల పరిష్కారానికి అన్ని హైకోర్టులు, జిల్లా, తాలూకా స్థాయిల్లో గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీలను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. కోర్టు విచారణలకు సంబంధించిన ఎడిట్ చేసిన వీడియో క్లిప్పులను సందర్భం లేకుండా ప్రసారం చేయడంపై మీడియా బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నట్లు వ్యాఖ్యానించింది.

రెండుగా చీలిన అన్నాడిఎంకె!

- విజయ్ టివికెకు మద్దతు పలికిన షణ్ముగం వర్గం

న- పళనిసామిపై తిరుగుబాటు చేసిన మెజారిటీ ఎమ్మెల్యేలు

చెన్నై, మే 12: తమిళనాడు ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం కూటమికి అనూహ్య మద్దతు లభించింది. అన్నాడీఎంకేలోని సీవీ షణ్ముగం నేతృత్వంలోని ఒక వర్గం మంగళవారం తమ మద్దతును ప్రకటించింది. ఈ పరిణామంతో విజయ్ ప్రభుత్వం మరింత బలోపేతమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి విజయ్‌తో భేటీ కానున్నట్లు షణ్ముగం మీడియాకు తెలిపారు. గత దశాబ్ద కాలంగా అన్నాడీఎంకే ఎదుర్కొంటున్న వరుస ఓటములే తమ నిర్ణయానికి కారణమని షణ్ముగం వివరించారు. దశాబ్దాలుగా బద్ధ శత్రువుగా ఉన్న డీఎంకే చేతిలో మూడుసార్లు, గత నెలలో జరిగిన ఎన్నికల్లో టీవీకే చేతిలో ఓటమి పాలైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పార్టీని పునరుజ్జీవింపజేయాల్సిన అవసరం ఉంది. దాని భవిష్యత్తు గురించి చర్చించాలని అన్నారు. టీవీకేను అధికారంలోకి రాకుండా ఆపేందుకు, డీఎంకే మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిస్వామి (ఈపీఎస్) చేసిన ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకించామని షణ్ముగం స్పష్టం చేశారు. మనం డీఎంకేకు వ్యతిరేకంగా ఈ పార్టీని స్థాపించాం. 53 ఏళ్లుగా మన రాజకీయాలు డీఎంకేకు విరుద్ధంగానే సాగాయి. అలాంటిది డీఎంకే మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న ఆలోచనను మా సభ్యుల్లో మెజారిటీ వర్గం తిరస్కరించింది. ఒకవేళ అలాంటి పొత్తు పెట్టుకుంటే అన్నాడీఎంకే మనుగడే ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు.

అన్నాడీఎంకేను చీల్చే ఉద్దేశం తనకు లేదని షణ్ముగం స్పష్టం చేశారు. ప్రస్తుతం మేం ఎలాంటి పొత్తు లేకుండా ఉన్నాం. పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం. అందుకే ఎన్నికల్లో గెలిచిన టీవీకేకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 234 స్థానాలకు గాను విజయ్ పార్టీ 108 సీట్లు గెలుచుకుంది. మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిపోయింది. కాంగ్రెస్ 5 సీట్లతో మద్దతివ్వగా, రెండు వామపక్ష పార్టీలు (4), వీసీకే (2) మద్దతుతో టీవీకే ప్రభుత్వం ఏర్పడింది.

ఈ పార్టీలన్నీ డీఎంకేకు దీర్ఘకాల మిత్రపక్షాలు కావడంతో ప్రభుత్వ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. తాజాగా షణ్ముగం వర్గం మద్దతుతో విజయ్ సర్కారుకు రాజకీయంగా మరింత స్థిరత్వం లభించినట్లయింది.

పర్యాటకులు గుర్తుంచుకునే భారత్ ఇదే..

డచ్ ట్రావెలర్ ఇన్‌స్టా అనుభూతి

న్యూఢిల్లీ, మే 12: సోలో మోటార్ సైకిల్ యాత్రలో భాగంగా భారతదేశాన్ని చుట్టేస్తున్న డచ్ ట్రావెలర్ మైకే హిజ్మాన్ కు ఒక హైవేపై చేదు అనుభవం ఎదురైంది. ఆమె ప్రయాణిస్తున్న బైక్ టైర్ మధ్యలోనే పంక్చర్ కావడంతో, ఎటు వెళ్లాలో తెలియక రోడ్డు పక్కన ఒంటరిగా నిలబడిపోయింది. ఆ ప్రాంతం తనకు కొత్త కావడం, బైక్ రిపేర్ చేయడం తెలియకపోవడంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది. అయితే, ఆమె పరిస్థితిని గమనించిన ముగ్గురు స్థానిక వ్యక్తులు వెంటనే తమ వాహనాన్ని ఆపి ఆమెకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఆ ముగ్గురు వ్యక్తులు టైర్‌ను పరిశీలించి, తాత్కాలికంగా దాన్ని సరిచేయడమే కాకుండా, సమీపంలోని మెకానిక్ షాపుకు ఆమెను సురక్షితంగా తీసుకెళ్లారు. ఈ మొత్తం ఉదంతాన్ని మైకే తన ఇన్స్టాగ్రామ్ వీడియోలో పంచుకుంటూ, ఆ అపరిచితులు తనను ఆదుకున్న తీరును చూసి ఎంతగానో ఊరట చెందానని పేర్కొంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, పర్యాటకులు గుర్తుంచుకునే అసలైన భారతదేశం ఇదే అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తారు.

టిఎంసినేత, మాజీ మంత్రి సుజిత్‌బోస్‌ను అరెస్టుచేసిన ఇడి

కోల్‌కత్తా, మే 12: పశ్చిమ బెంగాల్‌లో అధికార మార్పిడి తర్వాత తృణమూల్ కాంగ్రెస్‌కు (టీఎంసీ) గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి సుజిత్ బోస్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. పురపాలక నియామకాల కుంభకోణం కేసుకు సంబంధించి కోల్‌కతాలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ అరెస్ట్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. సౌత్ దమ్‌దమ్ మున్సిపాలిటీలో డబ్బు తీసుకుని దాదాపు 150 మందికి అక్రమంగా ఉద్యోగాలు ఇప్పించారని సుజిత్ బోస్‌పై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగాలు ఇప్పించినందుకు ప్రతిఫలంగా ఆయన ఫ్లాట్లు, భారీ నగదు డిపాజిట్లు పొందినట్టు ఆధారాలు గుర్తించామని ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది.

సోమవారం ఉదయం తన కుమారుడితో కలిసి విచారణకు హాజరైన సుజిత్ బోస్‌ను ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. విచారణకు సహకరించకపోవడం, పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో ఆయనను అరెస్ట్ చేసినట్టు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయిన తర్వాత, ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి అరెస్ట్ కావడం ఇదే తొలిసారి.

ఫ్లెక్సీలు, బ్యానర్లు కడితే చర్యలు తప్పవు!

సిఎం విజయ్ పార్టీ టివికె హెచ్చరికలు

చెన్నై,మే 12: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) శ్రేణులకు ఆ పార్టీ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించామని తెలిపిన టీవీకే, ప్రజలు ఇబ్బంది పడే పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్. ఆనంద్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. నాయకుల పుట్టినరోజులు లేదా కుటుంబ వేడుకల సందర్భాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, జనసమూహం ఉన్న చోట లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పార్టీ కార్యకర్తలను ఆదేశించింది. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడదని, ఒకవేళ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించినట్లు పార్టీ ప్రకటించింది. ప్రజలు మనపై ఎంతో నమ్మకం ఉంచారని, ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కార్యకర్తలకు సూచించింది. తమిళనాడు అభివృద్ధి కోసం పయనిస్తున్న తరుణంలో, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని ఈ ప్రకటన ద్వారా టీవీకే గట్టి హెచ్చరిక జారీ చేసింది.

ఒక్క ఓటుతో నెగ్గిన సేతుపతికి బ్రేక్!

బలపరీక్షలో పాల్గొనవద్దని మద్రాసు హైకోర్టు ఆదేశం

సుప్రీంలో సవాల్‌చేస్తున్న సేతుపతి

చెన్నై, మే 12: తమిళనాడు నూతన ముఖ్యమంత్రి విజయ్ శాసనసభలో తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న వేళ ఒక టీవీకే ఎమ్మెల్యే కు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. ఈ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో నెగ్గిన ఆ ఎమ్మెల్యే సేతుపతి సభలో సీఎం విజయ్ బలపరీక్షలో పాల్గొనవద్దని ఆదేశించింది. ఈ మేరకు న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దాంతో విజయ్ బలపరీక్షలో టీవీకే కూటమి బలం 119 సీట్లకు పడిపోయినట్లయ్యింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో శివగంగై జిల్లా తిరుప్పత్తూర్ నియోజకవర్గం నుంచి టీవీకే నేత శ్రీనివాస సేతుపతి విజయం సాధించారు. ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెరియకరుప్పన్‌పై కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో సేతుపతి గెలుపొందారు. డీఎంకే నేత పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పోలవగా శ్రీనివాస సేతుపతి 83,375 ఓట్లతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఫలితాలపై డీఎంకే నేత పెరియ కరుప్పన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో పొరపాటు జరిగిందని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రక్రియలోనూ అవకతవకలు చోటుచేసుకున్నాయని, కాబట్టి తిరుప్పత్తూర్‌లో రీకౌంటింగ్ జరపాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అప్పటివరకు శ్రీనివాస సేతుపతి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెరియకరుప్పన్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం విజయ్ విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో శ్రీనివాస సేతుపతి పాల్గొనవద్దని ఆర్డర్ వేసింది. మద్రాసు హైకోర్టు ఆదేశాలతో బలపరీక్షలో విజయ్‌కు ఒక ఓటు తగ్గినట్లయ్యింది. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో విజయ్‌కి కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ కలుపుకుని ప్రస్తుతం 120 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అందులో ఇప్పుడు ఒక ఎమ్మెల్యే బలపరీక్షలో పాల్గొనే అవకాశం లేకపోవడంతో విజయ్ బలం 119కి తగ్గిపోయింది. విజయ్ బలపరీక్షలో నెగ్గేందుకు మాత్రం ఎలాంటి అవాంతరం లేదు. విజయ్ బలపరీక్షలో నెగ్గడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు సరిపోతుంది. శ్రీనివాస సేతుపతికి బలపరీక్షలో ఓటువేసే అవకాశం లేకపోయినా 119 ఓట్లతో విజయ్ బలపరీక్షలో నెగ్గనున్నారు.

కపూర్ కుటుంబ వివాదం మహాభారతం మించిపోయింది!

సుప్రీం న్యాయమూర్తి వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మే 12: ప్రముఖ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ మరణంతో మొదలైన రూ. 30వేల కోట్ల వారసత్వ వివాదంలో కుటుంబ సభ్యుల మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు సుప్రీంకోర్టుకు చేరింది. ఇందులో నటి కరిష్మా కపూర్ పేరు కూడా ముడిపడి ఉంది. ఈ వివాదంపై విచారణ సందర్భంగా జస్టిస్ జేబీ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "మేము ఒక ఘట్టంలోకి ప్రవేశించాం. దీని ముందు మహాభారతం కూడా చాలా చిన్నదిగా కనిపిస్తుంది" అని వ్యాఖ్యానించడం ఈ వివాద తీవ్రతను తెలియజేస్తోంది. గతేడాది జూన్ లో ఇంగ్లండ్‌లో పోలో ఆడుతూ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ మరణించారు. కాగా, ఆయన తల్లి రాణి కపూర్ (80) నేడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కుటుంబ ఆస్తులలో కీలకమైన

రఘు వంశీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్ఐపీఎల్) బోర్డు ఈ నెల 18న సమావేశం కాకుండా నిరోధించాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. కోర్టు ఆదేశించిన మధ్యవర్తిత్వ ప్రక్రియను పక్కనపెట్టేందుకు ఇది ఒక మోసపూరిత ప్రయత్నమని ఆమె ఆరోపించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 14న విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు గత వారం సుప్రీంకోర్టు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్‌ను మధ్యవర్తిగా నియమించిన విషయం తెలిసిందే. ఆర్‌కే ట్రస్ట్, సోనా కామ్‌స్టార్ తో పాటు కపూర్ కుటుంబానికి చెందిన కంపెనీలకు సంబంధించిన వివాదాలను ఆయన పరిష్కరించనున్నారు. అసలు ఈ ఆర్‌కే ట్రస్ట్ చట్టవిరుద్ధమని, ఫోర్జరీ, మోసంతో దానిని సృష్టించారని రాణి కపూర్ గతంలోనే హైకోర్టులో సివిల్ దావా వేశారు. ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియలో సంజయ్ కపూర్ రాసిన వీలునామాకు సంబంధించిన వివాదం లేదు. ఆ వీలునామాపై సంజయ్ కపూర్ మూడో భార్య ప్రియా కపూర్‌కు, ఆయన రెండో భార్య, నటి కరిష్మా కపూర్‌కు పుట్టిన పిల్లలు కియాన్, సమీరా కపూర్‌లకు మధ్య వేరే న్యాయపోరాటం జరుగుతోంది. సంజయ్ కపూర్ వీలునామాను ప్రియా కపూర్ ఫోర్జరీ చేశారని పిల్లలు ఆరోపిస్తున్నారు. ఇది కాకుండా ప్రియా కపూర్‌కు, సంజయ్ కపూర్ సోదరి మందిరా కపూర్ స్మిత్‌కు మధ్య పరువునష్టం కేసు కూడా నడుస్తోంది. ఈ కు టుంబ వివాదాలు బహుముఖ కోణాల్లో కొన సాగుతుండటంతో న్యాయస్థానాలు సైతం విసిగిపోతున్నాయి. ఫిబ్రవరిలో ఢిల్లీ హైకోర్టు ఇరు పక్షాలను గౌరవంగా ప్రవర్తించాలని మందలించింది.

ఎన్నికల్లో సిఇఒగాచేసిన అధికారికి సిఎస్ పదవి!

సోషల్‌మీడియాలో రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ, మే 12: పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చిచ్చు రేపింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా పనిచేసిన మనోజ్ అగర్వాల్‌ను, ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) వంటి అత్యున్నత పదవిలో నియమించడం తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ నియామకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. దీనిని బీజేపీ ఈసీ చోర్ బజార్ గా అభివర్ణిస్తూ ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించిన ఆయన దొంగతనం ఎంత పెద్దదైతే, దానికి లభించే ప్రతిఫలం కూడా అంత పెద్దదిగా ఉంటుందిఅంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వ్యక్తికి ఇలాంటి కీలక పదవి ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ నేతలు కూడా ఈ చర్యపై నిప్పులు చెరుగుతున్నారు. బెంగాల్ ఎన్నికలను బీజేపీ, ఈసీ కలిసి దొంగిలించాయని, అందుకు ఈ నియామకమే నిదర్శనమని మండిపడుతున్నారు. ఎన్నికల పారదర్శకతపై నీడలు కమ్ముకున్నాయని టీఎంసీ విమర్శిస్తోంది.

ఔషధాల రవాణా కోసం భారతీయ రైల్వేలో ఔషధి ఎక్స్‌ప్రెస్

ముంబయి, మే 12: భారతీయ రైల్వే మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. హైదరాబాద్ నుంచి ఔషధాలను సురక్షితంగా ఎగుమతి చేసేందుకు ఔషధి ఎక్స్‌ప్రెస్ పేరుతో దేశంలోనే మొట్టమొదటి ఫార్మసీ రైలును అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రత్యేక రైలు ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ నుంచి ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్టుకు తన తొలి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఔషధాలను వాటి నాణ్యత ఏమాత్రం దెబ్బతినకుండా నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడం అత్యంత కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ రైలులో అత్యాధునిక కోల్డ్ స్టోరేజీ కంటైనర్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల హైదరాబాద్‌లోని వందలాది ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను సురక్షితంగా, వేగంగా ముంబై పోర్టుకు చేరవేసి, అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేయడం సులభతరం అవుతుంది. గతంలో రోడ్డు మార్గంలో రవాణాకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల వల్ల మందులు పాడయ్యే ప్రమాదం ఉండేది. ఔషధి ఎక్స్‌ప్రెస్ ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనుంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పీఎం గతిశక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ఆవిష్కరణకు సహకరించిన ప్రధానికి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

శృంగేరి రీకౌంటింగ్‌పై సుప్రీం స్టే

న్యూఢిల్లీ, మే 12: కర్ణాటకలోని శృంగేరి అసెంబ్లీ నియోజకవర్గంలో వివాదాస్పదంగా మారిన రీకౌంటింగ్ ఫలితంపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. రీకౌంటింగ్ ద్వారా బీజేపీ అభ్యర్థి డీఎన్ జీవరాజ్ ఎమ్మెల్యేగా ఎన్నిక కాగా, ఆ ప్రక్రియను నిలిపివేస్తూ అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రీకౌంటింగ్‌కు ముందు ఉన్న యథాతథ స్థితిని (స్టేటస్ కో యాంటీ) పునరుద్ధరించాలని ఆదేశించింది. దీంతో, తొలుత విజేతగా ప్రకటించబడిన కాంగ్రెస్ అభ్యర్థి టీడీ రాజేగౌడకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ వ్యవహారంపై రాజేగౌడ దాఖలు చేసిన అప్పీల్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. తిరస్కరణకు గురైన 279 పోస్టల్ బ్యాలెట్లను మాత్రమే పునఃపరిశీలించాలని కర్ణాటక హైకోర్టు ఆదేశించగా, రిటర్నింగ్ అధికారి మాత్రం రాజేగౌడకు అనుకూలంగా ఉన్న 562 చెల్లుబాటైన పోస్టల్ బ్యాలెట్లను కూడా తిరిగి లెక్కించారని రాజేగౌడ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు.

ఉపగ్రహ ప్రయోగాల్లో స్పేస్‌ఎక్స్ రికార్డు

ప్రపంచమంతా ఒకవైపు.. ఎలాన్ మస్క్ మరోవైపు!

వాషింగ్టన్, మే 12: ఈ భూమిపై మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ పని చేస్తోంది. అంతరిక్షయాన చరిత్రలో ఈ సంస్థ త్వరలో ఓ అద్భుతమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమైంది. 1957లో అంతరిక్ష యుగం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం ప్రపంచ దేశాలు, సంస్థలు అన్నీ కలిపి 15,062 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రయోగించగా.. ఒక్క స్పేస్‌ఎక్స్ మాత్రమే 14,844 శాటిలైట్లను ప్రయోగించడం విశేషం. మరో 200 శాటిలైట్లను మస్క్ సంస్థ అంతరిక్షంలోకి ప్రయోగిస్తే.. ప్రపంచంలో అత్యధిక ఉపగ్రహాలు ప్రయోగించిన సంస్థగా చరిత్ర సృష్టిస్తుంది. తన ప్రయోగ సామర్థ్యాన్ని మరింత గణనీయంగా పెంచే లక్ష్యంతో స్పేస్‌ఎక్స్ ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ వ్యవస్థ అయిన 'స్టార్‌షిప్'ను కూడా అభివృద్ధి చేస్తోంది. అయితే, ఈ శాటిలైట్లు ఓవైపు గ్లోబల్ ఇంటర్నెట్ కనెక్టివిటీలో విప్లవాత్మక పురోగతికి శ్రీకారం చుడుతూనే.. మరోవైపు విశ్వ పరిశోధనలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కక్ష్యలో స్టార్‌లింక్ ఉపగ్రహాల సంఖ్య పెరుగుతుండటంతో ఇవి బ్లాక్‌హోల్‌లు, సుదూర గెలాక్సీలపై చేపట్టే పరిశోధనలపై ప్రభావం చూపిస్తున్నాయని.. కక్ష్య రద్దీ, అంతరిక్షక శిథిలాలు వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ కూడా గణనీయమైన ఉనికిని కలిగి ఉంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం కక్ష్యలో 86 భారతీయ ఉపగ్రహాలు ఉన్నాయి. వాటిలో 27 మాత్రమే పనిచేస్తున్నాయి.

కమ్యూనికేషన్, నావిగేషన్, భూ పరిశీల, శాస్త్రీయ మిషన్ల వంటి రంగాల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తన ఉపగ్రహ సామర్థ్యాలను మరింత విస్తరిస్తోంది. అక్టోబర్‌లో కూడా ఈడీ అధికారులు సుజిత్ బోస్ నివాసంలో సోదాలు నిర్వహించారు.

తమిళ స్పీకర్‌గా ప్రభాకర్, డిప్యూటీగా రవిశంకర్

అసెంబ్లీ రెండవరోజున రెండు పదవులకు ఎన్నిక

చెన్నై, మే 12: తమిళనాడులో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవంగా పూర్తి చేసింది. 17వ తమిళనాడు శాసనసభ స్పీకర్‌గా జేసీడీ ప్రభాకర్, డిప్యూటీ స్పీకర్‌గా రవిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజు ఈ ఎన్నిక జరిగింది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులకు వేరే అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రొటెం స్పీకర్ కరుప్పియా ప్రకటించారు. అనంతరం, సభా సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రి విజయ్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ నూతన స్పీకర్ ప్రభాకర్‌ను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 234 స్థానాలకు గాను, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన విషయం తెలిసిందే. పలు పార్టీల మద్దతుతో టీవీకే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నిన్న ప్రారంభమైన తొలి సెషన్‌లో ఎమ్మెల్యేలందరూ ప్రమాణ స్వీకారం చేయగా, రెండో రోజు స్పీకర్ ఎన్నికను పూర్తి చేశారు. నూతనంగా ఎన్నికైన స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌కు ముఖ్యమంత్రి విజయ్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌తో పాటు పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ మాట్లాడుతూ, టీవీకే ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రి విజయ్ రాబోయే ఐదేళ్లు సుపరిపాలన అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత శాసనసభ కార్యకలాపాలు సజావుగా సాగడానికి ఈ ఏకగ్రీవ ఎన్నిక దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మేం సీనియర్లం.. మా సలహాలు తీసుకోవాలి!

అసెంబ్లీలో ఉదయనిధి స్టాలిన్ ప్రసంగం

చెన్నై, మే 12: తమిళనాడు అసెంబ్లీ వేదికగా డీఎంకే నేత, మాజీ డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, ప్రస్తుత ముఖ్యమంత్రి, నటుడు విజయ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను, సీఎం విజయ్ ఇద్దరం చెన్నైలోని లయోలా కాలేజీలోనే చదువుకున్నామని గుర్తు చేస్తూనే, పాలన విషయానికి వస్తే డీఎంకే పార్టీనే ఎంతో సీనియర్ అని అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన రాజకీయాల్లో విజయ్ ప్రభుత్వానికి తమ సలహాలు, సూచనలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సీఎం విజయ్ నా కాలేజీ సీనియర్. పరిపాలనలో డీఎంకే పార్టీ చాలా సీనియర్. 1967లోనే మా పార్టీ అధికారంలోకి వచ్చింది. మాకున్న అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. రాష్ట్ర సంక్షేమం కోసం మా సలహాలను సీఎం విజయ్ స్వీకరించాలని ఉదయనిధి సూచించారు. తమిళనాడు శ్రేయస్సే తమకు ముఖ్యమని, రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ మాటలు చెబుతున్నానని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా చోటుచేసుకున్న ఒక అంశాన్ని ప్రస్తావిస్తూ ఉదయనిధి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మొదటగా ఆలపించాల్సిన తమిళ్ తాయ్ వాల్తు (తమిళ తల్లి ప్రార్థన గీతం)ను చివర్లో పాడటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందు వందేమాతరం, ఆ తర్వాత జాతీయగీతం ఆలపించి, చివర్లో తమిళ్ తాయ్ వాల్తును పాడారు. ఇది సరైన పద్ధతి కాదు. తమిళ సంప్రదాయాలకు గౌరవం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ప్రభుత్వం చూసుకోవాలని ఆయన తెలిపారు. మళ్లీ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు ఇదే సమయంలో ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై తన వివాదాస్పద వైఖరిని పునరుద్ఘాటించారు.

13-5Pg6exHMNWJQE.qxd:13-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1

గంగమ్మ జాతర ప్రశాంతం

తిరుపతి,మే 12ప్రభాతవార్తప్రతినిధి: రాయలసీమ జిల్లాల్లోనే తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ జాతర పటిష్ట ఏర్పాట్లుతో మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. వారంరోజులు జరిగే తాతయ్య గుంట గంగమ్మజాతరలో రోజుకోవేషంలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం, గంగమ్మ రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం అర్ధరాత్రి శాంతిఅభిషేకం నిర్వహించిన ఆలయ అర్చకులు ఆ తరువాత తెల్లవారుజామున 4.30గంటల నుండి సామాన్య భక్తులకు దర్శనం కల్పించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పర్యవేక్షణలో గంగమ్మ ఆలయ ఛైర్మన్ నైనార్ మహేశ్యాదవ్, గంగమ్మ ఆలయ ఇఒ జయకుమార్ ,తిరుపతి నగర కమిషనర్ శారదాదేవి స్వయంగా ఏర్పాట్లుపై పర్యవేక్షించారు. ఆలయ జాతర కమిటీ సభ్యులతోబాటు ఆలయ ఇఒ జయకుమార్, అర్చకులు గంగమ్మకు పాలు, పెరుగు,తేనె, పసుపు,కుంకుమ, చందనం, కొబ్బరినీళ్ళతో శాంతి అభిషేకించారు. మంగళవారం ఉదయం నుండి రాత్రి 10గంటల వరకు అమ్మవారి దర్శనం చేయించారు,. బుధవారం తెల్లవారుజామున గంగమ్మప్రతిమ చెంప పేరంటాలు తొలగించడంతో జాతర ముగిసింది. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, క్రైమ్ డిఎస్పీ శ్యామ్‌సుందర్, సిఐలు రామకిశోర్, శ్రీనివాసులు, రామకృష్ణ. ఎస్ఐలు, పోలీసులు సిబ్బంది భారీ భద్రతలో నిమగ్నమయ్యారు.

తిరుపతి గంగమ్మజాతర ఆంగ్లపుస్తకం ఆవిష్కరణ

తిరుపతి, మే 12ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా సోమవారం పెద్దగంగమ్మ, చిన్నగంగమ్మలు అక్కాచెల్లెళ్ళు. ఈ వేషాలేసిన తిరుపతి ప్రజలకు కైకాళవాళ్ళు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు పేటశ్రీనివాసులురెడ్డి ఆంగ్లంలో రచించిన "ది ఫోక్ ఫెస్టివల్ ఆఫ్ గంగజాతర ఇన్ తిరుపతి" పుస్తకాన్ని గంగమ్మవేషధారణులతో ఆవిష్కరించారు. 31సంవత్సరాలకు ముందే ఈయన తెలుగులో తిరుపతి గంగజాతర పుస్తకాన్ని రెండు ఎడిషన్లుగా ముద్రించారు. ఆంగ్లభాషలో 120పేజీల పుస్తకాన్ని రచించి తిరుపతి గంగజాతర ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేశారు.

ఈ ఆంగ్ల పుస్తకంలో వందేళ్ళక్రిందట తిరుపతి జాతర విశేషాలు, ప్రస్తుత విశేషాలను పేర్కొన్నారు. భవిష్యత్తులో గంగమ్మ ఆశీస్సులతో తమిళ,కన్నడ భాషల్లో కూడా తిరుపతి గంగజాతర పుస్తకాలను విడుదల చేస్తానని రచయిత ఆచార్య పేటశ్రీ తెలిపారు.

ఎర్రచందనం స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు

తిరుపతి.మే 12ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, 3లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు.

ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక టాస్క్‌ఫోర్స్ చీఫ్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణతో టాస్క్ ఫోర్సు ఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదైన కేసుల్లో కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలు గూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలు సమర్పిస్తున్నారు. 2019లో జరిగిన ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో పట్టు బడిన తమిళనాడు తిరువణ్ణామలైకు చెందిన ముద్దాయి ఏ.పెరుమాళ్ గోపాల్ పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు శిక్షతో బాటు 3లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి శిక్ష

తిరుపతి.మే 12ప్రభాతవార్తప్రతినిధి: మద్యం సేవించి వాహనాన్ని నడపడమేగాక ఆపై పోలీసులకు పట్టుబడి జరిమానా చెల్లించక పోవడంతో ఏడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. తిరుపతిలో మద్యంసేవించి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు స్పష్టం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన బి. రమేష్ రెడ్డి మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో పట్టుబడ్డాడు. సంబంధిత కేసును తిరుపతి స్పెషల్ అదనపు న్యాయమూర్తి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం నిందితుడికి మోటార్ వాహన చట్టంలోని సెక్షన్ 185(b) ప్రకారం జరిమానా విధించారు. అయితే విధించిన జరిమానాను చెల్లించకపోవడంతో కోర్టు నిందితుడికి వారం రోజుల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ వారెంట్ జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని పోలీసులు తిరుపతి సబ్ జైలుకు తరలించారు.

యుద్ధం పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు మోపితే ప్రతిఘటన

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి: యుద్ధం పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు మోపితే తీవ్ర ప్రతిఘటన తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ మేరకు శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేసారు. దేశం సంక్షోభంలోకి పోబోతున్నదని చెప్పి ప్రజల నెత్తి మీద పన్నులు వేయటానికి, భారాల పిడుగులు కురిపించడానికి మానసికంగా సిద్ధం చేసేందుకు ఎన్నికలైన మరుక్షణం ప్రధానమంత్రి ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. పెట్రోలు, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, బంగారం ఏడాది పాటు కొనుగోలు చేయొద్దని ప్రజలకు బహిరంగంగా పిలుపునిస్తూ ప్రధాని ప్రజలను భయపెడుతున్నారన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న యుద్ధ పరిస్థితుల్లో సంక్షోభం వస్తుందని, విదేశీ మార్గక ద్రవ్యం సంక్షోభం ఎదుర్కోవాల్సి ఉంటుందని కూడా ఇటీవల ప్రధాని హెచ్చరించారని శ్రీనివాసరావు ప్రస్తావించారు.ప్రభుత్వం భారాలు వేస్తే ప్రజలు కూడా వాటిని ప్రతిఘటించడానికి, పోరాడటానికి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని చెప్పిన ఈ మాటలు చూస్తుంటే 1990-91లో సంస్కరణలు ప్రవేశ పెట్టడానికి ముందున్న తీవ్రమైన ఆర్థిక సంక్షోభ పరిస్థితులు ఈరోజు మరల తిరిగి తలెత్తుతున్నాయి అనే పరిస్థితికి నిదర్శనమని అర్థమవుతున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి పర్యటనకు ఒక్కొక్క చోట రూ.300/ 400 కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తున్నదని వెల్లడించారు. కార్పొరేట్ల వల్ల పెరుగుతున్న బంగారం ధరలను సామాన్య ప్రజలకు ముడిపెట్టి పెళ్లిళ్లకు బంగారం కొనవద్దని, ఏడాది పాటు నిషేధం పెడతామని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. దీని ఫలితంగా ఇప్పుడు షేర్ మార్కెట్ పడిపోయిందని తెలిపారు. బంగారం దిగుమతిఆగలేదని, కార్పొరేట్లను కంట్రోల్ చేయమని సలహాఇవ్వాల్సిందన్నారు. ప్రజలకు ఉచిత సలహాలు ఇవ్వటం మానుకొని బడా కార్పొరేట్లను కంట్రోల్ చేస్తే ఆర్థిక సంక్షోభంనుంచి ఎంతో కొంత బయటపడటానికి అవకాశం ఉంటుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.

నేడు 'కిమ్స్'కు సిఎం చంద్రబాబు శంకు స్థాపన

విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి: రాజధానిలో మరో ప్రముఖ వైద్యసంస్థ అడుగు పెటనుంది. వైద్య రంగంలో అత్యాధునిక సేవలందిస్తూ ఖ్యాతి గడించిన కిమ్స్ ఇప్పుడు అమరావతిలోనూ అడుగు పెడుతోంది. 25 ఎకరాల్లో రూపుదిద్దుకోబోతున్న కిమ్స్ ఆస్పత్రి, విశ్వవిద్యాలయానికి సీఎం చంద్రబాబు ఈ నెల 13వ తేదీన భూమిపూజ చేయనున్నారు. అమరావతిలో ప్రభుత్వం, సీఆర్డీఏ తరపు నుంచి 25 ఎకరాలు భూమి కేటాయించినట్లు కిమ్స్ ఆస్పత్రి ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేశ్ తెలిపారు. అందులో 23 ఎకరాలు బైసర్ స్కిల్ యూనివర్శిటీకి, 2 ఎకరాలు హాస్పిటల్‌కి కేటాయించారు. బైసర్ కాలేజీలో 1000 పడకల హాస్పిటల్ ఇంక పలు రకాల కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా అమరావతి ప్రజలు ఎక్కడికి వెళ్లకుండా మంచి సౌకర్యం కలిగింది. ఇప్పటికే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి పనులు అమరావతిలో ప్రారంభం కాగా కిమ్స్ రాకతో వైద్యరంగం విస్తరణకు మరింత దోహదపడనుంది.నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం శరవేగంగా సాగుతున్న వేళ ప్రముఖ సంస్థలు అమరావతికి క్యూ కడుతున్నాయి. ప్రభుత్వ పరిపాలనా భవనాల నిర్మాణంతో పాటే జాతీయ స్థాయిలో పేరొందిన ప్రైవేటు ఆస్పత్రులు, హోటళ్ల నిర్మాణాలు జరగడం రాజధాని కీర్తిని మరింత పెంచుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ వివిధ ప్రాంతాల్లో ఆసుపత్రులు నిర్వహిస్తున్న కిమ్స్ గ్రూప్ అమరావతిలో వైద్య విశ్వవిద్యాలయంతో పాటు ఆసుపత్రి నిర్మించనుంది. కిమ్స్ గ్రూప్‌నకు గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు సమీపంలో సీఆర్డీఏ 25 ఎకరాలు కేటాయించింది. 23 ఎకరాల్లో కిమ్స్ బైసర్ స్కిల్ వర్శిటీ, 2ఎకరాల్లో ఆసుపత్రి నిర్మిస్తారు. ముందుగా 500 పడకలతో హాస్పిటల్ కట్టనున్నారు. స్కిల్ యూనివర్శిటిలో భాగంగా వైద్య కళాశాల ఏర్పాటు చేస్తారు.ఎంబీబీఎస్, నర్సింగ్‌తో పాటు అనుబంధకోర్సులు అందుబాటులోకి రానున్నాయి. నిర్మాణాలకోసం ఎకరాకు రూ.50 లక్షల చొప్పున చెల్లించిన కిమ్స్ సంస్థ ఈ మేరకు సీఆర్డీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నిర్మాణ పనులకు ముహుర్తం ఖరారు చేశారు.బుధవారం ఉదయం 10గంటలకు సీఎం చంద్రబాబు కిమ్స్ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. 2,3 ఏళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేలా ప్రణాళికలుచేశారు. రాజధాని అభివృద్ధిలో వైద్యసంస్థలు కీలకం కానున్నాయి. అమరావతిలో ఇప్పటికే బసవతా రకం క్యాన్సర్ ఆసుపత్రికి భూమిపూజ చేసి పనులు కూడా మొదలుపెట్టారు. ఇప్పుడు విజయవాడ బైపాస్‌కు, జాతీయ రహదారికి సమీపంలోనే ప్రతిష్టాత్మక కిమ్స్ రావడం వైద్య రంగ విస్తరణకు దోహదం కానుంది. తద్వారా రాజధాని ప్రాంతవాసులు, చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

అమరావతికి జెప్పియార్ వర్సిటీ

క్వాంటం ఎఐ గ్లోబల్ భారీ ప్రణాళిక

సచివాలయం,మే 12,ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని అమరావతి మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతుంది.ఇప్పటికే ఐటి,ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ డేటా సెంటర్ల రంగాల్లో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఏపి, ఇప్పుడు ప్రపంచాన్ని శాసించబోయే అత్యంత శక్తివంతమైన క్వాంటం టెక్నాలజీ రంగంలోనికి అడుగుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక లక్ష్యం అమరావతి క్వాంటం వ్యాలీ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రముఖ విద్యా సంస్థ జెప్పియార్ యూనివర్సిటీ (చెన్నై),క్వాంటం ఏఐ గ్లోబల్ సంస్థలు ముందుకొచ్చాయి. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి కార్యదర్శి ప్రద్యుమ్నను కలసిని ప్రతినిధి బృందం,రాష్ట్రంలో క్వాంటం ఏకో సిస్టమ్ అభివృద్ధికి సంబంధించిన భారీ పెట్టుబడి ప్రతిపాదనలను సమర్పించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కేవలం విద్యాపరమైన ఒప్పందాలయు మాత్రమే పరిమితం కాకుండా ఒక పూర్తిస్థాయి

సచివాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న గ్లోబల్ క్వాంటం ఏఐ సాఫ్ట్‌వేర్ బృందం

పారిశ్రామిక విప్లవానికి బ్లూ ప్రింట్‌గా నిలవనుంది. జెప్పియార్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ రెజీనా జె.మురళీ నేతృత్వంలోని బృందం రూపొందించిన ఈ ప్రణాళిక ప్రధానంగా రెండు కీలక స్థంభాలపై ఆధారపడి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ సాంకేతిక విద్యా సంస్థలను అనుసంధానిస్తూ "క్వాంటం అప్లైడ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్" స్థాపించనున్నారు.అమరావతిని క్వాంటం హార్డ్‌వేర్ పరిశోధన,తయారీకి చిరునామాగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధానలక్ష్యం క్వాంటం చిప్స్, సూపర్ కండక్టింగ్ సర్క్యూట్లు ,క్వాంటం సెన్సార్ల తయారీకి అవసరమైన ప్రోటోటైపింగ్,టెస్టింగ్ మౌలిక సదుపాయాలను ఇక్కడ నిర్మించనున్నారు.

ఇది "మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్" బ్రాండ్‌తో క్వాంటం టెక్నాలజీ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లోనికి తీసుకెళ్ళేందుకు మార్గం సుగమం చేస్తుంది.సంస్థ ఫౌండర్,సిఈవో సంజయ్ చిట్టోరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపుతున్న చొరవ,అమరావతికి ఉన్న భౌగోళిక ప్రాధాన్యత ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి దోహదపడుతుందని ధీమా వ్యక్తంచేశారు.

అమరావతి కేవలం పరిపా లనకే పరిమితం కాకుండా, భవిష్యత్ టెక్నాల జీలకు కేంద్ర బిందువుగా మారి,లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించబోతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈ క్వాంటం వ్యాలీ విజన్ కార్యరూపం దాల్చితే ప్రపంచ క్వాంటం మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ ఒక అగ్రగామి శక్తిగా అవతరించడం ఖాయం.ఈ కీలక సమావేశంలో జెప్పియార్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మురళీ సుబ్రమణియన్, ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ షలీషా ఏ.స్టాన్లీ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ వెంకట జయకృష్ణ కిషోర్ సోంతి,రిజిస్ట్రార్ డాక్టర్ బినుశివ సింగ్ ఎస్.కె.క్వాకాడమీ సీఓఓ గోపిక చాగంటి పాల్గొన్నారు.

వివాహేతర సంబంధం వారించినందుకు అత్తను హత్య చేసిన కోడలు

కావలి (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త : వివాహేతర సంబంధం వద్దన్నందుకు అత్తను కోడలు హత్య చేసిన సంఘటన దగదర్తి

మండలం సున్నబట్టి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పి వాకా వెంకటరమణ కుమార్ వివరాలను వెల్లడించారు. దగదర్తి మండలం సున్నబట్టి గ్రామానికి చెందిన మైపాటి మాధవి (46)ను ఆమె కోడలు మైపాటి పద్మశ్రీ ఆమె తల్లి పుచలపల్లి మాధవి సయాంతో మే 8న అర్ధరాత్రి హత్య చేసిందని ఆయన తెలిపారు. మృతురాలి అన్నకూతురు అయిన మైపాటి పద్మశ్రీని ఏడేళ్ళ క్రితం తన కుమారుడు పవన్‌కళ్యాణ్‌కు ఇచ్చి వివాహం చేసుకోగా వారికి ఒక పాప, బాబు కలిగారన్నారు. పద్మశ్రీ తన భర్త స్నేహితుడైన దినేష్‌తో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో అత్త పలుమారు మందలించి పెద్దలకు కూడా విషయం తెలిపిందన్నారు. తన అక్రమ సంబంధకు అడ్డు వస్తుందన్న ఉద్దేశంతో పద్మశ్రీ, తన తల్లి మాధవిలు కలసి దారుణంగా అత్తను హత్య చేశారు. అనుమానం రాగా కోడూరు పద్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారిణ చేపట్టారు. ఈ విచారణలో నిజానిజాలు తెలిసాయి. ఈ కేసులో రూరల్ సిఐ శివశంకర్, దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్‌లు చేదించి నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చేదించిన పోలీసు అధికారులకు రివార్డులు కోసం సిఫారసు చేశామని తెలిపారు.

బిసి విద్యా సంస్థల్లో విప్లవాత్మక మార్పులు

మంత్రి ఎస్.సవిత

విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో బీసీ సంక్షేమ విద్యాసంస్థలు నాణ్యమైన విద్య ఆధునిక సౌకర్యాలతో ఆదర్శంగా నిలుస్తున్నాయని బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత మరియు జౌళి శృాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బీసీ వర్గాలకు మాత్రమే కాకుండా సమాజానికే ఆదర్శం నిలిచారని కొనియాడారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంజేపీ గురుకులాలు, బీసీ వసతి గృహాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయులు, వార్డెన్లు, అధికారులు, సిబ్బంది తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. బీసీ సంక్షేమ శాఖను కార్యదర్శి సత్యనారాయణ డైరెక్టర్ మల్లికార్జున్, ఎంజేపీ సొసైటీ కార్యదర్శి మాధవీలతతో పాటు అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని కొనియాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు, ఆహారం, వసతులు అందుబాటులో ఉండటంతో బీసీ వెల్ఫేర్ విద్యాసంస్థలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు.

కాకినాడజిల్లాలో రూ.683 కోట్లతో రైల్వే స్టేషన్లు అభివృద్ధి

కాకినాడ-హిసార్ రెగ్యులర్ రైలును ప్రారంభించిన ఎంపి ఉదయ్ శ్రీనివాస్

త్వరలో వారణాసి, ఢిల్లీ, జోద్‌పూర్, తిరువనంతపురానికి రైళ్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే12, ప్రభాతవార్త: కాకినాడ నుంచి హర్యానా రాష్ట్రంలోని హిసార్ వెళ్లే నూతన రైలును మంగళవారం కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఇప్పటివరకు ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సర్వీసును ప్రయాణికుల డిమాండ్ మేరకు రెగ్యులర్ చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ ను పలు మార్లు వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో సానుకూలంగా స్పందించి రెగ్యులర్ రైలు ఏర్పాటు చేశారు.కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో జండా ఊపి ప్రారంభించి అనంతరం ఎంపీ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పలు రైల్వే స్టేషన్లను రూ.683 కోట్ల తో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.అలాగే త్వరలో కాకినాడ నుంచి దేశ రాజధాని ఢిల్లీతోపాటు, ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి, జోద్ పూర్, తిరువనంతపురం కు నేరుగా రైలు సౌకర్యం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.హిసార్ వెళ్లే రైలు ప్రతి మంగళవారం కాకినాడ నుండి బయలుదేరి చర్లపల్లి మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర తో పాటు ముస్లింలు పవిత్రంగా భావించే అజ్మీర్ మీదుగా సాగుతుందన్నారు.దీంతో పాటు ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని కాకినాడ నుండి షిరిడి మధ్య నడుస్తున్న రైలులో మరిన్ని బోగిలు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కాకినాడ జిల్లా అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని రాబోయే రోజుల్లో కాకినాడ నుండి రైల్వే కనెక్టివిటీని మరింత పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరులో ప్రారంభమైన గంగ జాతర

వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికె బాబు తొలిపూజతో ప్రారంభం

గంగమ్మకు తొలిపూజ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సికె బాబు, ఆయన సతీమణి లావణ్య

చిత్తూరు, మే 12 ప్రభాతవార్త: చిత్తూరు నగరంలో గంగజాతర మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. చిత్తూరు బజారు వీధిలో ఏర్పాటు చేసిన గంగమ్మకు వంశ పారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికె బాబు దంపతులు తొలి పూజ నిర్వహించి జాతరను ప్రారంభించారు. అలాగే సంతపేట, గిరింపేట, కొంగారెడ్డిపల్లి, ఓబనపల్లి, దొడ్డిపల్లి, మురకంబట్టు, మంగసముద్రం తదితర ప్రాంతాల్లో అక్కడి జాతర నిర్వాహకులు గంగమ్మకు తొలి పూజ నిర్వహించడంతో జాతర ప్రారంభం అయ్యింది. చిత్తూరు బజారు వీధిలోని ప్రధాన గంగమ్మను ఎస్పీ తుషార్ డూడి దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే బిఎన్.రాజసింహులు, జిల్లా తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, తిరుపతి ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు సోదరుడి కుమారుడు జెఎంసి శివకుమార్ గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిత్తూరు బజారు వీధిలోని గంగమ్మను దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. గంగమ్మను దర్శించుకోవడానికి చిత్తూరు నగర ప్రజలే కాకుండా చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గంగమ్మను దర్శించుకున్నారు.

అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్

57 గ్రాములు బంగారు, 512 గ్రాములు వెండి స్వాధీనం

తిరుచానూరు, మే 12 ప్రభాతవార్త: తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాల పాల్పడుతున్న ముద్దాయిని అరెస్టు చేసి సుమారు 8 లక్ష రూపాయలు విలువైన 57 గ్రాముల బంగారం 512 గ్రాములు వెండిని స్వాధీనం చేస్తున్నట్లు తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ వెల్లడించారు.

వివరాల్లోకి వెళితే తిరుపతి జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి సుమారు 8 లక్షల రూపాయలు వెండి బంగారం వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ తెలియజేశారు.మంగళవారం మధ్యాహ్నం తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు జరుగుతున్న తరుణంలో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయడంతో తిరుపతి జీవకోన నవజీవన్ కాలనీలో నివాసం ఉంటున ,వరదరాజులు మణి అనే పాత నేరస్తుడని గుర్తించామని, అతని విచారించగా అతని వద్ద నుండి 57 గ్రాములు బంగారు ఆభరణాలు., 512 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఇతని పైన గతంలో అలిపిరి, సిసిఎస్ ,రొంపిచర్ల తిరుపతి రూరల్, తిరుచానూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో 19 కేసుల్లో ముద్దాయిగా ఉన్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుచానూరు ఎస్సైలు సుధాకర్ ,సిద్దారెడ్డి ,అరుణ క్రైమ్ పార్టీ సిబ్బంది ప్రభాక,ర్ వి ఎల్ స్ ప్రసాద్ ,షఫీ ,ఎం ప్రసాద్ జిల్లా ఎస్పీ అభినందించి వారికి నగదు రివార్డును అందజేశారు.

దుర్గమ్మవారి ఆలయంలో వైభవంగా హనుమజ్జయంతి

ఇంద్రకీలాద్రి, మే 12, ప్రభాతవార్త : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. ఘాట్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి ఆలయం, శ్రీ అమ్మవారి ప్రధాన ఆలయంలో వేంచేసియున్న క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారి ఆలయం, మెట్ల మార్గంలోని శ్రీ ఆంజనేయ స్వామి వార్ల ఆలయాల్లో ఉదయం 6 గంటల నుండి అభిషేకాదులు, తమలపాకు (నాగవల్లి దళార్చన) పూజలు నిర్వహించారు. పూజాదికాలు అనంతరం పూర్ణాహుతులుజరిపి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఈ మూడు ఆలయాల్లో శ్రీ ఆంజనేయ స్వామివార్లను వర్ణమయ పుష్పాలంకారణలుగావించి పూజాదికాలు జంపగా ఇఒవికె శీనానాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు,పాలకమండలి పాల్గొన్నారు.

సీతానగరంలో వేడుకగా హనుమజ్జయంతి: సీతానగరంలోని శ్రీ అభయాంజనేయస్వామివార్ల ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు వేడుకగా నిర్వహించారు. పూజాదికాలు అనంతరం పూర్ణాహుతులు జరిపి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

శ్రీ కోదండరామ దాసాంజనేయ స్వామివారి దేవస్థానంలో విజయవాడ పూర్ణానందంపేటలోని శ్రీ కోదండరామ దాసాంజనేయ స్వామివారి దేవస్థానంలో కొలువైయున్న శ్రీ ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి సందర్భముగా రాఘవ గోపి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సోమవారం అభిషేకములు అర్చనలు తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. మంగళవారం స్వామి వారిని అభిషేకాధి క్రతువు అనంతరం అనంత నాగవల్లీ పత్ర పూజ, అప్పాల మాల, వడమాలలతో అలంకరించి సహస్ర నామార్చన, భక్తులచే 21సార్లు హనుమాన్‌చాలీసా పారాయణ గావించారు. కార్యక్రమంలో అర్చకులు దండిభొట్ల వెంకటరమణ (బాబు), అగ్నిహోత్రం నారాయణచార్యులు శ్రీ స్వామివార్లకు అర్చన, పూజాదికాలను వేదోక్తంగా నిర్వహించారు.



శ్రీ అమ్మవారి ఆలయంలో క్షేత్రపాలక హనుమకు పూజాదికాల్లో చైర్మన్ దంపతులు

దుర్గమ్మవారి ఆలయాభివృద్ధికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు రు.1లక్ష విరాళాన్ని ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, పద్మప్రియ దంపతులు మంగళవారం విరాళమందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనంతో పాటు ప్రసాదం,శేషవస్త్రం,మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. **నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన విష్ణు మారుతీ రావు మరియు వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,112 విరాళాన్ని అందజేశారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

-7_-7.qxd 5/13/2026 12:23 AM Page 1



ఇది గోవా కాదు.. మన విశాఖ..!

- సాగర తీరంలో పారా సైక్లింగ్‌తో కొత్త సందడి
- అడ్వెంచర్ టూరిజానికి కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం
- పర్యాటకులు, యువతతో కళకళలాడుతున్న బీచ్ రోడ్

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

విశాఖ సాగర తీరానికి మరో కొత్త ఆకర్షణ జత కలిసింది. సముద్ర అందాలతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన విశాఖ బీచ్ ఇప్పుడు అడ్వెంచర్ టూరిజానికి కూడా కేంద్రంగా మారు తోంది. కూటమి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా విశాఖ తీర ప్రాంతంలో పారా సైక్లింగ్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పర్యాటకులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. బీచ్ వెంట సముద్ర గాలులను ఆస్వాదిస్తూ పారా సైక్లింగ్ చేస్తూ యువత ఉత్సాహంగా ఎంజాయ్ చేస్తున్నారు. ఆర్‌కే బీచ్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించిన ఈ ప్రత్యేక వినోద కార్యక్రమం ప్రస్తుతం నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా వీకెండ్ రోజుల్లో యువత, కుటుంబాలు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో బీచ్ ప్రాంతాలకు తరలివస్తున్నారు. సముద్ర తీరంలో సైక్లింగ్ చేస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించడం కొత్త అనుభూతిని ఇస్తోందని పాల్గొంటున్న వారు చెబుతున్నారు.గోవాను తలపిస్తున్న విశాఖ బీచ్..ఇప్పటివరకు గోవా, పుదుచ్చేరి వంటి పర్యాటక ప్రాంతాల్లో మాత్రమే కనిపించే అడ్వెంచర్ కార్యకలాపాలు ఇప్పుడు విశాఖలో కూడా అందుబాటులోకి రావడంతో యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "ఇది గోవా కాదు.. మన వైజాగ్" అంటూ చాలామంది సోషల్ మీడియాలో వీడియోలు, ఫొటోలు పోస్టు చేస్తూ విశాఖ అందాలను వైరల్ చేస్తున్నారు. బీచ్ వెంట పారా సైక్లింగ్ చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చక్కర్లు కొడుతున్నాయి. సాయంత్రం సమయాల్లో బీచ్ ప్రాంతం

మిగతా 8..లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

నగరంలో వున్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎంపీ ఎం శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎం ప్రణవ్ గోపాల్, జిల్లా అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యకర్తల సమస్యలను ఓపికగా విని పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోరాడ రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్ర నాయకులు ఈతలపాక సుజాత, గాయత్రి ఫణి కుమారి, జిల్లా నాయకులు విల్లూరి భాస్కరరావు, బుచ్చా రామ్‌రెడ్డి, ఎర్నాకుల జగదీశ్వరరావు, షేక్ బాబ్జి, ఎన్. అప్పారావు, అబ్దుల్ చిల్ అనీఫ్, నడిగట్ల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం పోర్టు అథారిటీలో అమృత్ ఫార్మసీలకు శ్రీకారం

- పోర్టు ఉద్యోగులు, పెన్షనర్లకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అథారిటీకి చెందిన గోల్డెన్ జూబిలీ హాస్పిటల్, హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ మధ్య అమృత్ ఫార్మసీల ఏర్పాటుకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా జీజీహెచ్‌తో పాటు చినముషిడివాడ శాఖ వైద్యశాల, ఏఓబీ సమీపంలోని పోర్టు ప్రాంత వైద్యశాలలో అమృత్ ఫార్మసీలు ఏర్పాటు చేయనున్నారు. అవగాహన ఒప్పంద పత్రాలను పోర్టు ఉపాధ్యక్షురాలు కె రోష్ని అపరంజి సమక్షంలో పరస్పరం మార్చుకున్నారు. ఈ ఫార్మసీల ద్వారా పోర్టు ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన మందులు, శస్త్రచికిత్స సామగ్రి, ప్రయోగశాల అవసరాల కోసం వినియోగించే రసాయనాలు తక్కువ ధరలకు అందుబాటులోకి రానున్నాయి. దీని వల్ల పోర్టు పరిధిలో వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఉషాదేవి, ఆసుపత్రి సీనియర్ వైద్యులు, హెచ్‌ఎల్‌ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

అగనంపూడి, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో 85వ వార్డులో ఘనంగా నిర్వహించారు. టిడిపి 85వ వార్డు అధ్యక్షులు, ఇన్చార్జి కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం పెదమడక సంపత్ వినాయక స్వామి గుడిలో శ్రీ పల్లా శ్రీనివాసరావు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేయించడం జరిగింది. అనంతరం కర్రి దశేంద్ర ఆర్థిక సాయ సహకారాలతో కేక్ కటింగ్ చేసి అగనంపూడి ఏరియా హాస్పిటల్‌లో రోగులకు గర్భిణీ స్త్రీలకు, పండ్లు, బ్రెడ్, ఫ్రూటీలు హాస్పిటల్ సూపరిండెంట్ గోపికృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షులు కరణం సత్యా రావు, 85 వ వార్డు జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్, మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు కోసూరు తాతారావు, గంత కోరు అప్పారావు, అగనంపూడి ఏరియా హాస్పిటల్ డైరెక్టర్లు డొక్కా రమేష్, గజ్జల రవణమ్మనూకరాజు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, శీరంశెట్టి బాబ్జి, కొర్రాయి జగదీష్, గొల్లవిల్లి నూకరాజు, మొల్లి కోటి, పాముల వసంత్, ఈగల పోలినాయుడు, అండి బోయిన మంగరాజు,బంధం ధనా బాబు,ఉరికూటి అప్పలరాజు, బండారు చందు రమేష్,

మిగతా 8..లో

కేజీహెచ్‌లో రోగులకు మెరుగైన సేవలందించేందుకు సమగ్ర చర్యలు అవసరం

- ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్‌తో కలిసి ఆంధ్రవైద్యకళాశాలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పరిపాలనలో బాధ్యత, పర్యవేక్షణ, సిబ్బంది వినియోగం, రోగులకు మార్గదర్శక వ్యవస్థ బలోపేతం కావాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ వైద్యులకు ఉద్బోధ చేశారు. ఆంధ్ర వైద్యకళాశాలలో కేజీహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్‌తో కలిసి నిర్వహించారు. దీనికి కొద్దిగంటల ముందు మంగళవారం ఉదయం కేజీహెచ్‌లో ఓపి, న్యూరోలవ్యాధులు, ప్రసూతి వైద్య ఓపి భాగాగం, టాయిలెట్లు, పిల్లల ఓపి విభాగం, ప్రొఫెసర్స్ రూమ్, బీలీశిజు ఐసొలేటెడ్ వార్డు, ఫిజియో థెరపీ, ఆర్థోపెడిక్ వార్డు, ఆల్కహాల్ డీ అడిక్షన్ సెంటర్, మడికల్ టెస్ట్‌ల సెంటర్, పిల్లల వార్డు, రాజేంద్రప్రసాద్ వార్డులను సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా గమనించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో ఎంపీ శ్రీభరత్ ఆసుపత్రి సేవలపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది కొరత లేదా అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని, ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ల్యాబ్ పరీక్షల్లో జాప్యం

మిగతా 8..లో

రాజకీయాల చెరలో ఏయూ..!

- అవినీతి, అరాచకాలకు అడ్డా..
- అధికమవుతున్న రాజకీయ జోక్యం
- విద్యార్థుల సమస్యలతో కుదేలు
- గాడి తప్పిన పరిపాలన.. లోపించిన పారదర్శక

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా పేరొందిన ఆంధ్ర యూనివర్సిటీ(ఏయూ) ఇప్పుడు వివాదాలు, ఆరోపణలు, పరిపాలనా వైఫల్యాలతో తీవ్ర విమర్శల పాలవుతోంది. ఒకప్పుడు విద్యా ప్రమాణాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన యూనివర్సిటీ.. ఇప్పుడు అవినీతి, రాజకీయ జోక్యం, విద్యార్థుల సమస్యలతో కుదేలైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారంటూ యూనివర్సిటీ అధికారులపై మండిపడుతున్నారు విద్యార్థి సంఘాలు. పరీక్షల నిర్వహణలో గందరగోళం, ఫలితాల విడుదలలో జాప్యం, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, మౌలిక వసతుల కొరత ఇవన్నీ

కలిపి ఆంధ్ర యూనివర్సిటీని సంక్షోభంలోకి

మిగతా 8..లో

గ్రేటర్ టౌన్ ప్లానింగ్‌లో అక్రమాల రాజ్యం..!

- అవినీతి ఆరోపణల మధ్య విస్తరిస్తున్న అక్రమ నిర్మాణాలు
- తూర్పు జోన్‌పై ఎక్కువ ఫిర్యాదులు
- అవినీతి ప్రభావంతో మౌనం వహిస్తున్న యంత్రాంగం

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

మహా విశాఖ నగరంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. ముఖ్యంగా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగర అభివృద్ధి, ప్రణాళికాబద్ధ నిర్మాణాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన అధికారులు తమ విధులను పక్కనపెట్టి అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ భవనాలు నిర్మాణమవుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ముఖ్యంగా తూర్పు జోన్ పరిధిలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. 10వ వార్డు పరిధి ఆదర్శనగర్ లో నిబంధనలకు విరుద్ధంగా ఒకే ప్రాంతంలో

మిగతా 8..లో

అక్కిరెడ్డిపాలెం స్వర్ణ వార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

అక్కిరెడ్డిపాలెం స్వర్ణ వార్డు/సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో ప్రజలకు అందుతున్న సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు.సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్, ప్రజల వినతులు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, సేవల అమలు తీరును పరిశీలించారు. తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా కంది నీలిమ

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త

విశాఖ మహిళ పోలీస్ స్టేషన్ జోన్ 1 సీఐగా కంది నీలిమ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళ పోలీస్‌స్టేషన్ ఏసీపీ అంబేద్కర్‌ను మర్యాద పూర్వకంగా అందించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి..

- జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

విశాఖపట్టణం, మే 12, ప్రభాతవార్త

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, సత్ఫలితాలు సాధించేలా కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను

ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్ నుంచి నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎన్నికల వార్డుల మ్యాపింగ్, మన మిత్ర శిక్షణలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మిస్సింగ్ వివరాల నమోదు, మత్స్యకార లబ్ధిదారుల ఈకేవైసీ తదితర అంశాల పురోగతిని పరిశీలించారు. ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల అభిప్రాయం పెంపొందేలా అధికారులు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సేవలు, పీ4 బంగారు కుటుంబాల అనుసంధానం, కౌశలం పరీక్షలు, ఉద్యోగ మేళాల నిర్వహణ, ఆధార్ ప్రత్యేక శిబిరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల హాజరు పర్యవేక్షణతో పాటు ఏపీసేవా సేవలు, ఫీల్డ్ పెండెన్సీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామం సేవలను విస్తృతం చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు. పౌరుల ఈ కేవైసీ ప్రక్రియను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల వార్డుల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, గాజువాకలో అధిక

మిగతా 8..లో

వీబీ జీరామ్ జీ పథకం కింద రాష్ట్రానికి రూ.7,973 కోట్లు..

- కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదలపై మాధవ్ హర్షం

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూలై 1 నుంచి "వీబీ జీరామ్ జీ" పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీయన్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం అమలుకు రాష్ట్రానికి రూ.7,973 కోట్ల నిధులు కేటాయించడం పట్ల ఆయన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్

మిగతా 8..లో

సందర్శకుల కోసం ప్రజా ప్రామెనేడ్‌ను ప్రారంభించిన పోర్ట్

- త్వరలో నగరవాసులకు అందుబాటులోకి
- ప్రవేశం ఉచితం

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ నగర తీర ప్రాంత పర్యాటకాభివృద్ధికి మరో ముందడుగు వేసింది. క్రూయిజ్ టెర్మినల్ సమీపంలో అభివృద్ధి చేసిన నూతన పోర్ట్ ప్రొమెనేడ్‌ను ప్రారంభించిన పోర్ట్ అధికారులు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రజా ప్రొమెనేడ్‌ను సోమవారం పోర్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు, ఐఏఎస్ ప్రారంభించారు. తీరప్రాంత పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, ప్రజలకు ఆకర్షణీయమైన విహార ప్రదేశాలను అందించడం, సముద్రతీర ప్రాంతాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసినట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు.ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ ప్రొమెనేడ్‌లో సందర్శకులు సముద్రతీర అందాలు, నౌకాశ్రయంలో జరిగే కార్యకలాపాలు, నౌకల రాకపోకలను సురక్షితంగా వీక్షించే అవకాశం కల్పించారు. ఇది నగర ప్రజలు,

మిగతా 8..లో

విశాఖ ఉక్కు సీఎండీగా ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్ బాధ్యతల స్వీకరణ

గాజువాక,మే 12,ప్రభాతవార్త

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) నూతన ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ఉక్కు రంగంలో మూడు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, గతంలో ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. 1991లో ఖనిసెల్‌ఖిలో వృత్తి జీవితం ప్రారంభించిన ప్రభాకర్, టెక్నో క్రాట్‌గా మంచి గుర్తింపు పొందారు. ప్లాంట్ పనితీరును మెరుగుపరచడంలో, డిజిటల్ సంస్కరణలు తీసుకురావడంలో ఆయన దిట్ట. విశాఖ ఉక్కు కీలక దశలో ఉన్న తరుణంలో ఆయన నియామకం పట్ల అటు అధికారులు, ఇటు కార్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు పాడేరులో మంత్రి నారాలోకేష్ పర్యటన

పాడేరు, మే 12, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీ బుధవారం రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారాజేష్ పాడేరులో పర్యటించనున్నారు. మాజీ మంత్రి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తన వివాహానికి హాజరు కావాలని మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ఆహ్వానం మేరకు మంత్రి లోకేష్ బుధవారం విశాఖ నుంచి హెలికాప్టర్‌లో పాడేరు రానున్నారు. పాడేరు మండలం లగిశపల్లి హైవే రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్ ప్రదేశాలు మంత్రి లోకేష్ హెలికాప్టర్లో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గంలో తుమ్మురిమెట్టలో ఏర్పాటు చేసిన చైర్మన్ శ్రావణ్ కుమార్ వివాహ వేదిక వద్దకు మంత్రి లోకేష్ బుధవారం ఉదయం ముహూర్తం సమయానికి చేరుకోనున్నారు. అనంతరం మంత్రి లోకేష్ వధూవరులను ఆశీర్వదించి అనంతరం విశాఖకు హెలికాప్టర్లో వెళ్తారు.సింగపూర్ పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ మంగళవారం రాత్రికి ఉండవల్లి చేరుకొని బుధవారం ఉదయం పాడేరు లో జరగనున్న శ్రావణ్ కుమార్ వివాహానికి చేరుకోనున్నారు. మంత్రి లోకేష్ పాడేరులో పర్యటన ఏర్పాట్లను ఇన్చార్జి మంత్రి సంధ్యారాణి పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాలతో పాటు రామాలయాల్లో కూడా మంగళవారం భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుండి ఆలయాల్లో అభిషేకాలు తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ భజనలు చేశారు. పలు ఆలయాల్లో మధ్యాహ్నం నారాయణ సేవ నిర్వహించారు. సాయంత్రం సాంస్కృత కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ వర్గాలు చర్యలు తీసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆలయాల వద్ద కొన్ని ఎన్జీవోలు మజ్జిగ,పానకం,మంచినీరు పంపిణీ చేశారు.

మొదటిపేజీ తరువాయిలు

గ్రేటర్ టౌన్ ప్లానింగ్‌లో అక్రమాల రాజ్యం..!

రెండుచోట్ల వున్న భారీ భవనాల్లో అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా.. యంత్రాంగం మోనం వహిస్తోంది. కాగా, అనుమతులకు మించి అంతస్తులు నిర్మించడం, పార్కింగ్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించడం, సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, నివాస అనుమతులతో వాణిజ్య భవనాలు నిర్మించడం వంటి ఘటనలు రోజువారీగా కనిపిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం..అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల నోటీసులు జారీ చేసినట్లు చూపించి తర్వాత వాటిని పట్టించుకోకపోవడం, కేసులను పెండింగ్‌లో ఉంచడం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమ నిర్మాణాల దందా మరింత వేగంగా సాగుతోందని ప్రజలు అంటున్నారు. కొంతమంది బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కుమ్మక్కయ్యారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయన్న చర్చ నగరంలో జోరుగా సాగుతోంది. డబ్బులు ఉంటే ఏ నిబంధనలైనా పక్కన పెట్టొచ్చు" అన్న భావన బిల్డర్లలో పెరిగిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లోనే నిర్మాణాలు వేగంగా పూర్తిచేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు తనిఖీలకు వచ్చే సమయానికి పనులు నిలిపివేసి, తర్వాత మళ్లీ కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. కొందరు టౌన్ ప్లానింగ్ అధికారుల అండతోనే ఈ వ్యవహారం సాగుతోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.అవినీతి ప్రభావంతో మోనంవహిస్తున్న యంత్రాంగం..జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారుల వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు కఠినంగా వ్యవహరించిన అధికారులు ఇప్పుడు అక్రమ నిర్మాణాలపై మోనం పాటిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. అవినీతి ప్రభావంతో కొందరు అధికారులు నిబంధనలను గాలికొదిలేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖీఈ అంశం గ్రేటర్ఖీ వర్గాల్లోనే చర్చనీయాంశమవుతున్నాయి.ప్రజా సంఘాల ఆగ్రహం..టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ప్రజా సంఘాలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. కేవలం చిన్న నిర్మాణాలపైనే చర్యలు తీసుకుని, పెద్ద బిల్డర్ల విషయంలో మాత్రం అధికారులు మోనం పాటిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

వీబీ జీరామ్ జీ పథకం కింద రాష్ట్రానికి రూ.7,973 కోట్లు..

భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ" (విబీ జీరామ్ జీ) చట్టం కింద 202627 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రూ.1.5 లక్షల కోట్లను కేటాయించిందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే వేతనాల చెల్లింపులు, అమలు విధానం, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల కానున్నాయని తెలిపారు.ప్రతి ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ పేదలకు 125 రోజుల ఉపాధి హామీ కల్పించే విధంగా ఈ పథకం రూపొందించబడిందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో గ్రామీణ భారతాన్ని సమృద్ధిగా మార్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కొంత ఆర్థిక భాగస్వామ్యం వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, గ్రామీణ సంక్షేమం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని మాధవ్ అన్నారు. రాష్ట్ర ప్రజల జీవనోపాధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని అభివర్ణించారు."ఏబీ జీరామ్ జీ" అమలుతో రాష్ట్రంలోని పేదలు, బలహీన వర్గాలు, మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక భారం తగ్గడంతో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ రాష్ట్రానికి ఒక కీలక అవకాశమని, దీని అమలులో రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేసి అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు.అలాగే, ఈ పథకం అమలులో పారదర్శకత, వేగం, బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను కోరారు. కేంద్రం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు గరిష్ఠ ప్రయోజనం అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం, అభివృద్ధి, గ్రామీణ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తోందని, భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి పనిచేస్తుందని మాధవ్ స్పష్టం చేశారు.

కేజీహెచ్‌లో రోగులకు మెరుగైన సేవలందించేందుకు సమగ్ర చర్యలు అవసరం

జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని విభాగాల్లో పడకల కొరత కారణంగా ఇద్దరు రోగులు ఒకే బెడ్‌ను వినియోగించే పరిస్థితులు ఉన్నప్పటికీ, మరోవైపు కొన్ని విభాగాల్లో పడకలు ఖాళీగా కనిపించడం ఆశ్చర్యం కలిగించిందని ఎంపీ పేర్కొన్నారు. అత్యవసర విభాగాల్లో సౌకర్యాల విస్తరణ, ఎయిర్ కండిషనింగ్ సమస్యల పరిష్కారం, మరుగుదొడ్ల నిర్వహణ, స్ట్రెచ్చర్లు, పార్కింగ్ వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పేద రోగులకు ఆసుపత్రి వ్యవస్థలో ఎలా ముందుకు వెళ్లాలో సరైన సమాచారం, మార్గదర్శకత్వం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. ఉచితంగా ఇవ్వాల్సిన మందులు లేదా ఇతర సామగ్రి స్టాక్‌లో లేకపోవడంతో బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది సిబ్బంది లేదా అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ద్వారా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎంపీ తీవ్రంగా స్పందించారు. మృతదేహాల తరలింపు, పోస్టుమార్టం వంటి సేవల్లో డబ్బులు డిమాండ్ చేయడం సహించబోమని స్పష్టం చేశారు."ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే సేవలు పూర్తిగా ఉచితం. ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి" అని తెలిపారు...ప్రజలకు ఆసుపత్రిలో మంచి అనుభవం కల్పించడం కూడా వైద్య సేవల్లో భాగమే. అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థంగా వినియోగించాలి. ఎవరి పని వారు మాత్రమే చేయాలనే భావన కాకుండా, అవసరమైన చోట సిబ్బందిని పునర్విభజించి ప్రజా సేవలను మెరుగుపరచాలి" అని సూచించారు. అత్యుత్తమ సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడంతో పాటు, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంచి సంస్కృతి ఏర్పడుతుందని ఎంపీ శ్రీభరత్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ మాట్లాడుతూ రోగులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఆసుపత్రి పరిధిలో ఎనిమిది "మే ఐ హెల్ప్ యూ" డెస్కులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఓపీ విభాగం, ల్యాబ్ కేంద్రాలు, ఇతర ప్రధాన ప్రాంతాల్లో నర్సింగ్ విద్యార్థులు, భద్రతా సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందితో సహాయక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో పూర్తి స్థాయి సమాచార కేంద్రాల ఏర్పాటు దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. రోగుల ఫాలోఅప్ వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి సేవలు పొందిన రోగులకు రెగ్యులర్ ఫోన్ కాల్స్, మెసేజ్‌లు పంపిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే విధానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేజీహెచ్ జాతీయ స్థాయిలో మంచి ర్యాంక్ సాధించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇంకా మెరుగైన స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు."మన లక్ష్యం దేశంలో అత్యుత్తమ ప్రభుత్వ ఆసుపత్రులలో ఒకటిగా నిలవడం కావాలి" అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారం కోసం పలు చోట్ల కంప్లైంట్ బాక్సులు, టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే కొంతమంది అవుట్‌సోర్సింగ్ సిబ్బందిపై సస్పెన్షన్, టర్మినేషన్ చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆసుపత్రి ఉద్యోగులపై వచ్చిన ఫిర్యాదులపై కూడా విచారణలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సమావేశంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతమ్మరాజు సుధాకర్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి వివిధ విభాగాల అధిపతులు వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి..

పెండింగ్ ఉండటంపై సంబంధిత జోనల్ కమిషనర్ కు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. మనమిత్ర వాట్సాప్ లాగిన్లు ఎక్కువ అయ్యేలా చూడాలన్నారు. దానిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. స్వర్ణవార్డు, స్వర్ణ గ్రామాల ద్వారా సేవలను విస్తరించాలని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు. కౌశలం కార్యక్రమం ద్వారా సుమారు 90 వేల మందికి పరీక్షలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దిగువ స్థాయిలో కార్యక్రమాలపై పర్యవేక్షణ ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. సెన్సస్ ప్రక్రియతో పాటు చేయాల్సిన ఇతర కార్యకలాపాలను నిర్వహించాలని చెప్పారు. స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయాల నేమ్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైనా సచివాలయాలను తనిఖీ చేస్తే తనకు సమాచారం ఇచ్చి వెళ్లాలని కాన్ఫరెన్స్ లో భాగంగా కలెక్టర్ స్పష్టం చేశారు. స్వర్ణ గ్రామంస్వర్ణ వార్డుల ద్వారా అందే సేవలపై శిక్షణలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారికి సూచించారు.జిల్లా స్వర్ణగ్రామ స్వర్ణవార్డు అధికారి పూర్ణిమాదేవి, జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి, విశాఖపట్టణం డీడీవో ఉషారాణి, జడ్పీ సీఈవో నారాయణమూర్తి, వర్చ్యువల్ గా అన్ని జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రాజకీయాల చెరలో ఏయూ..!

నెట్టేశాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివిధ నియామకాలలో భారీ అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత కంటే రాజకీయ సిఫార్సులకు ప్రాధాన్యం ఇస్తున్నా రన్న విమర్శలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. కోట్ల రూపాయల టెండర్ల వ్యవహారాల్లో కూడా పారదర్శకత లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి."విద్యా ఆలయంగా ఉండాల్సిన యూనివర్సిటీ.. రాజకీయ కేంద్రంగా మారిపోయింది" అంటూ మాజీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిపాలన పూర్తిగా చేతులెత్తేసిందని, క్యాంపస్‌లో సమస్యలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇక విద్యా నాణ్యత క్షీణించడంతో ఆంధ్ర యూనివర్సిటీ డిగ్రీ విలువ కూడా తగ్గుతోందన్న చర్చ విద్యావర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. వరుస వివాదాలు, పరిపాలనా వైఫల్యాలు కొనసాగితే యూనివర్సిటీ ప్రతిష్ట పూర్తిగా నేలమట్టం అయ్యే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇది గోవా కాదు.. మన విశాఖ..!

మరింత సందడిగా మారుతోంది. సముద్ర అలలు, చల్లని గాలుల మధ్య పారా సైక్లింగ్ చేయడం ద్వారా సందర్శకులు సరికొత్త అనుభూతిని పొందుతున్నారు. యువతతో పాటు చిన్నారులు కూడా ఆసక్తిగా ఈ వినోదాన్ని వీక్షిస్తున్నారు.పర్యాటక రంగానికి కొత్త ఊపు..విశాఖను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇప్పటికే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, బీచ్ కారిడార్, క్రూయిజ్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్ వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఇప్పుడు పారా సైక్లింగ్ అందుబాటులోకి రావడంతో అడ్వెంచర్ టూరిజానికి మరింత ప్రాధాన్యం పెరిగింది. పర్యాటక శాఖ అధికారులు కూడా విశాఖ బీచ్‌లను కుటుంబ పర్యాటకంతో పాటు యువతకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడుతున్నారు. సముద్ర తీరంలో మరిన్ని వినోద కార్యక్రమాలు, అడ్వెంచర్ క్రీడలను తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.వ్యాపారులకు ఊరట..పారా సైక్లింగ్ కారణంగా బీచ్ ప్రాంతాల్లో సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరగడంతో చిన్న వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐస్‌క్రీమ్ స్టాళ్లు, ఫుడ్ పాయింట్లు, ఆట వస్తువుల విక్రేతలు, ఫోటోగ్రాఫర్లు మంచి వ్యాపారం జరుగుతోందని చెబుతున్నారు. వీకెండ్ రోజుల్లో బీచ్ రోడ్డంతా సందర్శకులతో కిక్కిరిసిపోతోంది.విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు మరింత గుర్తింపు..సహజసిద్ధమైన సముద్ర అందాలు, కొండలు, పర్యాటక ప్రదేశాలతో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన విశాఖపట్నం ఇప్పుడు అడ్వెంచర్ టూరిజం ద్వారా మరింత ఆకర్షణీయంగా మారుతోంది. పారా సైక్లింగ్ వంటి కార్యక్రమాలు యువతను ఆకట్టుకోవడంతో పాటు నగర బ్రాండ్ ఇమేజ్‌ను కూడా పెంచుతున్నాయని పర్యాటక రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పర్యాటక కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువస్తే విశాఖ దేశంలోనే ప్రముఖ బీచ్ టూరిజం కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని వారు చెబుతున్నారు.

సందర్శకుల కోసం ప్రజా ప్రొమెనేడ్‌ను ప్రారంభించిన పోర్ట్

పర్యాటకులు, మరియు క్రూయిజ్ ప్రయాణి కులకు ముఖ్య ఆకర్షణగా నిలవనుంది.కొత్తగా అభివృద్ధి చేసిన ప్రొమెనేడ్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య సౌకర్యాలు:.. సముద్రతీర వాకింగ్ ట్రాక్ ..నౌకలు, సముద్ర దృశ్యాలను వీక్షించేందుకు ప్రత్యేక వ్యూయింగ్ డెక్స్.. వినోద పార్క్ పచ్చదనంతో కూడిన ఉద్యానవనం .. చిన్నారుల ఆటస్థలం .. విశ్రాంతి వినోద కార్యక్రమాల కోసం పబ్లిక్ ప్లాజా .. కుటుంబ సభ్యుల కోసం ఫుడ్ కోర్ట్ .. సందర్శకుల సౌకర్యార్థం విశాల పార్కింగ్ స్థలంఈ ప్రాజెక్టు అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారు. పచ్చదనాన్ని పెంపొందించే ల్యాండ్‌స్కేపింగ్, పర్యావరణహిత నమూనాలు ఉపయోగించి ఈ ప్రదేశాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ప్రొమెనేడ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వర లోనే ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పోర్ట్ అధికారులు తెలిపారు.క్రూయిజ్ టెర్మినల్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన ఉన్న రహదారి ద్వారా ప్రజలు ప్రొమెనేడ్‌ను చేరుకోవచ్చని తెలిపారు. సందర్శకుల వాహనాల పార్కింగ్ కోసం తగిన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఘనంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



వద్దాది శ్రీనివాస రావు, కొయ్య సింహాద్రి, సిమ్మిటి అర్జున, గుదే శంకర్, పూడి సత్య రావు, బిలకుర్తి సత్యనారాయణ,గొల్లవిల్లి సత్యారావు, ఏదూరి కుమార్, చల్లా గణేష్, దొప్ప వాసు తదితరులు పాల్గొన్నారు.

79వ వార్డు...

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా అగనంపూడి ఏరియా హాస్పిటల్‌లో ఇన్‌పేషెంట్లకు పాలు, రొట్టె, బిస్కెట్లు పంపిణీ చేశారు. 79వ వార్డు మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సహకారంతో, 79వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం జగదీష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పల్లా శ్రీనివాసరావు నాయకత్వం అందరికీ ఆదర్శమని కొనియాడారు. పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కరణం సత్యారావు, కరణం పైడిరాజు,ఎర్ర కోటేశ్వరరావు, దాసరి రామారావు, శ్రీను, గల్లా రుద్ర, సింగిడి సింహాచలం, గల్లా రాజు , దంతులూరు సుబ్బరాజు, గల్లా సూర్యనారాయణ, గల్లా అనిత, బోయిన హరిబాబు, చలమూరు రామనాయుడు, పండూరు సత్య, పప్పల మూర్తి , దొడ్డి అచ్యుతరావు, బీజేపీ నాయకులు కోసూరి తాతారావు, ఉమ్మడి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో... గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని ఆధ్వర్యంలో కొండకర్ల గ్రామంలో ఉన్న ఇచ్చా ।దిబీతి ఫౌండేషన్ వారు అనాధాశ్రమలో ఉదయాన్నే పిల్లలకు బ్రేక్ఫాస్ట్ అల్పాహార విందు ఏర్పాటు చేసి తదినంతరం అనాధాశ్రమ పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్లవిల్లి వెంకట్రావు, అమ్మాజీ. వెంకటలక్ష్మీ సాయి లక్ష్మీ, మంగ, సంజీవి,ఫౌండేషన్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, స్థానిక నాయకులు భాస్కర్, చైతన్య, హర్ష తదితరులు పాల్గొన్నారు.

భాట్టం శ్రీరామ్మూర్తి శతజయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీమంత్రి,పార్లమెంట్ మాజీ సభ్యులు భాట్టం శ్రీరామమూర్తి శతజయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రముఖ రాజకీయ నాయకులు 40 ఏళ్ల పాటు వివిధ పదవులను చేపట్టిన భాట్టం శ్రీరామమూర్తి 1926 మే 12వ తేదీన విజయనగరం జిల్లా ధర్మవరం గ్రామంలో జన్మించారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర బ్రాహ్మణ మహాసభ మంగళవారం సాయంత్రం దాబా గార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భాట్టం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాక కేక్ కట్ చేసి శత జయంతి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.వచ్చే ఏడాది ఇదే తేదీ వరకు ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి బీచ్ రోడ్లో శ్రీరామమూర్తి విగ్రహం ఏర్పాటుకు నిర్వాహకులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, వుడా మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్. ఏ. రహమాన్ మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు కాపాడిన గొప్ప వ్యక్తి భాట్టం శ్రీరామమూర్తి అన్నారు. ఆయన పేరిట ఏడాది పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి ఈ తరానికి ఆయన గొప్పతనం తెలియజేస్తామన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా జాతీయ ట్రస్టీ, ఉత్సవ కమిటీ కో కన్వీనర్ చెరువు రామకోటయ్య మాట్లాడుతూ నుండి 1957 నుండి1988వరకూ శ్రీరామమూర్తి ఏదో ఒక పదవిలో ఉంటూ పేదలకు సేవ చేసారని చెప్పారు. నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ అన్ని కులాలను ఆదరిస్తూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమించారని చెప్పారు ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి కోడలు భారతి మనుమరాలి భర్త ప్రసాద్ రిటైర్డ్ జడ్జి సబ్బవరం సూర్యనారాయణ,డాక్టర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బస్ స్టాప్‌లో బస్సు ఆపాల్సిందే

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త

ప్రతి బస్టాప్‌లో బస్సులు తప్పకుండా ఆపాలని ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ప్రైవేటు బస్సు యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులు స్టేజిలో ఆపట్లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ప్రయాణికులతో దురుసుగా ఉన్న సిబ్బందికి డిపో మేనేజర్ల, అసిస్టెంట్ మేనేజర్లతో, అసిస్టెంట్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి స్టేజిలో కూడా బస్సులను నిలిపేలాగా ప్రతి ఒక్క కండక్టర్, డ్రైవర్లకు, సూపర్వైజర్లకు తప్పనిసరిగా సూచనలు ఇచ్చి అవి ఆపుతున్నారు లేదో సరైన పర్యవేక్షణ చేసి ఎటువంటి పరిస్థితుల్లోనూ కూడా బస్సులను స్టేజీల లో ఆపకుండా వెళ్లిపోయిన వారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా సిబ్బంది తోటి కూడా సమావేశపరిచి వారికి తగు లుసూచనలు ఇవ్వాలని ఎప్పటికప్పుడు బస్సు స్టేజిలో ఆపలేని వారిపై చర్యలు తీసుకోవాలని కూడా రీజనల్ మేనేజర్ విశాఖపట్నం బి అప్పలనాయుడు సూచించారు. అదేవిధంగా శక్తి పథకం తర్వాత ఆక్యుపెన్సీ రేషియో రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే అత్యధికంగా పెరిగిందని, అత్యధిక ఎర్నింగ్స్ పర్ కిలోమీటర్ ఉన్నదని, త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు కూడా రాబోతున్నాయని ప్రయాణికులకు వెసులుపాటి చేసేలాగా అన్ని చర్యలు తీసుకోవాలని రీజనల్ మేనేజర్ ఆదేశించారు.

స్థానిక ఎన్నికలపై జనసేన ప్రత్యేక దృష్టి

- ఎన్నికలే లక్ష్యంగా పార్టీ బలోపేతం
- వార్డుల పునర్విభజనపై నాయకులతో కీలక సమావేశం

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు, నియోజకవర్గాలు, వార్డుల పునర్విభజనపై కీలక సమావేశం జగదాంబ జంక్షన్ అంబికాబాగ్ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. వార్డుల డీలిమిటేషన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేస్తే వాటిని అధికారుల, కేంద్ర కార్యాలయ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కొత్త వార్డుల ఏర్పాటు రాజకీయాలకు అతీతంగా నాయకత్వాన్ని బలోపేతం చేసుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వార్డుల విభజనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. స్థానిక ఎన్నికలపై జనసేన పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అధ్యక్షుల సూచనల మేరకు అందరి అభిప్రాయాలు తీసుకోవడం మంచి పరిణామమని పేర్కొన్నారు. రిజర్వేషన్ ప్రక్రియలో సీట్ల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం ముగ్గురు కార్పొరేటర్లతో జనసేన ప్రయాణం ప్రారంభమైందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో భాగస్వాములమై ఉన్నందున కేటాయించిన ప్రతి సీటును గెలుచుకునేలా కృషి చేయాలని సూచించారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో వార్డులను తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు. వార్డుల పునర్విభజనపై మరోసారి పట్టణ ప్రణాళిక అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ సీట్లు కోరనున్నామని, ఇది 2029 ఎన్నికలకు పునాది వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్.కె. రెహమాన్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, ఎంఎస్ఎంఈ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్తలు అంగ దుర్గ ప్రశాంతి, పి.వి. శివ ప్రసాద్ రెడ్డి, పంచకర్ల సందీప్, పసుపులేటి ఉషాకిరణ్, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కందుల నాగరాజు కందుల నాగరాజు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ఆరిలోవ, మే 12, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు జన్మదినం సందర్భంగా 10వ వార్డు యువజన విభాగం అధ్యక్షుడు కంటుబోతు తులసీరాం ఆధ్వర్యంలో ఈ నెల 15, 16, 17, 18 తేదీలలో "వైఎస్సార్సీపీ మొల్లి అప్పారావు ప్రీమియర్ లీగ్" క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తూర్పు పరిశీలకు రాలు పేడాడ రమణి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు చేతుల మీదుగా క్రికెట్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీవీ రామచంద్రరావు, జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్, సునీల్, 10వ వార్డు పార్టీ అధ్యక్షుడు పతివాడ కనకరాజు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కాగితాల రవికిరణ్ రెడ్డి, పార్టీ నాయకులు కె. కన్నబాబు, దంతిన రామారావు, చొల్లంగి నాగేశ్వరరావు, మెట్ట సూర్యనారాయణ, మీసాల ప్రదీప్, రవీంద్ర చౌదరి, శశికుమార్, రౌతు సంతోష్, మాచర్ల రవి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లయ్యకు గంటా అభినందన

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త

కనకమహాలక్ష్మీ అమ్మవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. కనకమహాలక్ష్మీ దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడిగా నియమితులై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన తిమ్మాపురానికి చెందిన గరికిన ఎల్లయ్య (కింగ్)ను ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సన్మానించి అభినందించారు. పార్టీ కోసం పని చేసినవారికి గుర్తింపు ఉంటుందనడానికి ఎల్లయ్యకు సముచితమైన పదవి లభించడమే నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మత్స్యకార వర్గానికి కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. భీమిలి నియోజకవర్గంలోని వివిధ దేవస్థానాలకు త్వరలో ట్రస్టు బోర్డులు నియమించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పాసి త్రినాథ్, ఉప్పాడ రాము, వాసుపల్లి ఎల్లయ్య, సాంబ, అమర్ నాథ్, నర్సింగ్, వెంకట్ పాల్గొన్నారు.

తప్పించుకొని తిరిగే ముద్దాయిలు అరెస్టు

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

కోర్టుకి హాజరుకాకుండా తప్పించుకుంటూ తిరిగే నలుగురు ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు. మహిళా పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 633/21 , సెక్షన్ 498 ఐపిసి అండ్ సెక్షన్ 384 డిపి యాక్ట్ కేసులో నలుగురు ముద్దాయిలు కోర్టుకు అటెండ్ కాకుండా తప్పించుకొని తిరుగుతుండడం వలన కోర్టు అరెస్టు వారు ఇచ్చిన అరెస్టు వారెంటుతో మంగళవారం అనకాపల్లి, మునగపాక వెళ్లి నలుగురు ముద్దాయిలు ఏ 1 భర్త, బి.జగదీష్, 34 సంవత్సరాలు, ఏ 2 మామ, బి.నాగేశ్వరరావు, 60 సంవత్సరాలు, ఏ 3 అత్త, బి.చిట్టమ్మ, 53 సంవత్సరాలు, ఏ 4 మరిది, బి.ప్రసాద్, 32 సంవత్సరాలు అరెస్టు కాబడ్డారు.

కేంద్ర కారాగారంలో ఉచిత హెల్ప్ డెస్క్ సేవలు

ఆరిలోవ, మే 12, ప్రభాతవార్త



ములాఖత్ సె న్యాయ్తక్ ఖీ కార్యక్రమంలో భాగంగా జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ విశాఖపట్నం కేంద్ర కారాగారంలో ములాఖత్ (ఇంటర్వ్యూ) గది సమీపంలో ములాఖత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డిస్క్ ను సేవలలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ హెల్ప్ డిస్క్ ను మంగళవారం జైలు ఉప పర్యవేక్షణ అధికారి సూర్య కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ జైలుకు ఇంటర్వ్యూ నిమిత్తం వచ్చిన ఖైదీల కుటుంబ సభ్యులు, బంధువులకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సంబంధిత మార్గదర్శకత్వం అందించేలా ఈ హెల్ప్ డిస్క్ ఉపయోగపడుతుందని, ఈ హెల్ప్ డిస్క్ ద్వారా న్యాయ హక్కులు, బెయిల్ విధానాలు, పూర్తి ఉచిత న్యాయ సహాయం, కోర్టు కేసుల స్థితి, అవసరమైన పత్రాలు, అప్పీలు సంక్షేమ పథకాలు ఇతర న్యాయ సంబంధిత అంశాలపై అవగాహన కల్పించునున్నట్లు తెలిపారు. ఈ హెల్ప్ డిస్క్ ప్రతి పని దినములో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలు వరకు ములాఖత్ సమయాల్లో పనిచేయునని ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన సందర్శకులకు న్యాయ సహాయం అందించుటకు ఈ సదుపాయం ఉపయోగపడుతుందని, ఈ డస్క్‌లో పారా లీగల్ వాలంటీర్లు, జైలు విసిటింగ్ లాయర్లు, విధులు నిర్వహిస్తూ కేసులు స్థితి బెయిల్ విషయాలు సంక్షేమ పథకాలపై తక్షణ మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో జైలర్లు ఎం శ్రీనివాసరావు, పి కుశ కుమార్, అబ్దుల్ మునీర్ డి ఎల్ ఎస్ ఎస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం విద్యార్థికి రాష్ట్ర స్థాయి అవార్డు

ఆనందపురం, మే 12, ప్రభాతవార్త

బీసీ బాలుర వసతి గృహాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం సత్కరించింది. ఆనందపురం మండలంలో బీ.సీ బాలుర వసతి గృహాలలో చదువుతున్న వారిలో 500 పైబడి మార్కులను పదిమంది విద్యార్థులు సాధించారు. వారిలో జనపరెడ్డి వినోద్ అనే విద్యార్థి అత్యధికంగా 566 మార్కులు సాధించగా విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర మంత్రి ఎస్.సవిత, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ బీసీ వెల్ఫేర్ ఏ. మల్లికార్జున ప్రతిభా పురస్కారం అందజేశారు.

మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి మంత్రి సంధ్యారాణి

పాడేరు,మే12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రంలో బుధవారం పర్యటించనున్న మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంగళ వారం ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్ర, జిల్లా అధికా రులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా హెలిపాడ్ వద్దకు చేరుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిపాడ్ నుంచి కల్యాణ మండపం వరకు వెళ్లే మార్గాన్ని స్వయంగా పరిశీలించి భద్రతా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు.

జిసిసి చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్‌కు జరగనున్న వివాహ కల్యాణ మండపాన్ని సందర్శించిన మంత్రి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పాడేరు కాఫీ బోర్డు గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా పనుల ఏర్పాట్లు, పార్కింగ్, బార్కెట్ల ఏర్పాట్లు, డాక్టర్ అంశాలపై సమీక్షించారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి పర్యటన ఏర్పాట్ల కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, జిల్లా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అరకులోయలో ఘనంగా ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు జన్మదినోత్సవ వేడుకలు

అరకులోయ, మే 12, ప్రభాతవార్త

అరకులోయలో మంగళవారం ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అరకులోయలోని గద్యగుడ రవిబాబు ఫామ్ హౌస్‌లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా ముందుగా వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షధ్వనుల మధ్య ఎమ్మెల్సీ డాక్టర్ కుంబా రవిబాబు కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న అరకులోయ నియోజకవర్గంకు చెందిన వైసీపీ శ్రేణులు అభిమానులు ఎమ్మెల్సీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవిబాబు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య జన్మదినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నిరంతరం వారి అభిమానం తన పై ఇలానే ఉండాలని. ప్రజాసేవకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ప్రజల సమస్యలపై ముందుండి పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాంగి చిన్నారావు, శెట్టి అప్పాలు, బూర్జ సుందరరావు, గురు నాయుడు, అరకు లోయ టౌన్ ఎంపీటీసీ దురియా ఆనంద్, మాజీ ఎంపీటీసీ రాందాస్, విజయ్ కుమార్, కొండలరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, దేవగున్, రఘునాథ్, అప్పన్న, పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారు దర్శనానికి పోటెత్తిన భక్తులు

వైభవంగా అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

పాడేరు, మే 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోది కొండమ్మ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోదకొండమ్మ అమ్మవారి పుట్టిన రోజు సందర్భం గా అమ్మవారి దర్శనానికి మంగళవారం ఉదయం నుంచి భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చి మ్రొక్కులను తీర్చుకున్నారు. దీంతో అమ్మవారి ఆలయం భక్తులకుల కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూ లైన్ సాగింది. అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పుట్టినరోజు సందర్భంగా మాదిగ డబ్బులతో ఆలయం ప్రాంగణం హోరెత్తిపోయింది.

అంగరంగ వైభవంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ "అమ్మ" పుట్టిన రోజు వేడుకలు

పాడేరు,మే12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ "అమ్మ" వారి పుట్టినరోజు వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. అమ్మ వారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారిని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,శివరత్నం దంపతులు,ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, అరకు ఎమ్మెల్యే మత్యలింగం,జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దంపతులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి దేవి, మాజీ జిసిసి ఛైర్పర్సన్ డా.శోభా స్వాతి రాణి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు, అనంత కుమారి దంపతులు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ ఎత్తున అన్న సంతర్పణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆలయంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,శివరత్నం దంపతులు,ప్రధాన కార్యదర్శి కోటిబాబు, అనంత కుమారి, మాజీ మంత్రి మణికుమారి, కాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బయటకు తీసుకు వచ్చి గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి భక్తులతో భారీ పల్లకీ ఊరేగింపు ఆలయం నుంచి ప్రారంభించారు. అమ్మవారి ఊరేగింపు సందర్భంగా నెల వేదాలు,కోలాటాలు, శక్తి వేషాలు,గరగల నృత్యాలు,తీన్మార్ లాంగ్ మెన్స్ ఊరేగింపులో భక్తులను ఆకర్షించాయి.అమ్మవారి పల్లకీ ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు,పట్టణ ప్రము ఖులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పుట్టిన రోజు వేడుకలను విజయవంతం చేసారు.

నోయిడా కార్మికులు పోరాడండి - సిఐటియు అండగా ఉంటుంది

అరకులోయ,మే 12, ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్ ఢిల్లీ సరిహద్దుల్లో నోయిడా ప్రాంతంలో పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు వేతనాలు పెంచాలని, పని గంటలు తగ్గించాలని పెద్ద ఎత్తున కార్మికులు చేస్తున్న పోరాటాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అణిచివేస్తుందని, ప్రభుత్వం తీరుకు నిరసనగా సిఐటియు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపుమేరకు కార్మికులకు సంఘీభావంగా నిరసన కార్యక్రమాలకి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో అరకులోయ లో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడండి, సిఐటియు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మీతో ఉంటుందన్నారు. ఉత్తరప్రదేశ్ లో ఉన్న ప్రభుత్వం కార్మికుల్ని బానిసల్లాగా చూస్తుందని అన్నారు. నోయిడా ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు సుదూర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులని, ప్రస్తుతం గ్యాస్ సమస్య తీవ్రంగా ఉందని, ఇచ్చే కొద్దిపాటి జీతాలు తో బతకలేకపోతున్నామని, అదే విధంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచడానికి వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున సుమారు 40 వేల మంది కార్మికులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కంపినీ యజమానులకు తొత్తుగా ఉంటూ 200 మంది కార్మికుల్ని అరెస్టు చేశారని, దీనిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తక్షణమే ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసి 12 గంటలు పని దినాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన 200 మంది కార్మికుల్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటూ పోరాడుతుందని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వలనే కార్మికులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాలు ఎన్నికలు ముగిసిన వెంటనే లేబర్ కోడ్స్ నోట్ ఫైల్ రూల్ అమలు చేయమని సంతకం చేసిందని అన్నారు. దేశ వ్యాప్తంగా సిఐటియు దీన్ని వ్యతిరేకిస్తూ రూల్స్ కాపీలను దగ్ధం చేసి వేలాది కార్మికులు నిరసన వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎస్ బి పోతురాజు, జిల్లా ఉపాధ్యక్షులు భగత్ రామ్, మోసియా, అంగన్వాడి, ఆశ, బిల్డింగ్ వర్కర్స్, మిడ్డిమీల్స్, వీఆర్ఏ, హాస్టల్ వర్కర్స్, ఐటిడిఏ వర్కర్స్, ఐకెపి వివో ఏ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మంచు మేఘమా... పాల సముద్రమా..?

గూడెం కొత్తవీధి మే 12, ప్రభాతవార్త

అల్లూరి మన్యంలో మండు వేసవిలోనూ మంచు అందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కాలాలతో సంబంధం లేకుండా ఇక్కడ మంచు అందాలు అబ్బురపరుస్తాయి. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నా ఉదయం వేళ మంచు కురుస్తోంది. మంచుతోపాటు శ్వేత వర్ణంలో తెలియాడే మేఘాలు ప్రకృతి ప్రేమికులను మైమరిపిస్తున్నాయి. ఇలా అల్లూరి జిల్లా గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచాయతీ అరగడపల్లి గ్రామంలో మంగళవారం సూర్యోదయ వేళ పచ్చని కొండల మధ్య పాల నురగల్లా మేఘాలు తెలియాడుతుంటే మంచు సముద్రంలా ఆకట్టుకుంటోంది. ఈ మంచు మేఘాలు రారమ్మని పకృతి ప్రేమికులను స్వాగతిస్తున్నాయి.

కన్నుల పండగగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుక

అరకు రూరల్ , మే 12, ప్రభాతవార్త

అరకలోయ పెట్రోల్ బంకు ఎదురుగా వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుక ఆలయకమిటీ నాయకులు కాపు గంటి కృష్ణారావు, కలియా సాహు ఆధ్వర్యంలో కన్నుల పండగగా జరిగింది. స్వామి జయంతి సందర్భంగా ఆలయంలో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దేవాలయం కు వచ్చే భక్తుల గోత్రనామాలతో నిత్యపూజలు జరగాయి. అలాగే ఉదయం 9గం.కు స్వామివారికి హోమం కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు లక్ష నామ సింధూర పూజ, 1000 తమలపాకుల పూజ భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు ఎం.వి సత్యనారాయణ శర్మ మంత్రార్చనల మధ్య దైవంగా జరిగాయి. శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు దంపతులు ప్రముఖులు

పాడేరు,మే12,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డా.నరసింగరావు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన మాజీ మంత్రి అమర్ నాథ్,జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సుభద్ర, మాజీ ఎమ్మెల్యేలకు ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ విశ్వేశ్వర రాజు,మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్వాగతం పలికి అమ్మవారిని దర్శనం చేయించారు.

గ్యాస్ బండ కొరకు తప్పని తిప్పలు

గూడెం కొత్తవీధి మే 12, ప్రభాతవార్త

వంట గ్యాస్ కోసం గూడెం కొత్తవీధి మండల వినియోగదారులు అవస్థలకు గురవుతున్నారు.. సకాలంలో గ్యాస్ సిలిండర్లు రాకపోవడంతో ఒక్కసారిగే వచ్చే బండల బారులు తీరుతున్నారు. జికె వీధి మండలంలో వంట గ్యాస్ వినియోగదారులకు సిలిండర్ సరఫరా చేసేలా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా హెచ్పి సంస్థ సేవలు అందిస్తోంది. అయితే గత రెండు నెలలుగా వంట గ్యాస్ కొరత తీవ్రం కావడంతో సకాలంలో గ్యాస్ సరఫరా చేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాస్తవానికి ఎప్పటికప్పుడు నిర్వాహకులు సిలిండర్లు గోధుమ కు రప్పించాల్సి ఉన్నా నెలకోసారి, రెండు నెలలకు ఒకసారి గ్యాస్ సిలిండర్ లు రప్పించడంతో వాటికోసం వినియోగదారులు ఎగబడుతున్నారు. గత 20 రోజుల కిందట 320 బండలు నిర్వాహకులు తీసుకురాగా రెండు రోజుల్లోనే అవి అమ్ముడుపోయాయి. వెంటనే సిలిండర్లు రప్పించాల్సి ఉన్నా నిర్వాహకులు జాప్యం కారణంగా ఆలస్యం అవుతోంది. ఇరవై రోజుల తర్వాత మంగళవారం 300 సిలిండర్లు రావడంతో వాటిని విడిపించుకునేందుకు గోదాము వద్ద వినియోగదారులు ఎగబడ్డారు. మధ్యాహ్నం నుంచి గంటల తరబడి బారులు తీరారు.

ఊరేగింపులో ఆకట్టుకున్న నెల నృత్యాలు

పాడేరు,మే12,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా ఉత్సవ విగ్రహం పల్లకీ ఊరేగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన నెలవేషాలు, మాదిగ డప్పుల ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

గురువు పైనే నెపం.. మరేమైంది 'విద్యార్థి' అభ్యాసం..?

పదో తరగతి తాజా పరీక్ష ఫలితాలపై ఆసక్తికర చర్చ

కొయ్యూరు మే 12 ప్రభాతవార్త

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అల్లూరి జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో ఆశించిన ఉత్తీర్ణతస్థాయి రాపోవడంతో అటు అధికారఘనం, ఇటు విద్యార్థి తల్లిదండ్రులతోపాటు సమాజంలోని పలువురు పెద్దలు అంతా కలిసి ఉపాధ్యాయుల బోధనా తీరుపైనే నెపం నెట్టడం ఒక చర్చనీయాంశమైంది. ఉపాధ్యాయులపైనే నెపం అంతా నెట్టితే మరి విద్యార్థుల అభ్యాస తీరు ఏమైందంటూ? మరి కొంతమంది విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. విలువిద్య గురువు ద్రోణాచార్యులకు వందమంది కౌరవులతో పాటు, ఐదుగురు పాండవులు, అలాగే మరికొంతమంది శిష్యులు ఉండగా వారందరిలో ఒక్క అర్జునుడు మాత్రమే విలువిద్యలో ఉన్నతశ్రేణికి చేరుకోవడం తెలిసిందే. మిగతా వారంతా విలువిద్యలో బాగా వెనకబడిపోయారు. మరి వీరందరికీ గురువు ద్రోణాచార్యులే కదా? మరి ఇందులో అర్జునుడు మాత్రమే ఉత్తమ ఫలితం సాధించి, మిగతావారు వెనకబడిపోవడానికి కారణం గురువు ద్రోణాచార్యుడు కాదు కదా? వారికి విలువిద్య పట్ల ఏకాగ్రత లేకపోవడమేనని విశ్లేషిస్తున్నారు. అలాగే తాజా పదో తరగతి పరీక్ష ఫలితాలలో కొంతమంది విద్యార్థులు ఏకాగ్రతతో విద్యాభ్యాసం సాగించకపోవడమే అసలు కారణమని ఎక్కువ శాతం మంది విశ్లేషకులు భావిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పదో తరగతి ఉన్న 109 పాఠశాలల నుండి మొత్తం విద్యార్థులు 5100 మంది పరీక్షకు హాజరుకాగా, 2134 మంది (బాలురు1434 బాలికలు760) ఉత్తీర్ణత సాధించారు. వారిలో 866 మంది ఫస్ట్ క్లాసులో, 803 మంది సెకండ్ క్లాసులో, 525 మంది థర్డ్ క్లాసులో ఉత్తీర్ణత పొందారు. 100శాతం సాధించిన పాఠశాల ముంచింగి పుట్టు మండలం పనసపుట్టు పాఠశాలకాగా అనంతగిరి మండలం లుంగపర్తి పాఠశాలకు జీరో శాతం ఫలితం వచ్చింది. మొత్తం జిల్లాలో శాతం 43 శాతం ఉత్తీర్ణత వచ్చింది. జిల్లాలో 71 పాఠశాలల్లో 50 కన్నా తక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారు.రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులలో దిగుమోదాపుట్ పాఠశాలకు చెందిన ఉబ్బెటి దీపిక అనే విద్యార్థి 583 మార్కులు సాధించిన విషయం తెలిసిందే. ఈ విద్యార్థిని రాష్ట్రంలో గిరిజనుల్లో రెండో స్థానం సాధించింది. ఇలా అభ్యాసం పట్ల ఏకాగ్రత, గురువు బోధనా తీరు పట్ల శ్రద్ధ ఉన్న విద్యార్థులు మాత్రమే పరీక్షలలో ఉత్తీర్ణత పొందారు. గురువుల పట్ల గౌరవం, పాఠ్యాంశాలపై పట్టు లేని విద్యార్థులు కౌరవులు మాదిరిగానే పరీక్షలలో విఫలమయ్యారు. మరి దీనికి గురువుది ఒక్కరిదే బాధ్యత? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. కాబట్టి విద్యార్థులు కూడా పరీక్షలలో ఉత్తీర్ణత పొందాలని పట్టుదల కలిగి ఉండడం, వారికి తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవ్వడమే ముఖ్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా తాజా పరీక్ష ఫలితాలు ఇటు గురువులకు, విద్యార్థులకు, అటు తల్లిదండ్రులకు ఒక దిశ నిర్దేశం లాంటివని పలువురు భావిస్తున్నారు.

వెలగలపాలెంలో కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్

కొయ్యూరు, మే 12, ప్రభాతవార్త



కిశోరి వికాసం 2026 వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాలులో భాగంగా కొయ్యూరు ఐసిడి యస్ ప్రాజెక్టు సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని శరభన్నపాలెం సెక్టార్ వెలగలపాలెం అంగన్వాడీకేంద్రంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం, పాఠశాల, సమాజంలో పిల్లలు ఎదుర్కొనే సాముహిక అవసరాలు, సవాళ్లు అర్థం చేసుకోవడం గూర్చి అవగాహన కల్పించారు. ముఖ్యంగా 11 నుండి 18 ఏళ్ల మధ్య వయస్సు గల బాల,బాలికలలో శారీరక మార్పులు, ఆరోగ్యం, చట్టపరమైన హక్కులు, భద్రతపై అవగాహన కల్పించారు. బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, వారి హక్కుల పట్ల అవగాహన కల్పించడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, రక్తహీనత నివారణ, పోషకాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, వాటి వల్ల కలిగే నష్టాలు గూర్చి సిడిపిఓ దేవమణి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, బిపిసి సోమశేఖర్, హెల్త్ అసిస్టెంట్, ఎయన్ యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగినా మాధవధార అభయ ఆంజనేయ స్వామి ఆలయం

మాధవధార, మే 12, ప్రభాతవార్త

మాధవధారలో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త,మాజీ వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి ఆధ్వర్యంలో మంగళ వారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేకువ జాము నుంచి ఆలయ అర్చకులు రవి శర్మ ఆధ్వర్యంలో అఖండ దీపారాధన, గణపతిపూజ, పుణ్యాహవాచనము, నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక, యోగినీ మండపారాధనలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సనపల చంద్రమౌళి,వాణి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం విశేషసుగంధద్రవ్య, పంచామృత అభిషేకము, అలంకరణ, అష్టోత్తరశత నామ సింధూర అర్చన, అనంతరం మూలమంత్రహట్నమము, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ పూజలలో విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కె కె రాజు, విశాఖ జిల్లా వైసీపీ మహిళ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి,51వ వార్డు మాజీ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ,విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ మహిళ విభాగం అధ్యక్షురాలు పప్పల సునీత,బీజేపీ జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బగాది శ్యామల పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి ఆలయ ఆవరణలో చంద్రమౌళి కుమార్తె లాస్య ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ముఖ్య అతిధులు చేతులు మీదుగా ప్రారంభించారు.సుమారు మూడు వేల మంది భక్తులు ఈ అన్నసమారాధనలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం నుంచి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అలరించాయి.అనంతరం ఏర్పాటు చేసి స్వామి వారి తిరువీధి,భజన,విశేష హారతిలో స్థానికులు పాల్గొని తరించారు. ఆలయ ధర్మకర్త,మాజీ వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి మాట్లాడుతూ మాధవధార గ్రామంలో ప్రతి ఏడాది అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఏడాది పాటు ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,పవన సుతుడిని కొలవడం వల్ల సకల కష్టాలు తొలగిపోయి, మనశ్శాంతి లభిస్తుందన్నారు.భక్తుల రద్దీ దృశ్యా క్యూ లైన్లు, వేసవి దృశ్యా పందిర్లు, మంచి నీరు ఏర్పాటు చేశారు.ఆలయ ఆవరణ అంత విద్యుత్ కాంతులతో, వివిధ రకాల పూలతో విశేష అలంకరణ చేశారు.

కుంచమాంబ అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నేత కేఎన్ఆర్

గాజువాక, మే 12, ప్రభాతవార్త

పాతగాజువాక గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. గాజువాక నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కేఎన్ఆర్ మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గూటూరు శంకరరావు, ఒమ్మి రంగనాయకులు, నాగరాజు, నాయుడు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

వాడవాడలా భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

గాజువాక, మే 12, ప్రభాతవార్త

నియోజకవర్గవ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా 70వ వార్డు ఎల్.వి నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడు అపార భక్తి, అచంచల ధైర్యానికి నిదర్శనమని, ఆయన జీవితం నుంచి ప్రజలు సేవ, సహనం వంటి సద్గుణాలను అభ్యసించాలని పిలుపునిచ్చారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాటా శ్రీనివాస్, గూటూరు శంకరరావు, ఒమ్మి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కణితిలో ఘనంగా హనుమాన్ జయంతి

గాజువాక,మే 12,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు కణితి కళింగ వీధిలోని శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పాలాభిషేకం, సింధూర అభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా 30 వేల తమలపాకులతో చేసిన ఆకుపూజ, గారెల దండల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అనంతరం బి.కె. ఇండస్ట్రీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ చలివేంద్రం నెల రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు బొద్ద గోవింద్ ,దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

గాజువాక, మే 12,ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను శ్రీనగర్, అఫీషియల్ కాలనీల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ బోర్డు మెంబర్ సాలపు రామారావు ఆధ్వర్యంలో డిజైర్ సొసైటీ చిన్నారులకు అన్నదానం చేసి, వారి మధ్య కేక్ కట్ చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కన్నారావు, రాపోలు శ్రీనివాసరావు, దొడ్డి సత్యారావు తదితర నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సులు సేవా స్ఫూర్తి ప్రధాతలు

విశాఖపట్నం మే 12 ప్రభాతవార్త

నర్సులు అంటే రోగులకు కేవలం ఇంజెక్షన్లు ఇచ్చే వ్యక్తులు కారని ధైర్యం చెప్పి సేవా సపర్యలు చేసే మాతృ మూర్తులు అని స్థానిక ఎంపీ భరత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్‌లు కొనియాడారు. అంతర్జాతీయ నర్సెస్ దినోత్సవ సందర్భంగా ఏపీ ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో జరిగిన నర్సస్ దినోత్సవ వేడుకలను వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజారోగ్య పరిరక్షణలో నర్సలు కీలక పాత్ర పోషిస్తున్నారని రోగుల సేవలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ వైద్య రంగానికి వెన్నుముకలా నిలుస్తున్నారని అన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తమ ప్రణాలను పణంగా పెట్టి సేవలాందించిన నర్సుల త్యాగాలను సమాజం ఎప్పటికి మర్చిపోదని కొనియాడారు. ఈసందర్భంగా నర్సులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి సేవా స్ఫూర్తి అందరికి ఆదర్శమని ఎంపీ ఎమ్మెల్యే లు వారిని అభినందించారు. నర్సింగ్ దినోత్సవ సందర్భంగా రోగులకు ఉత్తమ సేవలందించిన పలువురు నర్సులను సత్కరించి వారికి ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ.రెహామాన్ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ చంద్ర శేఖర్ నాయుడు డాక్టర్ వాసవి లత ఆంధ్రా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సంధ్యా దేవి నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు భవాని కార్యదర్శి వరలక్ష్మి వైద్యులు ఆసుపత్రి సిబ్బంది అధిక సంఖ్య లో నర్సింగ్ వైద్యర్థినులు పాల్గొన్నారు.

పద్మనాభం, రెడ్డిపల్లి గ్రామాలలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



పద్మనాభం, మే 12, ప్రభాతవార్త

మండలంలో పద్మనాభం, రెడ్డిపల్లి గ్రామాలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యం లో మంగళవారం హనుమాన్ జయం తి వేడుకలను భక్తులు అంత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువ జాము నుండి అర్చకులు ముద్దు రామశర్మ పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు, తమల పాకులు, నిమ్మకాయలు, పూలమాలలతో అలంకరించారు.అనంతరం భక్తులు పూజలు చేసారు. అనంతరం ఈ రెండు గ్రామాలలో భక్తుల సహకారంతో బారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు గాడు అప్పలరాజు, తాలాడ పద్మనాభం, నర్సింహనాయుడు, కె.సత్యనారాయణ, బి సత్యనారాయణ, జంగాల నర్సింహమూర్తి,నమ్మి వెంకటరావు, మొకర ఆదినారాయణ కుమారులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా హనుమజ్జయంతి....

ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రగడ నాగేశ్వరరావు...

ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని మండలంలో బుధవారం హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయస్వామి నామ స్మరణతో ఆలయ పరిసరాలను మారుమ్రోగించారు. పలు చోట్ల భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వ హించారు. అనేకమంది భక్తులు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల ఆంజనేయస్వామి దేవాలయం, సన్యాసమ్మ చెరువు వద్ద గల తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మవరంలో వేంచేసి ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్.టీ.సి. కాంప్ల తులసి నగర్‌లో పంచముఖ ఆంజనేయస్వామి, కొత్తపాలెం అభయ ఆంజనేయస్వామి, సోమలింగ పాలెం, తేరువుపల్లి మండలంలో పలుచోట్ల హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. నాగేశ్వరరావు

ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త

పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి పట్టణ అధ్యక్షులు గొర్ల శివన్నారాయణ మూర్తి అధ్యక్షతన పట్టణ తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 27,28,29 తేదీలలో నెల్లూరు జిల్లాలో జరుగు మహానాడు ను పట్టణ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పరిశ్రమలను తీసుకువస్తుంటే, వైసీపీ నాయకులు కొంతమంది వ్యక్తులు రాష్ట్రాన్ని ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్ని స్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా నిరంతరం కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి మున్సిపాలిటీలో విజయమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని తెలిపారు. పట్టణ పట్టణ సమావేశంలో ముఖ్యమైన తీర్మాలను చేసిన కేంద్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ పటిష్టత విస్తరణ విషయంలో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని తెలిపారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూనే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జిలు బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, మాజీ కౌన్సిలర్ మజి రామకృష్ణ,ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, తెలుగు అధ్యక్షులు నమ్మి రమణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు, వార్డు అధ్యక్షులు కరెడ్ల మల్లికార్జునరావు, దుప్పట్ల శంకర్, శ్రీమంతుల శ్రీనివాసరావు, బొద్దపు నాగేశ్వరరావు, బీసెట్టి చిన్నారావు, యల్లపు శ్రీను పాల్గొన్నారు.

తులసి మజ్జిగ చలివేంద్రం కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త

పట్టణంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన తులసి మజ్జిగ చలివేంద్రం కార్యక్రమంలో మంగళ వారం పట్టణా నికి చెందిన యాదవ సంఘం నాయ కులు పాల్గొన్నారు. సందర్భంగా నాయకులు మాట్లా డుతూ ఎండాకాలంలో ఎంతోమందికి దాహార్తిని తీరుస్తున్న ఈ మధ్యన చలివేంద్రాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, బిజెపి జాతీయ నాయకులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లా రామా కుమారి, యాదవ సంఘం నాయకులు డి.దేవుళ్ళు, అచ్చిబాబు, బియ్యపు సత్తిబాబు, పల్లా కొండలరావు, వియ్యపు గోపి, జి సన్నీ బాబు, నీలాద్రి, వియ్యపు శ్రీను, పి శేషు పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

సేనాపతి తులసీరామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో శ్రీ పరి దేశమ్మ అమ్మవారి జాతర మహోత్సవం టిడిపి వార్డు అధ్యక్షులు సేనాపతి తులసీరామ్ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పరదేశమ్మవారి ని తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రగడ నాగేశ్వరరావుకు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో పిఎసిఎస్ చైర్మన్ గోపి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్,తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాస రావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ దంట్ల వెంకటస్వామి, నమ్మి రమణ, సేనాపతి రాజా మహేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

కిషోర్ బాల బాలికల సాధికార మనందరి బాధ్యత

ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త

మండలంలోని పేట బయ్యావరం గ్రామంలో అంగన్వాడీలకు జరుగుతున్న వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ సెంటర్ లో నా అవసరాలు సవాళ్ళు అర్థం చేసుకొనే అంశంపై ఐసీడిఎస్ సూపర్వైజర్ జి.అపరంజి మాట్లాడుతూ గ్రామంలోను పాఠశాలలోను పిల్లలు ఎదురుకొంటున్న సామాజిక వ్యక్తిగత సవాళ్లపై విద్యార్థులకు అవగహన కల్పించాలని అని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యము గా ఉండేలా పౌషికాహారాము అందించేలా తల్లితండ్రులుకు తెలియ చెప్పే బాధ్యత ప్రతి అంగన్వాడీ కార్యకర్త తీసుకోవాలిని తెలిపారు. ఏయన్ఎం షైక్ దేవి సాధారణంగా కిషోర్ బాలికలో వచ్చే రక్త హినత గురించి మాట్లాడుతూ రక్త పుష్టిని ఇచ్చే ఐరన్ సహిత ఆహారం ఆకుకూరలు, పాలు, నట్స్ అధికంగా తీసుకోవాలని, రక్తపరీక్షలు చేయించు కోవాలని హేమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్నాయడల ఫోలిక్ యాసిడ్, ఐరన్ మాత్రలు ఆశా కార్యకర్తలు ద్వారా తీసుకోవాలని అన్నారు. ఈ:కార్యక్రమంలో సెక్టార్ లోని అంగన్వాడీ కార్యకర్తలు భార్గవి,వెణమ్మ,లక్ష్మి, నూకాలమ్మ,ఆశ కార్యకర్తలు బేబిరణి, గోపమ్మ, తల్లితండ్రులు పాల్గొన్నారు.

రైతుల భూములు ఆక్రమించి ఫెన్సింగ్

రీ సర్వేలో అసలు భూములు నమోదు చేయాలని వినతి

అచ్చుతాపురం మే 12 ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం దొప్పర్ల గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ గ్రామంలో రైతుల భూముల వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. సర్వే నెంబర్–32లో ఉన్న 10.32 సెంట్ల భూమిలో బార్క్ రహదారి నిర్మాణం కోసం ఏపీఐఐసీ అధికారులు 2.77 సెంట్ల భూమిని భూసేకరణ చేసి, ఎకరానికి రూ.5.50 లక్షల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించారు. అయితే అనంతరం బార్క్ రోడ్డుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసే సమయంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా అదనంగా 0.16.5 సెంట్ల భూమిని ఆక్రమించి ఫెన్సింగ్ వేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా దొప్పర్ల గ్రామంలోని సర్వే నెంబర్లు 97, 168లలో కూడా రైతుల భూములను ఆక్రమించి ఏపీఐఐసీ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని బాధిత రైతులు పేర్కొన్నారు. గత రెండేళ్లుగా రైతులు సమిష్టిగా అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఏపీఐఐసీ కార్యాలయం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ) కార్యాలయం, బార్క్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు తమ భూములను తిరిగి స్వాధీనం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న రీ సర్వేలో తమ అసలు భూములను రైతుల పేర్లతోనే నమోదు చేసి, పట్టాదార్ పాస్ పుస్తకాలలో నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇరువాడ సచివాలయ రీ సర్వేయర్ గణేష్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దొప్పర్ల గ్రామపంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొల్లి వరహాలరావు, రైతులు కొల్లి సూర్యనాగేశ్వరరావు, కొరుపోలు బాబురావు, కొరుపోలు అప్పారావు, కొల్లి కొరుపోలు రామారావు, కొరుపోలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భారీ గంజాయి రవాణా ముఠా గుట్టురట్టు

97 లక్షల విలువైన గంజాయి స్వాధీనం -ముగ్గురు వ్యక్తుల అరెస్టు

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. బుచ్చయ్య పేట పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భారీగా గంజాయిని తరలిస్తున్న ముఠాను పట్టుకున్న వివరాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 11న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఈగిల్ టీమ్, స్పెషల్ బ్రాంచ్ బుచ్చయ్యపేట పోలీసులు బంగారుమెట్ట– అనకాపల్లి రోడ్డులోని గొన్నవానిపాలెం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో అనకాపల్లి వైపు వేగంగా వస్తున్న ఒక స్కూటీ మారుతి సియాజ్ కారును అడ్డగించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసు కున్నారు. ఈ కేసులో చీడికాడ మండలం బైలపూడి గ్రామానికి చెందిన గుమ్మాల పేరునాయుడు, గొల్లవెల్లి గణేష్, పెదబయలు మండలం గజ్జేడు గ్రామానికి చెందిన మండిపల్లి సత్తిబాబులను అరెస్టు చేసి 97 లక్షల విలువైన 194 కేజీల గంజాయి, ఒక మారుతి సియాజ్ కారు, ఒక స్కూటీ 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంగా గంజాయి నియంత్రణలో పురోగతి సాధించామన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణపై కీలక గణాంకాలను వివరిస్తూ ఈ ఏడాది ఇప్పటివరకు 46 కేసులు నమోదు చేసి, మొత్తం 1,177 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. 7.14 లీటర్ల హాషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు గంజాయి కంటే హాషీష్ ఆయిల్ రవాణా సులభమని భావించి అటువైపు మళ్లుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ దిశగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా పోలీసులు గంజాయి మరియు డ్రగ్స్ పట్ల 'జీరో టాలరెన్స్' పాలసీని అనుసరిస్తున్నారని ఎస్పీ స్పష్టం చేశారు. మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి వినియోగిస్తున్నా లేదా విక్రయిస్తున్నా వెంటనే 112 లేదా 1972 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కొత్తకోట సిఐ జి.కోటేశ్వరరావు, కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్, బుచ్చయ్యపేట ఎస్సై ఏ.శ్రీనివాసరావు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలు నగదు రిర్డులను అందజేశారు.

వాడవాడలా ఘనంగా ఆంజనేయస్వామి జయంతి

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త

వాడవాడలా ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయ కమిటీ, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ, శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శతకం పట్టు వద్ద వెలిసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆల యం వద్ద శ్రీ రామదూత జై జై ఏకాహం, ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు, తమలపాకులు సింధూరంతో అర్చన, స్వామివారి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధనను కమిటీ సభ్యులు ప్రారంభించారు. మహిళలు కోలాటములు, మహా నక్షత్ర హారతి జరిగాయి. భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న సమారాధనలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఎస్ రాయవరం,మే 12, ప్రభాతవార్త

మండలంలో ఎస్.రాయవరం, ధర్మవరం అగ్రహారం, ఉప్పరపల్లి, సైతారు పేట, పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా మంగళవారం జరిగాయి. మండల కేంద్ర మైనఎస్ రాయవరం ప్రధాన కూడలిలో వేంచేసి ఉన్నటువంటి అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు ఆలయమునకు చేరుకొని సింధూరం, తమలపాకుల తో అర్చనలు, ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదంగా స్వీకరించారు. సాయంత్రం భజన బృందాలచే భక్తి గీతాలతో, హనుమాన్, రామ నామాలతో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కోజు ఆది మూర్తి, కొణతాల శ్రీనివాసరావు, కామిశెట్టి ప్రకాష్ రావు, బద్ది రవి,నాగు,బుజ్జి, అప్పల నరస,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నోయిడా కార్మికులపై నిర్బంధం ఆపాలి

కార్మిక హక్కుల కోసం అచ్చుతాపురంలో సీఐటీయూ నిరసన -8 గంటల పనిదినం, రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి

అచ్చుతాపురం, మే 12 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అచ్చుతా పురంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వ హించారు. జాతీయ కార్మికుల కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో నోయిడా ప్రాంత కార్మికులపై ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధ చర్యలను వెంటనే నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.రాము మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్, హర్యానా ప్రాంతాల్లో గత రెండు నెలలుగా కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఆందోళనలు కొనసాగిస్తు న్నారని తెలిపారు. ముఖ్యంగా దేశ రాజధాని పరిసర ప్రాంతాల్లో ఈ నిరసనలు ఎక్కువగా కేంద్రీకృతమ య్యాయని పేర్కొన్నారు. నిరసనల్లో పాల్గొంటున్న వారిలో అధిక సంఖ్యలో కాంట్రాక్ట్, వలస, అసంఘటిత రంగ కార్మికులే ఉన్నారని, వారిలో ఎక్కువ మంది యువకులు, ఇటీవల ఉద్యోగాల్లో చేరినవారేనని చెప్పారు. సోషల్ మీడియా వంటి ఆధునిక సమాచార వేదికలను వినియోగించుకుని కార్మికులు తమ సమస్యలను దేశ దృష్టికి తీసుకెళ్తున్నారని వివరించారు. చాలా ప్రాంతాల్లో యూనియన్ నాయకత్వం లేకుండానే కార్మికులు స్వచ్ఛందంగా నిరసనలకు దిగారని, అయితే ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ ఉద్యమాలను అణచి వేయడానికి పోలీసు బలగాలను వినియోగిం చిందని ఆరోపించారు. వందలాది మంది కార్మికులను అరెస్టు చేసి, పలువురిని ఇప్పటికీ జైళ్లలో ఉంచడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న వ్యతిరేకతతో ప్రభుత్వం కనీస వేతనాలను స్వల్పంగా పెంచినప్పటికీ, అది కార్మికుల జీవన వ్యయాలకు సరిపోదని విమర్శించారు. నెలకు కనీసం రూ.26 వేల వేతనం అమలు చేయాలని, 8 గంటల పనిదినాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై నమోదు చేసిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరిం చుకుని, వారి సమస్యలను శాంతిభద్రతల అంశంగా కాకుండా కార్మిక సమస్యలుగా పరిగణించాలని ప్రభుత్వాన్ని కోరారు. పంచదారల వెంకట్రావు, సన్యాసిరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై అధికారుల బహిరంగ సమావేశం

యలమంచిలి, మే 12 ప్రభాతవార్త

గ్రామీణ అభివృద్ధి పారదర్శక పాలనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని అధికారులు పేర్కొన్నారు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై ప్రజలకు పూర్తి సమాచారం అందించే ఉద్దేశంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికార బహిరంగ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమం డ్రామా పిడి పీ. నిర్మల అధ్యక్షతన జరిగింది, మండలంలోని 30 గ్రామాలకు చెందిన డిఆర్పీలు తమ గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సమర్పించారు, నివేదికల ప్రకారం మొత్తం 676 పనులు పూర్తి చేయగా కూలీలకు వేతనాల రూపంలో రూ 13 కోట్ల 45 లక్షలు, మెటీరియల్ వ్యయంగా రూ 2 కోట్ల 30 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు, మొత్తంగా 15 కోట్ల 76 లక్షల వ్యయం జరిగినట్లు అధికారులు తెలిపారు, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి తో పాటు గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు, ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ విచారణ ద్వారా పనుల్లో పారదర్శకత నాణ్యత మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి బి. వేణుగోపాల్, ఏపీడి మణికుమార్, ఎంపీడీవో ఎన్. జయ ఏపీవో శ్రీనివాస్, జెడ్ పి టి సి దూళి. నాగరాజు, వి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధి విషయంలో అందరూ భాగస్వాములు కావాలి: కొప్పిశెట్టి

నక్కపల్లి,ప్రభాతవార్త



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి అభివృద్ధి విషయంలో కలిసికట్టుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పిశెట్టివెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హోం మంత్రి ఆదేశాల మేరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఆస్పత్రి సమావేశ మందిరంలో నిర్వహించారు. సూపరెంటెంట్ డాక్టర్ సునీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆస్పత్రి అభివృద్ధి విషయంలో సహకరిస్తున్న హెట్టిరో, డెక్కన్, నాసా సంస్థలుతోపాటు ప్రతి ఒక్కరికి సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో వెయిటింగ్ హాల్‌తో పాటు ఆసుపత్రి చుట్టూ గ్రీన్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు అందరూ సహకరిద్దామని వెంకటేష్ కోరారు. రోగులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నాణ్యమైన భోజనంతోపాటు సకాలంలో వేడి నీళ్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయన చెబుతూ ఈ విధంగా ఆసుపత్రి అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరం ముందడుగులు వేయాలని కోరారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఏ గ్రేడ్ ఆసుపత్రిగా అన్ని వసతులు ఏర్పాటుతో చూపించాలని తపన తోరాష్ట్ర హోం మంత్రి అనిత కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.చలపతిరావు, కమిటీ సభ్యులు శంకర్రావు, పలువురు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర వికాసం-నా అవసరాలు, సవాళ్లుపై అవగాహన కార్యక్రమం

ఎలమంచిలి, మే 12, ప్రభాతవార్త

పట్టణంలోని 3,4,5 అంగన్వాడి కేంద్రాలలో కిశోర వికాసం – నా అవసరాలు, సవాళ్లు పై కేంద్రాల పరిధిలో ఐసీడీఎస్ సీడీపీఓ ఇంద్రాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా "నా అవసరాలు, సవాళ్లు" అనే అంశంపై బాలబాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో, పాఠశాలలో, సమాజంలో పిల్లలు ఎదుర్కొనే సమస్యలు, వారి అవసరాలు, బాలల అభివృద్ధికి అవసరమైన అంశాలపై వివరంగా తెలియ జేశారు. పిల్లలు సమాజంలో ఎదుర్కొనే సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎవరికి తెలియజేయాలి, ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం, బాధ్యతా భావం, సామాజిక అవగాహన పెంపొందించేలా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ్య, అంగనవాడి టీచర్లు నవకరత్నం, స్వామలక్ష్మి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కిషోర్ బాల బాలికల ప్రకాశంపై అవగాహన

గొలుగొండ మే 12 ప్రభాతవార్త

కిషోర్ బాలికల వికాసంపై మండలంలోని పోలవరం లింగంపేట అంగన్వాడి కేంద్రాల్లో శిక్షణ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంగన్వాడీల ద్వారా జరుగుతున్న వేసవి సెలవు ల శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీ గౌరీ పాల్గొని కిషోర్ బాలికలు ఎదుర్కొంటున్న అధికమించేందుకు ఈ శిక్షణ అవగాహన ఎంతో దాహత్ పడుతుందని అన్నారు. కిషోర్ బాలబాలికలు అవసరాలు సవాళ్ళు పాఠశాలలోను పిల్లలు ఎదురుకొంటున్న సామాజిక వ్యక్తిగత సవాళ్లపై విద్యార్థులకు అవగహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా పౌషికాహారాము అందించేలా తల్లితండ్రులుకు తెలియ చెప్పే బాధ్యత ప్రతి అంగన్వాడీ కార్యకర్త తీసుకోవాలన్నారు. కిషోర్ బాలికలో తలెత్తే రక్త హినత గురించి మాట్లాడుతూ రక్త పుష్టిని ఇచ్చే ఐరన్ సహిత ఆహారం తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆకుకూరలు, పాలు, పోషక విలువలు కలిగిన గింజలను అధికంగా గా తీసుకోవాలని, రక్తపరీక్షలు చేయించుకోవాలని హేమోగ్లోబిన్ శాతం ఎప్పటికప్పుడు పరీక్ష చేయించు కోవాలన్నారు. ఫోలిక్ యాసిడ్, ఐరన్ మాత్రలు ఆశా కార్యకర్తలు ద్వారా తీసుకోవాలని సూచించారు. అవగాహన ర్యాలీ కూడా నిర్వహించి పౌష్టికాహార లోపాన్ని తెలియజేశారు. సూపర్వైజర్ రాఘువ,అంగన్వాడీ సిబ్బంది రాజేశ్వరి, ఆశ వర్కర్ ఉమా, ఆయా వరలక్ష్మి, కిషోర్ బాలికలు, పాల్గొన్నారు.

ఘనంగా చింతలపాలెంలో హనుమాన్ జయంతి వేడుకలు

కసింకోట, మే 12, ప్రభాతవార్త

మండలంలోని చింతలపాలెం గ్రామంలో మంగళ వారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చెప్పారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ బీమ శెట్టి రామ్కి, వైసిపి అనకాపల్లి ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్, టిడిపి మాజీ జిల్లా అధ్యక్షుడు దాడి రత్నాకర్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాయల మురళీధర్, కసింకోట మండల టిడిపి అధ్యక్షుడు గొంతెన శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, ఎంపీపీ కలగాలని నాయుడు, టిడిపి జిల్లా నాయకులు ఓ మ్మి సత్యనారాయణ, నర్సింగపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు నిరంజన్ కుమార్ తదితరులు స్వామి వారిని దర్శించుకుని పేద ప్రసాదాలు స్వీకరించారు. మాజీ సర్పంచ్ కరిదుర్గనాయుడు, జెర్రిపోతుల నూక నాయుడు, కలిగట్ల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కశింకోట సెంటర్ వద్దకు గల శ్రీ వీరాంజనేయా ఆలయంలో రేజేటి మారుతి, రిక్షా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జై హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమాధాన కార్యక్రమం నిర్వహించారు.

గొలుగొండలో స్మశాన వాటిక నిర్మాణ పనులు వేగవంతం

గొలుగొండ మే 12, ప్రభాతవార్త

గొలుగొండ గ్రామంలో నిర్మిస్తున్న స్మశాన వాటిక నిర్మాణ పనులు వేగవంతంగా సాగు తున్నాయి. స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చెరువుతో మంజూరైన పది లక్షల నిధులతో నిర్మాణ పనులను ప్రారం భించారు. మంగళవారం స్మశాన వాటిక స్లాబ్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. నిర్మాణ పనులు మరింత వేగం చేసి పూర్తిస్థాయి లోకి స్మశాన వాటికను అందుబాటులోకి తీసుకొస్తామని కూటమి నాయకులు మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మండల టిడిపి పార్టీ యూత్ ఉపాధ్యక్షులు గండేపల్లి రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి లావరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లావరాజు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి సప్లిమెంటరీ శతశాతం ఫలితాలే లక్ష్యం : కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త

పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో శత శాతం ఫలితాలే లక్ష్యమని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశ మంది రములో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని మండల విద్యా అధికారులతో 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మండలానికి సంబంధించిన పాస్ శాతం, ఫెయిల్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫలితాల్లో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే, ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. తల్లిదండ్రులతో కూడా సమన్వయం చేసుకుని విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. సప్లిమెంటరీ పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025- 26కు దరఖాస్తులు ప్రారంభం

యలమంచిలి, మే 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ (ఎస్ఎంఏ ఎం) పథకం 2025 – 26 కింద రైతులకు వివిధ వ్యవసాయ పరికరాల పై సబ్సిడీ అందించనున్నట్లు వ్యవ సాయ శాఖ అధికారులు తెలిపారు, ఈ పథకం ద్వారా ట్రాక్టర్లు (40 హెచ్ పి వరకు 2 డబ్ల్యు డి,4 డబ్ల్యూ డి), పవర్ టి, పవర్ వీడర్లు, కోత యంత్రాలు, స్ప్రేయర్లు వంటి పరికరాలు సబ్సిడీతో రైతులు పొందవచ్చునన్నారు, రాంబిల్లి మండలానికి ట్రాక్టర్ తో పని చేసే వ్యవసాయ పనిముట్లు రెండు, మినీ ట్రాక్టర్ ఒకటి, స్ప్రేయర్ లు 13, పవర్ విడర్ లు రెండు, నూర్పు యంత్రం ఒకటి, పవర్ టిల్లర్ ఒకటి, పంట కోత అనంతరం విలువ జోడించే పరికరం ఒకటి, మొత్తం 21 పరికరాలు రూ 9.10 లక్షల నిధులు కేటాయించారు, భూమి కలిగిన రైతులు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు, గత మూడు సంవత్సరాలలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందని రైతులు మాత్రమే అర్హులని అన్నారు, అలాగే 2024 – 25 వ సంవత్సరంలో సబ్సిడీ పొందిన రైతులు ఈ పథకానికి అనర్హులని స్పష్టం చేశారు,ఎస్సీ ఎస్టీ చిన్న మరియు సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు, రైతులు మే 19 వరకు ఆన్లైన్ ద్వారా లేదా గ్రామస్థాయి రైతు సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నా రు. దరఖాస్తుల ఎంపిక ప్రక్రియను మే 23 నుంచి 25 వరకు మండల మరియు జిల్లాస్థాయిలో లాటరీ పద్ధతిలో నిర్వహిస్తామన్నారు, ఎంపికైన రైతులకు జూన్ 26 నాటికి పరికరాలను అందజేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు, సి సుమంత ఇన్చార్జ్ ఏ డి ఏ వెల్లడించారు.

ఘనంగా పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

చిన్నారులకు నిత్యావసర సరుకుల పంపిణీ

అచ్చుతాపురం, మే 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పళ్ళ శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను అచ్యుతాపురం మండలంలో తెలుగు యువత నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ధరిమిరెడ్డి నాయుడుబాబు (డ్రీమ్స్ నాయుడు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. మండలంలోని కొండకర్ల గ్రామంలో ఉన్న ఇచ్ఛా ఫౌండేషన్‌లో పల్లా శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చుతూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులకు నిత్యావసర సరుకులు, కాయగూరలు పంపిణీ చేసి మానవతా చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజల అభిమానం పొందుతున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోసయ్యపేట సీనియర్ టీడీపీ నాయకులు పుర్రె శ్రీనివాస్, అవరాజ్యం మాజీ సర్పంచ్ వియ్యపు నానాజీ, టీడీపీ నాయకులు కుంద్రపు చిన్న వెంకునాయుడు, మోసయ్యపేట గ్రామ టీడీపీ అధ్యక్షుడు కృష్ణ, రాజు, నరసింగ్, నంద, బుజ్జి, అయ్యప్ప వాసు తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో తెలుగు యువత నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంతర్జాతీయ వేదికపై తెలుగు తేజం

ఉగాండా అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి ముత్యాల వెంకటేశ్వరరావు కు ఆహ్వానం

అనకాపల్లి మే 12, ప్రభాతవార్త

ఉగాండా దేశాధినేతగా యోవేరి ముసెవెని ప్రమాణ స్వీకార మహోత్సవం అంతర్జాతీయ దౌత్య సంబరానికి వేదికవుతోంది. కంపాలాలోని చారిత్రాత్మక కోలోలో సెరిమోనియల్ గ్రౌండ్స్‌లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా సుమారు 30 నుండి 45 దేశాల ప్రతినిధి బృందాలు హాజరు కానున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, బీజేపీ ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్)కి ఉగాండా ప్రభుత్వం నుండి అధికారికంగా గౌరవ పూర్వక ఆహ్వానం అందడం విశేషం. విదేశీ ప్రతినిధులు, ఉన్నత స్థాయి దౌత్యవేత్తలు మాత్రమే హాజరయ్యే ఈ వేడుకలో ఎంవిఆర్‌కి చోటు లభించడం ఆయన వ్యక్తిగత ప్రతిభకు, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న గుర్తింపుకు నిదర్శనం. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమంతో పాటు పలు కీలక దౌత్య, వాణిజ్య సమావేశాలలో కూడా పాల్గొననున్నారు. పారిశ్రామిక రంగంలో తనదైన ముద్ర వేస్తూనే, రాజకీయంగా కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తున్న వెంకటేశ్వరరావు, ఈ అంతర్జాతీయ వేదికపై తెలుగు వారి గౌరవాన్ని చాటనున్నారు. ఉగాండా అధికారుల ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన ద్వారా రెండు దేశాల మధ్య, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల పారిశ్రామికవేత్తలకు, ఆఫ్రికా దేశాలకు మధ్య ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మ్యాన్ ఆఫ్ గాడ్" ప్రభాకరరావు సేవలు చిరస్మరణీయం

ఫిలడెల్ఫియా చర్చిలో ఘనంగా జయంతి వేడుకలు

అచ్చుతాపురం మే 12 ప్రభాతవార్త

దివంగత అలుగు ప్రభాకరరావు జయంతి వేడుకలను అచ్యుతాపురం లోని ఫిలడెల్ఫియా చర్చిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించి ఆయన ఆధ్యాత్మిక సేవలను స్మరించుకున్నారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ పాస్టర్ ఈ.డి.కృపాదానం మాట్లాడుతూ ప్రభాకరరావు సేవా తత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేవుని సేవలో ఆయన చూపిన అంకితభావం, విశ్వాసం, వినయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు, సం ఘాభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. పాస్టర్లు శ్యామ్‌కుమార్, సుజాతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వాసులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. పలువురు వక్తలు ప్రభాకరరావును "మ్యాన్ ఆఫ్ గాడ్"గా అభివర్ణిస్తూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనా గీతాలు, సందేశాలు విశ్వాసులను ఆధ్యాత్మిక భావోద్వేగా లకు గురిచేశాయి. "దేవుని మార్గంలో నడిచిన సేవకుడు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాడు" అని వక్తలు పేర్కొన్నారు. చికిలే ప్రకాష్, ఏసుదాస్, డి.జయరాజ్, తిమోతి నాయుడు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

కౌమార దశలో ఉన్న బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త

స్వర్గీయ కోట్ని కన్నయ్య దొర - స్వర్గీయ తలారి భాస్కరరావు జ్ఞాపకార్థం తలారి లక్ష్మీప్రసాద్ జీవీఎంసీ 84వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఈనెల 2న ప్రారంభించిన విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్, డ్రాయింగ్ హ్యాండ్ రైటింగ్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా మంగళవారం స్థానిక అర్బన్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ జహీరా, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ వీక్షిత ఆధ్వర్యంలో కౌమార దశ ఉన్న బాలికలకు ఆరోగ్య, విద్య, పోషకాహారం, హెచ్‌పివి వ్యాక్సినేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికీ భారత ప్రభుత్వం ద్వారా అందిన ఆదేశాలను అనుసరించి హెచ్ఐవి వ్యాక్సినేషన్ మీద అవగాహన కల్పిస్తూ గర్భాశయు కాన్సర్‌కి గురికాకుండా తీసుకోవలసిన ఆరోగ్య సంబంధ సూచనలను తెలియజేశారు. రక్తహీనతకు గురికాకుండా తీసుకోవలసిన ఆహార పదార్థాలు వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎక్కువ సమయం తీవ్రమైన ఎండలో ఉండకుండా ఎప్పటికప్పుడు మంచినీటిని తీసుకుంటూ ఇంటి వద్దనే ఉండేలా జాగ్రత్త తీసుకోమని సూచించారు. అపరిశుభ్ర ఆహార పదార్థాలు జంక్ ఫుడ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ ఏదైనా తినేముందు చేతులను ఏ విధంగా శుభ్రపరచుకోవాలి అనే పద్ధతి పై కూడా అవగాహన కల్పించారు.

నునపరిలో హెరిటేజ్ డెయిరీ పాల సేకరణ కేంద్రం ప్రారంభం

పాడి రైతులకు పలు సంక్షేమ పథకాలు: మేనేజర్ శేషు

అచ్చుతాపురం మే 12 ప్రభాతవార్త

మండలంలోని నునపరి గ్రామంలో హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాన్ని హెరిటేజ్ డెయిరీ హెచ్‌పీసీ మేనేజర్ కూండ్రపు శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాడి రైతులతో సమావేశమై డెయిరీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడి రైతులకు పాడి పశువుల కోసం కృత్రిమ గర్భధారణ సౌకర్యాన్ని కేవలం రూ.50కే అందిస్తున్నామని తెలిపారు. ఆడ దూడ పుట్టే విధానానికి ప్రత్యేక కృత్రిమ గర్భధారణ సేవలను రూ.500కే అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అదేవిధంగా పాడి రైతులకు సంవత్సరానికి రెండుసార్లు బోనస్‌లు కూడా పంపిణీ చేస్తామని వెల్లడించారు. పాడి రైతుల అభివృద్ధికి హెరిటేజ్ డెయిరీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్న శేషు, పాల సరఫరా చేసే ప్రతి రైతుకు రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. రైతు సహజ మరణం సంభవిస్తే కుటుంబ నామినీకి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.2 లక్షల బీమా సాయం అందజేస్తామని వెల్లడించారు. జిల్లాలోని ఇతర డెయిరీలతో పోలిస్తే హెరిటేజ్ డెయిరీ రైతులకు అధిక ధర చెల్లిస్తోందని ఆయన తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హెరిటేజ్ డెయిరీతో అనుబంధం పెంచుకోవాలని పిలుపునిచ్చారు.సూపర్వైజర్లు జి.గోవిందు, కె.సుబ్రహ్మణ్యం, ఆర్.వంశీకృష్ణ, జి.ముత్యాల నాయుడు, బి.సన్యాసిరావు, బి.అప్పలరాజు, కె.చంద్రరావు పాల్గొన్నారు.

చెరువులో పడి రిక్షా కార్మికుడు మృతి

పాయకరావుపేట, మే 12, ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన ఏలేటి సత్య నారాయణ వయస్సు 62సం.లు ప్రతిరోజు దగ్గరలోని తుని పట్టణ మునకు ఉదయంనే వచ్చి సాయంకాలం వరకు రిక్షా తొక్కుకొని జీవిం చుచు రోజు సాయంకాలం తన సొంత గ్రామమైన పాల్తేరు కడి యం చెరువు వద్ద స్నానం చేసి ఇంటికి వెళ్లడం అలవాటు ప్రతి రోజు లా తేదీ 11 న సోమవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో స్నానం చేయడానికి చెరువులో దిగుతుండగా కాలు జారి చెరువులో పడి మరణించినట్లు తన కుమారుడైన ఏలేటి సుధాకర్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆలీ కేసు నమోదు చేసి మృతిని తుని గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించి మంగళవారం శవ పరీక్ష జరిపించి దహన కార్యక్రమాలు నిమిత్తం వారి బంధువులకు అప్పగించడమైనది.

100 రోజుల దళిత రైతుల ఆందోళనకు విదసం - సిపిఎం సంఘాలు మద్దతు

యలమంచిలి, మే 12 ప్రభాతవార్త

మండలంలో పంచదార్ల దళిత రైతులు 100వ రోజు ఆందోళన కొనసాగించారు, ఈ నిరసన కార్యక్రమానికి దళిత సంఘాల విదసం రాష్ట్ర కన్వీనర్ బోసి. వెంకటరావు, సంఘాల నాయకులు ఐడి. బాబు, సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వంద రోజులుగా పంచదార్ల దళిత రైతులు న్యాయపోరాటం చేస్తున్న జిల్లాలో రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు, కూటమి నాయకులు రోజు అభివృద్ధి జపం చేస్తూ దళిత పేద రైతుల అభివృద్ధి పట్ట లేదా అని విమర్శించారు, ప్రత్యక్షంగా ఆందోళన చేస్తూ మరోపక్క న్యాయపోరాటం కూడా రైతులు కొనసాగిస్తున్నారని అన్నారు, పేదల భూములు లాక్కొని కార్పొరేటర్ల కు వేల ఎకరాలు ఇస్తున్న ప్రభుత్వానికి ఈ పేద దళిత రైతులు బాధ పట్టకపోవడం విచారకరమన్నారు, ఈ రైతులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందక రామకృష్ణ, ధోని కాసియా, నూకన్న, రేబాక రాము, నాయకులు ఎండి. రాజు, ఎం. లో, సూర్య, శివ, ఆర్ కృష్ణ, నర్సింగ్ రావు, స్థానిక రైతులు గోడ బంద అప్పారావు, రమేష్, అబద్ధం, లోవరాజు పెద్ద సంఖ్యలో నాయకులు రైతులు పాల్గొన్నారు.

19న నక్కపల్లిలో పాయకరావుపేట నియోజకవర్గ మినీ మహానాడు

మినీ మహానాడును విజయవంతం చేయాలి: కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి,ప్రభాతవార్త

ఈ నెల 19న పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పాయక రావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి టీడీపీ నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు , కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పాల్గొనే అవకాశం ఉందన్నారు. నక్కపల్లిలో మంత్రి నివాసం వద్ద ఉదయం 10 గంటలకు మినీ మహానాడు ప్రారంభమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి గ్రామ కమిటీ సభ్యులతో పాటు కనీసం 30 మంది కార్యకర్తలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, వివిధ గ్రామాల నుంచి టీడీపీలో చేరికలు కూడా ఈ సందర్భంగా నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని సూచించారు. మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి మినీ మహానాడును విజయవంతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు మరింత కష్టపడి పనిచేయాలని కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం,చెంచలపు పద్దు,నియోజకవర్గ ముఖ్య నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, కురుందా సుకరాజు,కొప్పిశెట్టి బుజ్జి, యాల్ల వరహాలు, వైబోయిన వెంకట రమణ, కాశీ విశ్వనాథ్ ,ప్రగడ వీరబాబు, పిక్కి గంగరాజు, కోదండరాం, శివాజీ, గింజల శ్రీనివాస, సురకాసులు పెద్ద గోవిందు, కంకిపూడి వెంకటేశ్వరరావు, దార్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద, బాధితులకు కూటమి నాయకులు ఆర్థిక సహాయం

ఎస్.రాయవరం, మే 12, ప్రభాతవార్త

మండలంలో లింగరాజుపాలెం గ్రామంలో యాతపేటలో సోమవారం కక్కల వెంకటలక్ష్మి కుటుంబ సభ్యుల పూరిల్లు దగ్ధమైన సంగతి తెలిసిందే. అయితే వీరికి మంగళవారం కూటమి నాయకులు బాధితులకు గ్యాస్ స్టవ్,సిలిండర్, రెగ్యులేటర్, బట్టలు, కాయకూరలు, ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబద్ధం, మాజీ గ్రంథాలయ చైర్మన్ దండు అచ్యుత్ రామరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అబద్ధం మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకునేందుకు ఎప్పుడు ముందుంటామని, దీనిలో భాగంగా, ఆర్థిక సాయంఅందజేశామన్నారు, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కూడా వచ్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ సూరి, వీఆర్వో రాము, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా మండలం లోని పలు గ్రామాల్లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాల వద్ద అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని భక్తులు దర్శనార్థం విశేషాలంకరణ చేశారు. ఈ మేరకు నక్కపల్లి వీవర్స్ కాలనీతోపాటు కాగిత, ఉద్దండపురం, రాజయ్యపేట, చిన్న దొడ్డుగల్లు, దేవవరం గ్రామాలతోపాటు ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖులు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి మే 12, ప్రభాతవార్త

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ రైతులకు అవసరమైన సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక గుండాల జంక్షన్ దారి, ఆర్‌ఓ ఆఫీసు నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జన వనరుల శాఖ నీటి భద్రత సాగునీటి సంఘాలు బాధ్యత అనే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల అనకాపల్లి నియోజకవర్గం 3.5 కోట్ల రూపాయలు మంజూరైన సందర్భంగా అనకాపల్లి గ్రేటర్ విశాఖపట్నం అధికారులతోనూ సాగునీటి వినియోగ దారుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టి.సి.మెంబర్లతో మాట్లాడుతూ వ్యవసాయరంగం అభివృద్ధి చెందితేనే అన్ని విధాలుగా మేలు కలుగుతుందని ఆకాంక్షించారు. రైతులకు వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందిస్తే వ్యవసాయం బాగుంటుందని దీని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం మంజూరు చేసిన 3 కోట్ల 50 లక్షలు సద్వినియోగపరిచి, మన శాశ్వతంగా ఈ గ్రోయిన్స్ అన్నీ కూడా రిపేర్, చేయడానికి కావలసిన విధంగా తీసుకోవాలని అన్నారు. గుడారం, తగరంపూడి వద్ద ఆనకట్టు కట్టడానికి 85 కోట్ల రూపాయలతో నివేదిక ప్రభుత్వానికి పంపామని అది కూడా మంజూరు అయితే ఈ 2 ఆనకట్టలు పూర్తి అయితే శాశ్వతంగా 365 రోజులు సాగునీరు పుష్కలంగా ఉంటుందన్నారు. తద్వారా రెండు పంటలు సులువుగా పండించుకోగలుగుతారు అని, భూములో వాటర్ లెవెల్ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కంచరాన సూర్యనారాయణకు మాధవ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మాధవధార, మే 12, ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో 40 దేశాలు కు చెందిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మన దేశం... మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు పథకాలు సాధించారు. అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ రిఫరీగా విశాఖకు చెందిన కరచరాన సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఈ పోటీల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాకు చెందిన వెయిట్ క్రీడాకారులలో హారిక, భార్గవిలు గోల్డ్ మెడల్సను సాధించగా, రాజమండ్రి చెందిన తరంగిణి అనే క్రీడాకారిణి సిల్వర్ మెడల్ సాధించినట్లు సూర్యనారాయణ తెలిపారు. అంతర్జాతీయ ఒలంపిక్ యూత్, జూనియర్ కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్(2026) పోటీలు జరిగిన సంగతి తెలిసిందే! 40 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇండియా కు సంబంధించి, 16 మంది వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొని 23 మెడల్స్ సాధించినట్లు రిఫరీ సూర్యనారాయణ వెల్లడించారు. సూర్యనారాయణకు మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మానం జరిగింది. మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డెలివరీ సిబ్బందికి ఆరోగ్య బీమాను విస్తరించిన అమేజాన్

ఆరిలోవ, మే 12, ప్రభాతవార్త

భారతదేశ వ్యాప్తంగా ఉన్న తమ ఆపరేషన్స్ నెట్‌వర్క్‌లోని దాదాపు 90 వేల మంది డెలివరీ సిబ్బందికి ఆరోగ్య, బీమా ప్రయోజనాలను విస్తరిస్తున్నట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. ఈ ప్రయోజనాల ద్వారా సాధారణ వైద్య ఖర్చుల కోసం ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ కవరేజీ, ఆసుపత్రిలో చేరి చికిత్స పొందేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందుతుంది. మెడిక్లెయిమ్ కవరేజీని రూ. 1.5 లక్షలకు పెంచగా, ఓపీడీ ఖర్చుల కోసం ఇప్పుడు రూ. 10 వేలు వరకు కవరేజీ లభిస్తుంది. అంతేకాకుండా సామూహిక వ్యక్తిగత ప్రమాద కవరేజీని సైతం రూ. 10 లక్షలకు విస్తరించారు. ఈ ఆరోగ్య ప్రయోజనాలు డెలివరీ సిబ్బందితో పాటు వారి కుటుంబంలోని ముగ్గురు సభ్యులకు ప్రతి సంవత్సరం వర్తిస్తాయి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు, దంత, కంటి సంరక్షణపై రాయితీలు సైతం అందుతాయి. పదివేల మంది డెలివరీ ఏజెంట్లకు ఉచిత వైద్య పరీక్షలు అందించేందుకు థర్డ్-పార్టీ బీమా సంస్థల భాగస్వామ్యంతో అమేజాన్ దేశవ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలను సైతం ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై అమేజాన్ ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ సలీమ్ మెమన్ మాట్లాడుతూ... "భారతదేశ వ్యాప్తంగా మా ఆపరేషన్స్ నెట్‌వర్క్, మౌలిక సదుపాయాలు, క్షేత్రస్థాయి సిబ్బందిపై పెట్టుబడులు పెడుతున్న తరుణంలో డెలివరీ ఏజెంట్ల భద్రత, శ్రేయస్సుకు మేము అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారికి సమగ్రమైన మద్దతు అందించేందుకు ఓపీడీ, ఆసుపత్రి ఖర్చులు, ప్రమాద బీమా ప్రయోజనాలను మేము మరింతగా విస్తరించామన్నారు.

కౌమార దశ బాలబాలికలకు కిశోర వికాస శిక్షణ

పాయకరావుపేట , మే 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, నక్కపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పాయకరావుపేట మండలం, గుంటపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో కౌమార దశ బాలబాలికలకు మంగళవారం "కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రంజాన్ బీబీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మే 1 నుంచి జూన్ 9 వరకు కొనసాగనుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. రంజాన్ బీబీ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలబాలికల సమగ్ర అభివృద్ధి కోసం జీవన నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు."నా అవసరాలు--మన సవాళ్లు"అంశంపై నిర్వహించిన సమావేశంలో బాలబాలికలు ఎదుర్కొనే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించామన్నారు. బాలల రక్షణ, ఆరోగ్యం, విద్య, లింగ సమానత్వం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. గ్రామ స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసి బాలబాలికలకు సరైన మార్గదర్శనం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జి.ఊర్మిళ, అన్నపూర్ణ, కిశోర బాలికలు, బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఐ మురళి

నక్కపల్లి ,ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా నక్కపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జూరెడ్డి మురళి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో పూజారి ప్రణవ్‌రామ్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాల అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మురళిని స్వామివారి చిత్రపటంతో గ్రామ పెద్దలు సత్కరించారు.

కన్నులు వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు.. భారీగా ఊరేగింపు

నక్కపల్లి, ప్రభాతవార్త

ఘనంగా మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు స్థానిక పెద్దలు నిర్వాహకులు కన్నులు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా గల అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆంజనేయస్వామి దర్శనం కల్పించారు. సాయంత్రం వందలాదిమంది భక్తులతో శోభా యాత్ర పెద్ద ఎత్తున జరిగింది. పురవీధుల్లో సోమవారం దర్శించు కునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. హనుమాన్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమం అనంతరం ప్రసాద వినియోగాన్ని నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీతోపాటు గ్రామ పెద్దలు పలువురు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. స్వామివారిని గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

పలు గ్రామాలలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయత్ర

పద్మనాభం, మే 12, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయాగ్రామాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో హనుమాన్ శోభాయాత్రను భక్తులు శోభాయమానంగా నిర్వహించారు. గ్రామాలలో హనుమాన్ విగ్రహాలను పల్లకీ, ప్రత్యేకంగా అలంకరించిన రథాల పైన కోలాటం, చెక్కభజనలతో ఊరేగించారు. జై శ్రీరామ్, జై హనుమాన్‌తో భక్తులు చేసిన నినాదాలతో గ్రామాలలో ఆధ్యాత్మికత సంతరించుకుంది.హనుమాన్ శోభాయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

ఘనంగా పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన చదరం తులసీరామ్ -శ్రీనన్న నాయకత్వంలోనే మా పయనం

గాజువాక, మే 12 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. 86వ వార్డు తెలుగుదేశం నాయకులు, తెలియవత సామాజికవర్గ నేత చదరం తులసీరామ్ ఆధ్వర్యంలో పల్లా శ్రీను జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చదరం తులసీరామ్ మాట్లాడుతూ.. పల్లా శ్రీనివాసరావు గాజువాక ముద్దుబిడ్డగా, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకునే గొప్ప నాయకుడని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో తాము 'మీ సేవ' నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆ సమయంలో శ్రీనన్న అండగా నిలబడి భరోసా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. నారా లోకేష్‌తో మాట్లాడి తమ సమస్యకు న్యాయం జరిగేలా చూశారని, ఆ రోజు నుండి తామంతా పల్లా నాయకత్వంలోనే నడుస్తున్నామని తెలిపారు. పల్లా శ్రీనివాసరావు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బల్దేవ్స్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి

విశాఖపట్నం, మే 12 ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం సెంట్రల్ పార్క్‌లో విద్యార్థులు హనుమాన్‌కి ప్రత్యేక పూజలు చేసి కర్ర సాము నిర్వహించారు. కోచ్ బి.ఏ లక్ష్మణ్ దేవ్ మాట్లాడుతూ నేటి తరానికి పూర్వ విద్యలు అందడం లేదని అందుకోసమే కర్ర సాము కత్తి సాము నేటి తరానికి నేర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు కర్ర సాము చేశారు. హనుమాన్‌కి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం అందరికీ ప్రసాదాలు పంచిపెట్టారు.

అభయ సాయిబాబా సన్నిధిలో మంత్రి శంకర్ నారాయణ



ఘనంగా 18వ వార్షికోత్సవ వేడుకలు

గాజువాక, మే 12ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు రామచంద్ర నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ అభయ సాయిబాబా 18వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 76వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ బాబావారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వైకాపా నాయకులు బోరా భాస్కరరావు, డి. రమణ, ఎండా కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సాలాపు ఆధ్వర్యంలో పల్లా జన్మదిన వేడుకలు

గాజువాక, మే 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గంలో మిన్నంటాయి. 72వ వార్డులో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం డైరెక్టర్ సాలపు రామారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాలపు రామారావు మాట్లాడుతూ.. పల్లా శ్రీనివాసరావు రెండోసారి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. పల్లా సహకారంతోనే తాను కనకమహాలక్ష్మి దేవస్థానం డైరెక్టర్‌గా ఎన్నికయ్యానని, గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి అమోఘమని కొనియాడారు. భవిష్యత్తులో పల్లా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూకరాజు, వార్డు అధ్యక్షులు అక్కిన లక్ష్మారావు, టీడీపీ సీనియర్ నేత పప్పు రాజారావు, టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డి.వి. సత్యారావు, కూటమి నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

13-5Pg7exHMNWJQE.qxd:13-5Pg7exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1

19న మత్స్యకార భరోసా సభ

తుమ్మలపెంటలో సభావేదిక, హెలిప్యాడ్‌కి స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్, కావలి ఎమ్మెల్యే

కావలి (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త : ఈనెల 19న కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించనున్న మత్స్యకార భరోసా కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్నడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణాఆరెడ్డిలు పాల్గొని సభా వేదిక ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీ లించారు. హెలిప్యాడ్ నిర్మాణానికి అనుకూల ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏపి ప్రభుత్వం అమలు చేసునతన్న ప్రతిష్టాత్మక సంక్షేమపథకం మత్స్యకార భోరసా కింద సముద్రవేట నిషేదకాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రతి అర్హత కలిగిన మత్స్యకార కుటుం బానికి రూ.20వేలు ఆర్తికసాయం అందిం చనుంది. ఈ నేపత్యంలో సిఎం సభకు పెద్దసం ఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండడంతో తగిన ఏర్పాట్లు చేయాలని వారు అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 2892 మత్స్యకార కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్దిపొందనున్నట్లు అధికారులు తెలిపారు. సిఎం రాకపై కావలి ఎమ్మెల్యే దగుమాటి హర్షం తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తొలిసారిగా ముఖ్యమంత్రి కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంట గ్రామానికి రావడం సంతోషంగా ఉందనానద్రు. తుమ్మలపెంటలో జరిగే ఈ కార్యక్రమంతో మత్స్యకార భరసాతో జీవితాల్లో మార్పు తీసుకువచ్చే కార్యక్రమంగా నిలుస్తుం దన్నారు. ఈ సభలో మత్స్యకారుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వీరికి బోట్లు,సముద్ర తీర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై సిఎం వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించనున్నట్లు వెల్లడిం చారు. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. తుమ్మలపెంట కార్యక్ర మాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తా మని తెలిపారు. ఈకార్యక్రమం విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటు

మంత్రి కొండపల్లి సమీక్ష

అమరావతి, మే 12 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, ఉత్పత్తులు ప్రత్యేక దృష్టి సారించేందుకు ఉన్న అన్ని అవకాశాలు పరిశీలించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంత్రి విజయవాడ లోని తన క్యాంప్ కార్యాలయంలో కొబ్బరి అధారిత ఉత్పత్తులు, కొబ్బరి పీచు, నారు ఇతర అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై చర్చింఏందుకు కాయల్ బోర్డు, సెర్ప్, ఎంఎస్ఎంఈ ఉద్యానశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కొబ్బరి సాగు అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఉన్నందున ఆ జిల్లాల్లో కొబ్బరి అధారిత పరిశ్రమలను స్థాపించుటలకు, అక్కడ కొబ్బరి ఉత్పత్తుల నాణ్యత పెంచి దేశ్యయంగా, అంతర్జాతీయంగా ఎగుమతులు ప్రోత్సహించేలా రైతులకు అదనపు ఆదాయం చేకూరేలా ఉన్న అన్ని అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచిం చారు. ప్రస్తుత కొబ్బరి పంటసాగు, ఉత్పత్తి, అనుబంధ పరిశ్రమలు స్థితిగతులను క్షేత్రస్థా యిలో పరిశీలించి జూన్ 3వ తేదీ మరోసారి సమీక్ష సమావేశం జరిగేలోగా పూర్తి సమాచారం నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో శేఖర్ బాబు, సీఈఓ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, శివ శంకర్ ప్రసాద్, డైరెక్టర్ ఎస్ఇఆర్పి, పవన్, కొయిర్ బోర్డ్, సుధ డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ శ్యామ్, ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖకు మరోసారి జాతీయ అవార్డులు

విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు మరోసారి జాతీయ అవార్డులు దక్కాయి. క్లైమేట్ యాక్షన్ విభాగంలో కందులవారిపల్లెకు అవార్డు లభించింది. ఆత్మనిర్భర్ విభాగంలో కాణిపాకం సంస్థల విభాగంలో చిత్తూరుజిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్‌కు అవార్డులు వచ్చాయి. ఇటీవల కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ ప్రకటించిన జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో ఐదు ఏపీకిదక్కాయి. గత 23నెలల్లోఏపీ19జాతీయఅవార్డులు సాధించింది.

రాష్ట్రమంతటా ఘనంగా హనుమత్ జయంతి

విజయవాడ, మే 12,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ అంతటా హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.స్వామివారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఆయన జయంతి రావడంతో భక్తులు ఆధ్యాతికంగా పరవశిస్తూ, తన్మయంతో ఆయనకు పూజలు జరిపారు.విజయవాడ,విశాఖ, గుంటూరు.రాజమండ్రి తదితర నగరాల్లో శోభా యాత్రలుజరిగాయి,హనుమంతుడిని పూజించడం ద్వారా భయాలు తొలగుతాయని, ధైర్యం, ఆరోగ్యం కలుగుతాయని చెప్పారు. ఆంజనేయుడు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సీఎం ఆకాంక్షించారు. అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసే కార్యదక్షత, ఆపదలో అండగా నిలిచే అభయం ఆ హనుమంతుడి సొంతమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఆ పవనపుత్రుడి దీవెనలు తెలుగు రాష్ట్రాలపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఘాట్ రోడ్డులోని అభయ ఆంజనేయస్వామి, ప్రధాన ఆలయ ప్రాంగణంలోని క్షేత్రపాలక ఆంజనేయస్వామి, మెట్ల మార్గం, సీతానగరంలోని ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా అభిషేకాలు, తమలపాకులతో విశేష అర్చనలు జరిపారు. హనుమాన్ జంక్షన్‌లోని అభయాంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. వినుకొండలోని శ్రీ గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన వేడుకల్లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఎన్టీఆర్ జిల్లా పరిటాలల్లో సుమారు 150 అడుగుల శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి దేశ,విదేశాలనుంచి భక్త జనం తరలివచ్చి పూజలు చేసారు.కడప జిల్లా చక్రాయపేట శ్రీ గండి వీరాంజనేయ స్వామి క్షేత్రంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రూ.28 కోట్లతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్న మంత్రి బుధవారం మతాధిపతుల సమక్షంలో సంప్రోక్షణ, కలశాభిషేకం నిర్వహించి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాజంపేటలో ఆంజనేయస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.కడప అల్మాస్‌పేటలోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన 301 అడుగుల అతి భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. రెండ్రోజుల క్రితం కూడలి పేరు మార్పుపై ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తిన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రొద్దుటూరులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామేశ్వరం నుంచి టూ టౌన్ బైపాస్ రోడ్డు సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. మార్కాపురం జిల్లా త్రిపురాంతకంలో హనుమాన్ శోభ యాత్ర వైభవంగా సాగింది. జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో విధులు మార్మోగిపోయాయి. గిద్దలూరులో ఊరేగింపు కోలాటాలతో సందడిగా సాగింది. నెల్లూరులోని పలు ఆలయాల్లో హనుమజ్జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అనంతపురం జిల్లా కసాపురంలో శోభాయాత్ర నిర్వహించారు. తర్వాత హనుమంతుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంత పురంలోని హనుమాన్ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. జనం విశేష పూజలు చేశారు. నంద్యాలలో ప్రత్యేక పూజలు చేశారు.45 అడుగుల అభయాంజనేయస్వామి దేవాలయం: పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరులోని 45 అడుగుల అభయాంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తణుకులోని శ్రీ సీతారామాంజనేయ స్వామిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా పాలంగి, ఉండ్రాజవరంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయాలు కిటకిటలాడింది. ఏలూరు జిల్లా గురవాయిగూడెంలోని మద్దిఆంజనే య స్వామి ఆలయంలోస్వామిని దర్శించుకు నేందుకు వివిధప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివ చ్చారు.

విశాఖ సీతమ్మధారలో ప్రత్యేక హోమం నిర్వహించారు.హనుమజ్జయంతి సం దర్భంగా రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణపట్నం పోర్టు నుంచి వియత్నాంకు మొక్కజొన్న

నౌకను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, పోర్టు సీఈఓ జగదీష్ పటేల్

ముత్తుకూరు (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా రైతులు పండించిన మొక్కజొన్నకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల్లో భాగంగా కృష్ణపట్నం పోర్టు నుంచి వియత్నాంకు మొక్కజొన్న ఎగుమతి నౌకను మంగళవారం ప్రారంభించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జగదీష్ పటేల్‌తో కలిసి కృష్ణపట్నం పోర్టులో మొక్కజొన్న ఎగుమతి నౌకను జెండా ఊపి ప్రారంభించారు. ఎం.వి.పర్వరాజ్ పేరుతో బయలుదేరిన ఈ నౌక ద్వారా 53,318 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను వియత్నాంకు ఎగుమతి చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా దిగుబడి రావడంతో రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మొక్కజొన్న ఎగుమతులకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపట్టింది.

మొక్కజొన్న ఎగుమతుల ద్వారా రైతులకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభించడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరుగు తుందని అధికారులు తెలిపారు. రైతుల ఆదా యం పెంచేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.5000కోట్లతో 68 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు

ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

విజయవాడ, మే 12, ప్రభాతవార్తప్రతినిధి: విద్యుత్ ప్రసార వ్యవస్థ బలోపేతం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దాదాపు రూ. 5000 కోట్ల అంచనాతో ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్ అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో అమలు అవుతున్న 68 ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్ తో పాటు మౌలిక సదుపాయాల పనులను త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం విద్యుత్ సౌధలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్రంలో ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో అమలు అవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిపై కె. విజయానంద్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, గృహ వినియోగదారులు సహా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఏపీ ట్రాన్స్‌కో పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో సుమారు రూ.5000 కోట్ల వ్యయంతో 68 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థకు అదనంగా 15,274 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మేషన్ సామర్థం, 1,822 సర్క్యూట్ కిలోమీటర్ల ట్రాన్స్ మిషన్ లైన్ నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుందని కె. విజయానంద్ తెలిపారు. 400 కేవీ ప్రాజెక్టులు 12, 220 కేవీ, 132 కేవీ ప్రాజెక్టులు 88, మొత్తం 100 కొత్త ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ ప్రణాళికకు ఇప్పటికే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రముఖ పునరుత్పాదక ఇంధన తయారీ కేంద్రంగా ఎదగడంలో మరింత దోహదపడుతుందని, అలాగే స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా 30 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) అభివృద్ధికి పవర్ సిస్టమ్ డెవలప్‌మెంట్ ఫండ్ (పీఎస్‌డీఎఫ్) కింద భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) మంజూరు చేసిందన్నారు. ఇందులో 3 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినట్లు తెలిపారు.

ప్రస్తుతం ఉన్న థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, ప్రసార మౌలికవసతులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, సౌర విద్యుత్ అందుబాటులో లేని సమయాల్లో కూడా అవసరమైన మేరకు విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అని వివరించారు.

ఈ బీఈఎస్ఎస్ కార్యక్రమ అమలుకు రెండో దశలో 7 ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ట్రాన్స్‌కోను నోడల్ ఏజెన్సీగా నియమించిందని తెలిపారు. దీనికి అనుగుణంగా, 1000 మెగావాట్లు 2 గంటల సామర్థంతో స్వతంత్ర బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టుల స్థాపన కోసం బిల్డ్‌ఓన్ఆపరేట్ (బీఓఓ) మోడల్ కింద టారిఫ్ బేస్డ్ కాంపిటీటివ్ బిడ్డింగ్ (టీబీసీబీ) ప్రక్రియను ఏపీ ట్రాన్స్‌కో ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 10 ప్రాంతాల్లో ఈ బీఈఎస్ఎస్ ప్రాజెక్టులను రెండు దశల్లో అమలు చేయనున్నట్లు కె. విజయానంద్ వివరించారు.బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ అమలు వల్ల గ్రిడ్ స్థిరత్వం మెరుగుపడటంతో పాటు, పునరుత్పాదక ఇంధన సమన్వయం సులభతరం అవుతుందని, గరిష్ఠ డిమాండ్ సమయాల్లో విద్యుత్ వ్యవస్థ మరింత స్థిరంగా పనిచేయడాన్ని నిర్ధారిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో సహాయపడుతుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7,370 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ (పీఎస్పీ) విద్యుత్ తరలింపునకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జీఈసీ) ఫేజ్-3 పథకం కింద ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలు పరిశీలన కోసం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ), నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) కు పంపినట్లు ఆయన వివరించారు.

గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3ప్రాజెక్టుల అంచనా వ్యయం సుమారు రూ.21,838 కోట్లు అని తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో బలమైన పునరుత్పాదక ఇంధన ప్రసార మౌలిక వసతుల ఏర్పాటు కోసం కీలక పాత్ర పోషిస్తాయని, రాబోయే సౌర, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే భారీ స్థాయి విద్యుత్‌ను కోస్తా ఆంధ్రలోని అవసరాలకు అంతరాయం లేకుండా అందించేందుకు సహాయపడతాయని చెప్పారు.

రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, నిల్వ, ప్రసార, మౌలిక వసతుల రంగాల్లో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, సూచనలు, ఆదేశాలు ఇస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డైరెక్టర్లు ఏ.కే.వి. భాస్కర్, జె.వి. రావు, వెంకట రమణమూర్తి, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఇక జోనల్ చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

1.64 కోట్ల నగదు.. భారీగా ఆయుధాలు స్వాధీనం

చర్ల, మే 12, ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో భద్రత బలగాలు భారీ విజయాన్ని సాధించాయి.ఢీ లిమిటేన్వలో భాగంగా డిఆర్జి ఎస్‌టిఎఫ్ (స్పెషల్ టాస్క్ ఫోర్స్)ఐటిబిపి(ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్), బిఎస్ఎఫ్(బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో మావోయిస్టుల గుట్టు ఆపరేషన్‌లో మొత్తం రూ. 1.64 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.ఇంకా మూడు ఏకే47 రైఫిళ్లు, మూడు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, రెండు 303 రైఫిళ్లు, ఒక 315 రైఫిల్, రెండు 12బోర్ గన్‌లు, రెండు నాటు తుపాకులతో సహా భారీ పరిమాణంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. వందలాది లైవ్ తూటాలు,

బయటపడింది.నారాయణపూర్ జిల్లాలో నిర్వహిస్తున్న మాద్ బచావో అభియాన్ కింద భద్రతా బలగాలు చెప్పటిన సంయుక్త ఆపరేషన్‌లో భద్రతా దళాలు నక్సలైట్ల రహస్య స్థావరాన్ని గుర్తించి భారీ మొత్తంలో నగదు ఆయుధాలు మందుగుండు సామగ్రి పేలుడు పదార్థాలు నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విషయాన్ని ఎస్పీ రాబిన్సన్ గుడియా ధ్రువీకరించారు. గత నెల నుండి నారాయణ్‌పూర్ పోలీసులు డీఆర్‌జీ ఎస్‌టీఎఫ్ ఐటీబీపీ, బీఎస్ఎఫ్ సంయుక్త బృందాలు మారుమూల సున్నితమైన ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు ఏరియా డామినేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని పటిష్టమైన నిఘా వ్యవస్థ సహాయంతో నక్సలైట్లు పలుచోట్ల దాచిపెట్టిన ఆయుధాలు నగదు నిల్వలను భద్రతా దళాలు కనుగొన్నాయి. ఈ మ్యాగజైన్‌లు, బీజీఎల్ సెల్స్, ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, వాకీటాకీ సెట్లు, మోటరోలా కమ్యూనికేషన్ పరికరాలు, రేడియో సెల్స్, ఇతర ఎలక్ట్రానిక్ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.నక్సలైట్ల యూనిఫాంలు, పేలుడు పదార్థాలు, విద్యుత్ తీగలు, సోరా, తెల్లటి పొడి మరియు ఇతర నిత్యావసర వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నాయి. ఇందులో సామాగ్రితో లాజిస్టిక్స్ సరఫరా, ఆయుధాల సరఫరా, ఐఈడీ తయారీ కోసం ఉపయోగిస్తున్నారు.202526లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 270 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు. జిల్లాను నక్సల్ రహితంగా మార్చేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రచారాలు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

సనత్‌నగర్ బాలుడి హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు

ప్రధాన నిందితుడికి ఉరిశిక్ష, సహకరించిన వ్యక్తికి పలు శిక్షలు

హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మే 12, ప్రభాతవార్త : సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడేళ్ల క్రితం జరిగిన బాలుడు అబ్దుల్‌వాహిద్ ఖాన్ కిరాతకహత్య కేసులో న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో బాలుడిని అపహరించి ప్రాణాలు తీసిన ప్రధాన నిందితుడు ఇమ్రాన్ అలీఖాన్ అలియాస్ ఫిజాకు కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలోని మూడో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కమ్ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వరరావు మంగళవారం తుది తీర్పును వెలువరించారు.

కేసు వివరాల్లోకి వెళ్తే.. 2023 ఏప్రిల్ 20న సనత్‌నగర్ పరిధిలో అబ్దుల్ వాహిద్ ఖాన్ అనే బాలుడు అపహరణకు గురై హత్యకు గురయ్యాడు. దీనిపై అదేరోజు సనత్‌నగర్ పిఎస్ లో క్రైమ్ నంబర్ 279/ 2023 కింద కేసు నమో దైంది. ప్రధాన నిందితుడు ఏ-1 ఇమ్రాన్ అలీఖాన్ బాలుడిని కిడ్నాప్ చేసి అత్యంత దారుణంగా హత్య చేసి నట్లు పోలీసులు సాక్ష్యా ధారాలను సేకరించారు. హత్య అనంతరం మృత దేహాన్ని మాయం చేయడంలో ఏ-2 మోహమ్మద్ రఫీక్ సహకరించినట్లు విచా రణలో తేలింది. సుదీర్ఘ వాదనల అనంతరం నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కఠినశిక్షలు ఖరారు చేశారు.

ప్రధాన నిందితుడు ఏ-1 ఇమ్రాన్‌అలీ ఖాన్‌కు ఐపిసి సెక్షన్ 302 కింద మరణశిక్షతోపాటు సెక్షన్ 364 కింద జీవిత ఖైదు, మరికొన్ని ఇతర సెక్షన్ల కింద కఠిన కారాగారశిక్షను విధిస్తూ తీర్పు చెప్పా రు. మృతదేహం తరలింపులో సహకరించిన ఏ-2 మొహమ్మద్ రఫీక్‌కు ఐపిసి సెక్షన్ 201, 202 కింద శిక్షలు ఖరారు చేశారు. 2023లో జరిగిన ఈ ఘోర కలికి మూడేళ్లలోపే న్యాయం జరగడం పట్ల మృతుడి కుటుంబసభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన నిందితుడు ఇమ్రాన్‌అలీఖాన్, సహకరించిన నిందితుడు మహమ్మద్ రఫీక్

రైల్‌రోకో కేసులో కవిత సహా టిఆర్ఎస్ నేతలు 12 మందికి సమన్లు

నేడు విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త: బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలం గాణ రక్షణ సేన (టిఆర్ఎస్) కామారెడ్డిలో ఇటీవల నిర్వహించిన రైల్ రోకోకు సంబంధించి సికిందరా బాద్ రైల్వే కోర్టు ఆ పార్టీ అధినేత కవితతో పాటు 12 మందికి మంగళవారం నోటీసులు జారీ చేసింది. దీనిపై బుధవారం నాడు విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.

కామారెడ్డిలో కవిత చేబట్టిన రైల్‌రోకో వల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కల గడం తెలిసిందే. రైల్వే చట్టాల ఉల్లంఘన, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించడం వంటి నేరాలపై రైల్వే కోర్టు రైల్వే యాక్ట్ 147, 74 (ఎ) సె క్షన్ల కింద వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి సికింద్రా బాద్ రైల్వే కోర్టు కవిత సహా 12 మందిని బుధవారం విచారణ కు కోర్టుకు రావాలని ఆదేశించింది.

తమిళనాట ఆలయాలు, విద్యాసంస్థల వద్ద మద్యం షాపులపై వేటు

చెన్నై, మే 12: తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ సంచలన నిర్ణయంతో తన పాలనను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్టాండ్ల సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి చాలాకాలంగా వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సీఎం విజయ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ విజయ్‌కు అభినందనలు తెలిపారు. తమిళ కుటుంబాల ఆకాంక్షలను గౌరవిస్తూ, పదవి చేపట్టిన వెంటనే సీఎం విజయ్ తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయమని కమల్ పేర్కొన్నారు. మద్యం విక్రయించడం ప్రభుత్వ ప్రధాన విధి కాకూడదని, ఆయన సూచించారు.

సమ్మర్ కిషోరి వికాసం

మెరకముడిదాం, మే 12 ప్రభాతవార్త

కిశోరబాలికల ఆరోగ్యం మే సఖి గ్రూప్ సమావేశం ముఖ్య ఉద్దేశం అని ఐసి డియస్ సిడిపిఓ పి. నాగమణి అన్నారు ఈమె మాట్లాడుతూ కిషోర బాలబాలికలు సమాజం లో ఎదుర్కొనే వ్యక్తిగత మరియు సమూహ అవసరాలు, సవాల్లు ఎలా అదిగమించాలో తెలియ జేసారు మంగళవారం గర్భా్ని మరియు ఉత్తరావల్లి లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాల్లు తాడ్డి శ్రీదేవి,సి హెచ్ కృష్ణవేణి అధ్యక్షతన స ఖి గ్రూప్ మరియు యువ గ్రూప్ ల కు సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పర్యవేక్షకురాలు టి శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు,పౌష్టికాహారం మరియు పరిశుభ్రత గురించి తెలియజేసారు. బాలికలు ఆరోగ్య సమస్య లతో పాటు ప్రస్తుత సమాజం లో అకతాయల నుండి ఎదురవుతున్న ఇబ్బందులను పెద్దలతో చర్చించాలన్నారు. అనంతరం పర్యవేక్షకురాలు సి హెచ్ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వున్నాయిని వీటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమము లో అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, శైలజ, భారతి, కళ, ఉమ, చిన్నతల్లి, మాలతి తదితరులు మరియు కిషోర బాల బాలికలు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి: వైస్ ఎంపీపీ

నెల్లిమర్ల, మే 12, ప్రభాతవార్త

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఉపాధ్యక్షుడు సారిక వైకుంఠం నాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కస్తూరి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బడి పిలుస్తోంది కార్యక్రమము ర్యాలీలో వైకుంఠ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ శిక్షణ పొందిన, నిష్ణాతులైన ఉపాధ్యాయులు సేవలు అందిస్తున్నారని, అలాగే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను కూడా పొందాలని ఈ విష యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురుమనేని దివాకర్, ఆల్తి బాబురావు, మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సూర్యనారా యణమూర్తి, సిద్ధాంతం త్రినాథరావు, ప్రధానోపాధ్యాయుని కస్తూరి, ఉపాధ్యాయులు, సి ఆర్ టి బురద వెంకటరమణ, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా సామాలమ్మ తల్లి పండుగ మహోత్సవం..

శృంగవరపుకోట,మే12,ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలో సామాలమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభోవంగా జరిగాయి.సోమవారం తోలేళ్ళ ఉత్సవంతో ప్రారంభైన వేడుకలు మంగళవారం అనుపోత్సవంతో ఘనంగా ముగిశాయి.ఈసందర్భంగా అమ్మవారి సతకం పట్టు నుంచి ప్రారంభమైన ఘటాలు గ్రామ పరిధిలో ఉన్న అన్ని పురవీధుల్లో తిరిగి రాత్రి 11గంటలకు అమ్మవారి ఆలయానికి చేరుకున్నాయి. భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చారు.ఘటాలు ముందు పులివేషాలు కోలాటం కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు.ఇక గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మానవ సేవలో కానిస్టేబుల్ కృష్ణమూర్తి అందరికీ ఆదర్శం



పార్వతీపురం, మే 12, ప్రభాతవార్త

మానవసేవనే మాధవసేవగా భావించి సమాజానికి సేవలు అందిస్తున్న కానిస్టేబుల్ కొమిరి కృష్ణమూర్తి అందరికీ ఆదర్శమని స్థానిక కుసుమ గుడి వీధి శ్రీరామా యువజన సంఘం సభ్యులు కొనియాడారు. హనుమత్ జయంతి సందర్భంగా వీధిలో అభయాంజనేయ స్వామి మందిరం సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాల్లో సోమవారం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కృష్ణమూర్తి చేస్తున్న ప్రజాసేవకు మెచ్చి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తీసుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని నేటి సమాజంలో ప్రతినెలా జీవితంలో కొంత మొత్తాన్ని ప్రజాసేవకు వినియోగిస్తున్న కృష్ణమూర్తి అందరికీ ఆదర్శం అని కొనియాడారు. అనంతరం ఆయనను సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఘంటసాల సంగీత విభావరి సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శ్రీ రామ యువజన సంఘం నాయకులు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జై ఆంజనేయ స్వామికి భక్తితో పూజలు

రామభద్రపురం. మే 12 ప్రభాతవార్త

శ్రీ జై హనుమాన్ సందర్భంగా బైపాస్ రోడ్ లో ఉన్న ఆంజనేయ స్వామి కోవెలలో పూజలు అభిషేకాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మన మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి అయినా చింతల రామకృష్ణ మరియు వార్డ్ మెంబర్లు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి ప్రసాదం స్వీకరించారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

పాచిపెంట మే 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట ఎంపీడీవో కాలనీలో మరియు కూరాకుల వీధిలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందు రోజు సాయంత్రం కోరాకల వీధి యువకులు హనుమాన్ ప్రతిమను భారీగా ఊరేగింపు కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు మహిళలు పురవీధుల్లో పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారు నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ విగ్రహానికి తమలపాకులు ఆకులు, పువ్వులు, దండలు తో అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాదాలు పలువురికి అందించారు.

రామతీర్థంలో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు



నెల్లిమర్ల, మే 12, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున ప్రాత:కాలార్చన, బాలభోగం. అయిన తర్వాత యాగశాలలో సుందరకాండ హావనం నిర్వహించారు. హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని ఆంజనేయస్వామి సన్నిధి వద్ద ఆంజనేయ స్వామి వారికి పంచామృతములతో అభిషేకం చేసి తమలపాకులు. సిందూరం తో సహస్ర నామ అర్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం స్వామి వారికి నిత్యకళ్యాణం జరిపించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్ కుమార్, రాంగోపాల్ తదితరులు ఈ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోకకళ్యాణార్థం 108 క్షేత్రాలలో పారాయణ చేస్తామని శ్రీ భగవద్రామానుజ దాస బృందం ప్రతినిధి కందాళ రాజగోపాలాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారాయణ చేసిన భక్తులు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్సార్ పార్టీ శ్రేణులతో చిన్న శ్రీను భేటీ



గరివిడి, మే 12, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని గుర్ల మండల క్లస్టర్, డివిజన్ ఇంచార్జ్లు, బూత్ ఏజెంట్లతో సమీక్ష సమావేశాన్నిగరివిడి క్యాంప్ కార్యాలయంలో విజయనగరం జిల్లా జడ్పీ ఛైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, బొత్స అనూష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఓటరు జాబితాపై నిరంతరం అప్రమత్తంగా ఉండి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి అండగా నిలవాలి. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేస్తే చీపురుపల్లి నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ సూర్యనారాయణరాజు, మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పీటిసి సీర అప్పల నాయుడు, బంగారు నాయుడు, తిరుపతి, స్వామి నాయుడు, మణి, పొన్నాడ కుమార్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి ఊరేగింపు

మెరకముడిదాం, మే 12 ప్రభాతవార్త

మండలంలో గరుగుబిల్లి గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఊరేగింపు కార్యక్రమం గ్రామ పుర వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో వేలమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం సుమారుగా 2500 మందికి భారీ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పెద్దలు పాల్గొన్నారు.

శ్రీ అభయ ఆంజనేయస్వామికి మంత్రి ప్రత్యేక పూజలు

సాలూరు, మే 12, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలు తెల్లవారి నుంచే భక్తులతో రద్దీగా మారాయి.ఈ మేరకు మంగళవారం ఉదయం శివాజీబొమ్మ సెంటర్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దర్శించుకున్నారు. అంతేకాకుండా వెంకటేశ్వర డీలక్స్ దగ్గర ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులతో ఆశీర్వాదం అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే హనుమాన్ జయంతి రోజున ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ స్వామిని కోరుకున్నానని స్థానిక విలేకరులకు తెలిపారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది తిరుపతిరావు,అక్యాన అప్పారావు, నైన. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మినీరక్షిత పథకం పనులు పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

పాచిపెంట, మే 12, ప్రభాతవార్త

మండలంలో కేశలి పంచాయితీ, కేసలీ గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నివారణ కొరకు మినీ త్రాగునీటి రక్షిత ట్యాంక్ నిర్మాణం పనులను స్పెషల్ ఆఫీసర్ డి రవి పరిశీలించారు. 5000 లీటర్లు మినీ రక్షిత ట్యాంకు సామర్థం సుమారుగా రెండు లక్షల 50 వేల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మాణం పనులు చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ పాలనలో దేశం పార్టీ కార్యకర్తలుత్రాగునీటి సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఆ మేరకు స్పెషల్ ఆఫీసర్ పాచిపెంట (తహసిల్దార్) సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదన పంపి పనులకు శ్రీకారం చుట్టినట్లు దేశం కార్యకర్తలు పంటల భాస్కరరావు, ఆకుల శ్రీను ఆకులు సాయి లు తెలిపారు.

నిరుపేదకు తంగుడుబిల్లి గ్రామస్తుల ఆపన్న హస్తం



నెల్లిమర్ల, మే 12, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా రణస్థలం నుండి నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రామానికి ఉపాధి కోసం వచ్చి స్థిరపడిన బొద్దాన రామకృష్ణ కుటుంబీకులకు తంగడపల్లి గ్రామ పెద్దలు, గ్రామస్తులు కష్టకాలంలో ఆపన్న హస్తం అందించారు. బొద్దాన రామకృష్ణ కుమారుడు బొద్దాన మురళి(14) అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో తండ్రి రామకృష్ణ చేతిలో చిల్లి గవ్వలేక వేదనతో సాయం కోసం ఎదురు చూశాడు. రామకృష్ణ కుటుంబీకుల పరిస్థితిని గమనించిన గ్రామస్తులు, ఉద్యోగులు, యువకులు స్పందించి సుమారు 30 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని విరాళాలుగా సమకూర్చి రామకృష్ణ అందజేశారు. దీంతోమురళి దహన సంస్కారాలను తండ్రి రామకృష్ణ, బంధువులు పూర్తి చేశారు. ఉపాధి కోసం వలస వచ్చి గ్రామంలో స్థిరపడిన బొద్దాన రామకృష్ణకు గ్రామస్తుల అందించిన ఆపన్న హస్తం పట్ల రామకృష్ణ కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర..

చీపురుపల్లి మే 12 ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మంగళవారం చీపురుపల్లి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర అంగ రంగా వైభవం గా జరిగింది. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ధర్మ రక్షక్ వర్మ గరివిడి కడగల శంకర్ మెరకముడిదాం ధర్మ రక్షక్ కుమారపు శ్రీను విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు మన్నెపూరి శ్రీనివాసరావు, రాజేష్ వర్మ, ముప్పిడి సంపత్ హిందూ సంఘ నాయుకులు యువత అధిక సంఖ్యలో పాలుగోన్నారు.

మహిళా సంఘాలు రుణ జీవనోపాదుల ప్రణాళికలు పరిశీలించిన సెర్ప్ అడిషనల్ సీఈఓ

గరివిడి మే,12 ప్రభాతవార్త

డ్వాక్రా మహిళా సంఘాలు ఋణ జీవనోపాదుల ప్రణాళికలకి సంబందించిన అంశాలను సెర్ప్ అడిషనల్ సీఈఓ రెడ్డి శ్రీరాములు నాయుడు పరిశీలించారు. గరివిడిలో పర్యటించిన ఆయన స్థానిక మదర్ థెరిస్సా గ్రామ సంఘం వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళికను ఆయన సిసి లాగిన్లో పరిశీలించారు. ఏ సభ్యురాలు ఎంత రుణం పొందాలి,ఫండ్ మ్యాపింగ్ ఈ విదంగా చేస్తున్నారో ఆయన క్షుణ్ణంగా పరిశీలిం చారు. సంఘాలు సభ్యులు, వెలుగు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ స్థాయి సిబ్బంది సంఘాలుకి రుణ జీవనోపాదులుపై చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ లింకేజీ డిపిఎం లక్ష్మీనాయుడు, ఏపీఎం ధన లక్ష్మీ, సిసి,విఓఏలు పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి..

- కిషోర్ బాలికలకు ఐసిడిఎస్ సూచనలు

చీపురుపల్లి మే 12 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల ప్రతి కిషోర్ బాలిక అవగాహన పెంపొందించుకోవాలని ఐసిడిఎస్ అధికారులు మంగళవారం నాడు కిషోర్ బాలికలకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కిశోర వికాసం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి సిడిపిఓ పి.నాగమణి, సూపర్వైజర్ పి శశికళ లు కోరారు. నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల పరిధిలో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా ఒకరిని ఒకరు తెలుసుకోవడం, బ్యాడ్ టచ్, గుడ్ టచ్ వంటి అంశాల పట్ల బాలికలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా జీవన నైపుణ్యాలు క్రియ అవగాహన ఆరోగ్యమేల తదితర అంశాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పి శశికళ, అంగన్వాడీ టీచర్లు బి రాము, వై రోజా పలువురు కిశోర బాలికలు విద్యార్థులు పాల్గొన్నారు..

జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా గొట్టాపు రేణుక



పార్వతీపురం, మే 12, ప్రభాతవార్త

మన్యం జిల్లా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలిగా గొట్టాపు రేణుకను నియమించారు. హైదరాబాద్ లోని బీసీ సంక్షేమ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వర రావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వై. నూకాలమ్మ, సెక్రటరీల సమక్షంలో గిట్టపు రేణుకకు మహిళా అధ్యక్షురాలి పదవిని అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లా కన్నం నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రేవల్ల తిరుపతి రావు, సాలూరు నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు పెంట తిరుపతి రావు, అలాగే బీసీ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టాపు రేణుక మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం, చట్ట సభల్లో బీసీలకు రావలసిన కోటా, రిజర్వేషన్ల కోసం అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. బీసీ మహిళల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. బీసీ సంఘం రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి గొట్టాపు రేణుక కృతజ్ఞతలు తెలియజేశారు.

అంగన్వాడిని తనిఖీ చేసిన కలెక్టర్ రామ సుందర్రెడ్డి



గజపతినగరం, మే 12, ప్రభాతవార్త

గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని గంట్యాడ మండల రామవరం3 అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కేంద్రంలో కనీసం ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, అంగన్వాడీ వర్కర్ కూడా విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా ఉన్నట్లు గుర్తించారు. కేంద్రం నిర్వహణలో విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించి నట్లు నిర్ధారణ కావడంతో, సదరు అంగన్వాడీ వర్కర్ను తక్షణమే విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందడంలో ఎటువంటి జాప్యం జరిగినా, విధుల్లో ఎవరైనా అలసత్వం వహించినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై జిల్లా వ్యాప్తంగా నిరంతరం నిఘా ఉంటుందని, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

శృంగవరపుకోట, మే 12, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి వేడుకలను మండల ప్రజలు మంగళవారం అత్యంత వైభోవంగా జరుపుకున్నారు.పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. పుష్పాలు, తమలపాకులతో స్వామి వారిని చక్కగా అలంకరించారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక స్వామి వారి ఆలయాలు వద్ద మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం భారీ ఎత్తున ఏర్పాటు చేశారు.మొత్తం మీద హనుమాన్ జయంతి వేడుకలను ప్రజల ఘనంగా జరుపుకున్నారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు వినూత్న రీతిలో పోలీసులు అవగాహన

గరుగుబిల్లి, మే 12, ప్రభాతవార్త:

పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ఆదేశాలు సూచనలు సలహాలు మేరకు ప్రజలకు రోడ్డు ప్రమాదాల పట్ల వినూత్న రీతిలో గరుగుబిల్లి పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ఈమేరకు స్థానిక ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని ఎర్రన్న గుడి జంక్షన్ లో రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని ఏర్పాటు చేసి వాటి పర్యవ సానాలు ఎలా ఉంటాయో అనే విష యంపై డెమో రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ రోడ్డు భద్రత,అవగా హన కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా మితిమీరిన వేగంతో ప్రయాణం చేయడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు ఏవిధంగా ఉంటాయో వాటి వలన జరిగే నష్టం ఏ విధంగా ఉంటుందో ప్రజలకు తెలియ జేసేందుకు ఎస్పి మాధవ్రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

నాటు వైద్యం ఆరోగ్యానికి చేటు

గరుగుబిల్లి, మే 12, ప్రభాతవార్త

నాటు వైద్యం, మూఢ నమ్మకాలతో దుష్ప్రభావాలు చోటు చేసుకుంటాయని పార్వతీపురం మన్యం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు అన్నారు. ప్రజల్లో విస్తృతంగా అవగా హన కల్పించే దిశగా"నాటు వైద్యానికో నమ స్కారం" పేరిట వినూత్న కార్యక్ర మంను గరుగుబిల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ పత్రికలను ప్రదర్శించి స్లోగన్స్ చేశారు. అనంతరం జరిగిన సమావే శంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఏవైనా కారణాలచే అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నాటు వైద్యం, పసరు మందులు వంటివి వాడకుండా ఉండాలని కోరారు. నాటు వైద్యం, పసరు, మూఢ నమ్మకాలలో ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు ఉండవని తద్వారా ముఖ్యమైన శరీర అవయవాలు ఇన్ఫెక్షన్ గురవుతాయన్నారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనలతో సూచించిన "నాటు వైద్యానికో నమస్కారం పేరిట" ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా వై. విజయ్ మోహన్,

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు

భోగాపురం: మే 12,(ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు మాణిక్య నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని రావాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో మాణిక్యం నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభించి, పాఠశాలల్లోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ ర్యాలీలో ఆయన పాల్గొని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. అలాగే గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కోట అమూల్యను మరియు ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి రెమిడీయల్ తరగతులను సందర్శించి, ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆత్మవిశ్వాసం నింపుతూ పరీక్షల్లో విజయం సాధించేలా పలు కీలక సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు రమణమూర్తి, బాలిపల్లి చంద్రమోళి, హెచ్ఎం ఎంఏ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, మాజీ సర్పంచ్ అప్పురభుక్త పైడి నాయుడు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

లక్కవరపుకోట, మే 12 ప్రభాతవార్త

మండలంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు అన్ని గ్రామాలలో భక్తులు భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్ కోట మేజర్ పంచాయతీలో గల పెద్ద హనుమాన్ విగ్రహం వద్ద గ్రామ పెద్దలు సంగం గోవిందరావు ఇతర గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అలాగే గ్రామం లోని యాత పేట వద్ద గల ఆంజనేయ స్వామి గుడి వద్ద పూజలు నిర్వహించడం జరిగింది రంగా రాయపురం మల్లి వీడు మార్ల పల్లి చందులూరు కొట్యాడ ఖాసాపేట లోని పోతల వాణి పాలెం తదితర గ్రామాలలో ఆంజనేయ స్వామి భక్తులు ప్రత్యేక పూజలు అన్న సమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సాయంత్రం పలు గ్రామాలలో స్వామి వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు మేల తాళాలుతో నిర్వహించడం జరిగింది హిందువుల ఆరాధ్య దైవం అయిన సీతారాముల కీ అత్యంత ప్రియభక్తుడు జ్ఞాన సీలుడు భక్త రక్షకుడు వీరాది వీరుడు చిరంజీవిగా ఆంజనేయ స్వామిని పిలుస్తూ ఆంజనేయ స్వామిని నమ్ముతారు.

ఘనంగాహనుమాన్ జయంతి వేడుకలు

డెంకాడ, ప్రభాతవార్త

మండలంలో రఘు మండ పినతాడివాడ పెద్ద తాడివాడ గ్రామాల్లో హను మజ్జయంతి వేడుకలు ఘనంగా జరిపారు, హనుమ పుట్టినరోజు కావడంతో ప్రజలంతా ఘనంగా జరుపు కున్నారు. తమకౌ చల్లగా చూడమని మొక్కులను తీర్చుకున్నారు. అలాగే ఆలయాల వద్ద పూజలు అన్నప్రసాద వితరణ కార్యక్ర మాలు స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని వితరణ చేశారు. హనుమాన్ అనుగ్రహానికి ప్రాప్తులయ్యారు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విజయనగరం జిల్లా, ఎ.పి | బంగారు ఆభరణములు బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, నోటీసులు పంపిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు సంబంధిత బ్రాంచ్ ఆవరణలో **తేది.29.05.2026, శుక్రవారం మధ్యాహ్నం 3 గం||లకు** బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి ప్రతికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. సదరు సెక్యూరిటీలు, బ్యాంకు విధానాల ప్రకారం, ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా, బ్యాంకు యొక్క విధానాలు మేరకు ఋణగ్రహీత ఖర్చులతో బ్యాంకు ద్వారా బహిరంగ వేలంలో వేయబడును.

కొత్తవలస బ్రాంచ్ (5736), ఫోన్: 97003 77457

క్ర.సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు	నికర బరువు
1	180451695753	వేదలపు రాంబాబు, తండ్రి: వేదలపు అప్పారావు, రామలింగాపురం, దివాడ పోస్ట్, కొత్తవలస, విజయనగరం-535183.	84.55 గ్రా||	81.00 గ్రా||

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు **రూ.25,000/-** ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించిన వ్యక్తిని మాత్రమే ఆక్షన్ హాలులోకి అనుమతించబడును. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్ టి మరియు ఇతర ట్యాక్సు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్ను సంప్రదించవలెను.

తేది: 12.05.2026, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

13 -5Pg9th cheli.qxd:13 -5Pg9th cheli.qxd 1/1/02 6:24 AM Page 1

నిద్రలో పట్టే చెమటకు..

వేడి వాతావరణం, గాలి ప్రసరణ సరిగ్గా లేకపోవడం, ఒంట్లో వేడి ఎక్కువగా ఉండడం.. ఇలాంటప్పుడు చెమటలు పట్టడం సర్వసాధారణం. అయితే కొంతమందికి వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ రాత్రుళ్ల నిద్రలో విపరీతంగా చెమటలు పడుతుంటాయి. చిన్న సమస్యే కదా అని చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఇది వివిధ రకాల అనారోగ్యా లకు సంకేతమని హెచ్చరిస్తున్నారు నిపుణులు. సమస్య తీవ్ర రూపం దాల్చకముందే మేల్కొని వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమమని

చెబుతున్నారు. మరి ఇంతకీ రాత్రుల్లు ఉన్నట్లుండి చెమటలు ఎందుకుపడతాయి?తెలుసుకుందాం..

ఇవి కారణం కావచ్చు!...
రాత్రుళ్ల నిద్రలో చెమటలు పడుతున్నాయంటే కొన్ని ఆరోగ్య సమస్యలు అందుకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు.

హైపర్ థైరాయిడిజం.... థైరాయిడ్ గ్రంథి జీవక్రియలతో పాటు ఇతర శారీరక విధులు నిర్వర్తించడంలో సమర్థంగా పనిచేస్తుంది. అయితే ఇది అత్యంత చురుగ్గా మారినప్పుడు హైపర్ థైరాయిడిజం బారిన పడతాం. ఫలితంగా శరీరం వేడికి తట్టుకోలేక చెమటలు పడుతుంటాయి.

ఒత్తిడి, ఆందోళన... ఉన్నట్లుండి ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళనలకు గురవుతాం. వాటి ప్రభావం మెదడు, శరీరంపై పడుతుంది. నిద్రలో చెమటలు పట్టడానికి ఇదీ ఓ కారణమే !

మానసిక రుగ్మతలు : కొన్ని రకాల మానసిక రుగ్మతలున్నప్పుడు మనసులో ఒక రకమైన యాంగ్జైటీ, ఆందోళన మొదలవుతుంది. ఇది నిద్రలో చెమటలు పట్టేలా చేస్తుంది.

మెనోపాజ్... 40 దాటిన మహిళల్లో రాత్రుళ్ల నిద్రలో చెమటలు పడుతున్నాయంటే. వారు మెనోపాజ్‌కు చేరువవుతున్నారనడానికి సూచనగా భావించ వచ్చంటున్నారు నిపుణులు. టివి/హెచ్ఐవి, లుకేమియా.. వంటి సమస్యలు న్నప్పుడు ఉన్నట్లుండి శరీరంలో ఉష్ణోగ్రత పెరిగి పోతుంటుంది. ఇది రాత్రుళ్ల చెమటకు దారి తీస్తుంది. యాంటీ డిప్రెసెంట్స్, యాంటీ రెట్రోవైరల్స్ హైపర్‌టెన్షన్ మందులు వాడడం వల్ల చెమట గ్రంథుల్ని నియంత్రించే మెదడు భాగాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా నిద్రలో చెమటలు పడుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు మితిమీరి తీసుకోవడం వల్ల కూడా రాత్రుళ్ల చెమటలు పట్టే అవకాశం ఎక్కువంటున్నారు నిపుణులు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే !..
అయితే రాత్రి పూట నిద్రలో చెమటలు పట్టడమనేది తరచూ తలెత్తినా, దీంతో అసౌకర్యంగా అనిపించినా ఆలస్యం చేయకుండా నిపుణుల్ని సంప్రదించాలి. తద్వారా సమస్యేంటో తెలుసుకొని.. చికిత్స తీసుకోవాలి. దీంతో పాటు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు. మెనోపాజ్‌కు దగ్గరవుతున్న, మెనోపాజ్‌లో దశలో ఉన్న మహిళలు ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో మసాలా, కారం.. వంటివి దూరం పెట్టాలి. బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల కూడా రాత్రుళ్ల చెమట సమస్యను తగ్గించుకోవచ్చు. ఇందుకోసం నిపుణుల సలహా మేరకు పోషకాహారం తీసు కుంటూనే.. వ్యాయామాలు చేయడం ముఖ్యం. కెఫీన్, మసాలాలు, కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు, చాక్లెట్.. వంటి వాటిని ఎంత దూరం పెడితే అంత మంచిది. నిద్రించే ప్రదేశం చల్లగా ఉండేలా చూసుకోవాలి. అలాగే చల్లదనాన్ని పంచే పరుపులు, దిండ్లకు ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. కొన్ని రకాల మందుల వల్ల ఈ సమస్య ఎదురవుతోందని గమనిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర మందులేవైనా వాడచ్చేమో నిపుణుల్ని అడిగి సలహా తీసుకోవడం మంచిది. మానసిక ఒత్తిళ్ల, ఆందోళనల్ని తగ్గించుకునేందుకు నిచ్చిన పనులు చేయడం, ఆహారంలో అవసరమైన మారునపలు చేసుకోవడం మంచిది. □

తల్లికి బిడ్డలంతా సమానమే !

ఏ ఇంట్లో అయినా రెండు వరుస కాన్పుల్లో పుట్టిన ఎడ పిల్ల, కుడి పిల్ల ఉంటే వాళ్లిద్దరికీ అస్సలు పడిచావదు. మధ్యలో ఆ తల్లికి ఎన్నో సమస్యలు వస్తుం టాయి. ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూ తగాదాలే. 'అన్ననే నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూను తుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రు లదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే.. తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చు కోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది. ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు. అమ్మా నాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీ స్తాయి. పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొవ్వులు ఇద్దరివైపూ ఉ ంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధరణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. □

'వాము'తో ఆరోగ్యం

ఈ రోజుల్లో చాలామంది అజీర్తి, దగ్గు.. వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా ట్యాబ్లెట్లతో తగ్గించుకుంటున్నారు. అయితే వీటిని తరచూ వాడడం ఆరోగ్యకరం కాదు. కాబట్టి వంటింట్లో లభించే వాముతో ఇలాంటి చిన్న అనారోగ్యాల్ని ఇట్టే దూరం చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం..

అసిడిటీకి దూరంగా...
అసిడిటీతో బాధపడుతున్నారా? అయితే.. గిన్నెలో ఒక గ్లాసు నీళ్ల పోసి అందులో ఒక టీస్పూన్ వాము, ఒక టీస్పూన్ జీలకర్ర.. వేసి బాగా మరిగించాలి. అసిడిటీతో బాధపడు తున్నప్పుడు ఈ మిశ్రమాన్ని తాగితే సమస్య నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది.

గుండెకు రక్షణ ... వాములో ఉండే నియాసిన్ గుండె సంబంధిత సమస్యలు దరి చేరకుండా కాపాడు తుంది.కొంచెం వామును నీళ్లలో వేసి మరిగించి రోజూ పరగడు పున తాగితే గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి.

బాలింతలకు మేలు ! ...
గర్భం దాల్చిన మహిళలకు, పాలిచ్చే తల్లులకు వాము చాలా ఉపయోగపడుతుంది. కడుపుతో ఉండే మహిళలకు సాధారణంగా ఎదురయ్యే మలబద్ధకం, అజీర్తిని ఇది దూరం చేస్తుంది. అలాగే బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది.

దగ్గు నుంచి ఉపశమనం ...
వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ ఫంగల్.. మొదలైన గుణాల వల్ల దగ్గు, ఆస్తమా.. వంటి ఆరోగ్య సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. అలాగే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థ్రైటిస్ వల్ల ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

నోరు శుభ్రంగా... వాము నూనెను టూత్‌పేస్ట్‌ల్లో, మౌత్ వాష్‌ల్లో వాడతారు. ఇది నోటిలోని బ్యాక్టీరియాతో పోరాడి నోటి నుంచి దుర్వాసన రాకుండా చేస్తుంది. అలాగేకొద్దిగా వామును నోట్లో వేసుకుని నమిలినా ఫలితం ఉంటుంది. నెలసరి సమయంలో చాలామంది మహిళలకు కడుపునొప్పి రావడం సహజం. అలాంటి సమయంలో వేయించిన వామును పాలలో కలిపి, వేడి చేసుకుని తాగినా ఫలితం ఉంటుంది. వామును కూరలు, పకోడీలు, పరాటాలు, చపాతీలు, మొదలైన ఆహార పదార్థాల తయారీలో వాడితే అటు రుచికి రుచి.. ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. వాము నూనెను కీళ్ల నొప్పులున్న చోట రాస్తే నొప్పి తగ్గిపోతుంది. వాము వేసి మరిగించిన నీటిని గోరువెచ్చగా అయ్యేదాకా పక్కన పెట్టాలి. ఆపై ఈ నీటితో పుక్కిలిస్తే పంటి నొప్పులు దూరమవుతాయి. గర్భవతులు వామును రోజూ తీసుకుంటే శరీరంలో రక్తం శుభ్రపడటంతో పాటు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. వామును రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల స్థూలకాయం, అధిక బరువు నుంచి విముక్తి పొందచ్చు. □

పప్పుల వడ

కావలసినవి : పచ్చి శనగపప్పు, పెసరపప్పు, మినపప్పు, ఎర్ర కందిపప్పు, అల సందలు–అర కప్పు చొప్పున, నువ్వులు– పావు కప్పు, ఉప్పు– తగినంత, ఉల్లిపాయ ముక్కలు కప్పు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద– రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు– అరకప్పు, నూనె– వేయించేందుకు సరిపడా.

తయారీ : అన్ని రకాల పప్పులనూ నాలుగు గంటలు నానబెట్టి, దోశపిండిలా మరీ మెత్తగా కాకుండా.. కాస్త బరకగా రుబ్బు కోవాలి. అందులో ఉప్పు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద, ఉల్లిపాయ ముక్కలు, కొత్తి మీర తరుగు వేసి కలపాలి. పిండిని చిన్న ఉండలుగా తీసుకుని, చేతిలో తట్టి వడలు చేసి కాగిన నూనెలో వేయిస్తే సరి. ఘుమఘుమలాడే ఆరు పప్పులు వడలు తయారైపోతాయి. □

విశ్వమే ఒక మాయ

ఈ సువిశాల విశ్వమే ఒక మాయ. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతూ వుంటుంది. అందుకే ఒక్కోచోట ఒక రకంగా వాతావరణం మారుతూ ఉంటుంది. మనకు పగలు అయినప్పుడు, కొన్ని చోట్ల రాత్రి అవుతుంది. మనకు వర్షం పడితే కొన్నిచోట్ల చల్లని గాలులు విస్తూ ఉంటాయి. ప్రకృతి అంతా ఒకే తీరుగా ఉండదు. ఇలా ఒక వాతావరణం అంటూ ఉండదు. ఈ విశ్వ మాయకు మానవుడు అలవాటు పడుతున్నాడు. జీవన శైలి కూడ ఒక్కో చోట ఒక్కొక్క తీరుగా ఉంటుంది.మన ఆచారాలు, సంప్రదాయాలు ఒక రకంగా ఉంటాయి. పరాయి దేశస్తులవి వేరే విధంగా ఉంటాయి. అయితే చాలా దేశాలలో భారత్‌నే ఇష్టపడుతున్నారు. ఆస్తికులు కావొచ్చు నాస్తికులు కావొచ్చు మారుతున్న కాలానికి అబ్బుర పడవల సిందే. ఆస్తికులు అయితే ఇదంతా దైవలీల అంటారు. నాస్తికులు మాత్రం దీనితో ఏకీభవించరు . ఇది దైవలీల ఎలా అవుతుంది, అంటూ పలు రకాలుగా మాట్లాడుతూ, భూగోళంలో మార్పులు జరుగుతూ ఉంటాయి. సైన్స్ అభివృద్ధి చెందింది అంటూ ఘర్షణకు దిగుతారు. విశ్వం ఒక మాయ అంటే, కాదు అంటారు. ఆకాశంలో మార్పులు, నక్షత్రాలు, చంద్రుడు, సూర్యుడు వగైరా అంతా దైవ కృప అంటూ తమ వాదన సాగిస్తారు ఆస్తికులు. దీనికి ఎంత మాత్రం ఒప్పుకోరు నాస్తికులు.వాదనలు, తర్జన భర్జనలు ఎలా ఉన్నా వాస్తవానికి విశ్వంలో మార్పులు సహజం. ఆ మార్పులు వ్యక్తి జీవన విధానానికి తగ్గట్లుగా మానవుడు నడచు కుంటున్నాడు. నిజానికి ఒక్కో దేశంలో ఒక్కో వాతావరణం ఉన్నప్పుడు మనమే ఇదంతా భగవంతుని లీల అంటూ ఉంటాం. ఆ మాటలు విన్న నాస్తికులు మాత్రం ఇది ప్రకృతి మార్పు అంటారే కాని దైవ లీల అని మాత్రం అనరు. వాళ్ళు ఎంత మాత్రం దైవం అనే మాట ఎత్తరు. మానవుని మేధస్సుతోనే ఇలా జరుగుతోంది. దైవానికి ఇక్కడ స్థానమే లేదు అని ఖరా ఖండిగా చెబుతారు. మానవ శక్తి ముందు దైవ శక్తి ఎందుకు కొరగాదు అంటూ మానవునికే ప్రథమ స్థానం ఇస్తారు. ఆ ప్రథమ స్థానం దైవం ఇచ్చిందే అని ఆస్తికుల భావన. మార్క్స్ చెప్పినట్లు చారిత్రక గతి తార్కిక భౌతిక వాదం ఉంది అనేది వీరి ఆలోచన. ఏది ఏమైనా విశ్వం అనేది ఒక మాయ లోకం అది అందరూ భావించ వలసిందే.ఆ మాయ లోకంలో మానవులందరూ పావులు. మాయ లోకానికి అనుగుణంగానే మానవులు నడచుకుంటారు.

- కనుమ ఎల్లారెడ్డి.

'దూరదర్శని' అందరి మనసులను హత్తుకుంటుంది: కార్తికేయ కొమ్మి

సువిక్షిత్, గీతికా రతన్ జంటగా ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందు తోన్న ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ 'దూరదర్శిని'. కలిపింది ఇద్దరిని ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని పనులను పూరి చేసుకున్న ఈ చిత్రం మే 15న విడుదల కాబోతుంది.

మీ నేపథ్యం ఏమిటి?
ఇంతకు ముందు నేను సాధ్యం, వసూల్ రాజా, లక్ష్మీ బాంబ్ సినిమాలకు దర్శకత్వం చేశాను. నేను కొత్తవాళ్లతో చేసిన తొలి ప్రాజెక్ట్ ఇది.

దూరదర్శని కథ ఏమిటి?
కథగా చెప్పుకుంటే పేరెంట్స్ చాయిస్, సొసైటీ చాయిస్, పిల్లల చాయిస్.. వీటి మధ్య ఉండే క్లాష్.. ఈ చిత్ర కథాంశం. చిత్రలహరి టైమ్ పిరియడ్ మిస్ అయిన వారికి. ఆ టైమ్‌లో చిత్రలహరి అనుభూతిని పొందిన వారికి ఈ సినిమా పూర్తి సంతృప్తి నిస్తుంది. చిత్రలహరి గురించి అందరూ ఎలా వెయిట్ చేసే వారు.. **ఇటీవల తిమ్మరాజు పల్లి టీవీకి అనే సినిమా వచ్చింది ఆ సినిమాతో ఏమైనా పోలికలు ఉంటాయా?**
కథ విషయంలో ఆ సినిమాకు ఈ సినిమాకు సంబంధం లేదు. ఇది కంప్లీట్ ఎమోషన్ సినిమా. ఫాదర్, సన్‌కు మధ్య ఉన్న ఎమోషన్.. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం మీ హృదయాలకు హత్తుకుంటుంది.

అరుణాచలంలో బిక్షాటన చేస్తున్న ఓ వ్యక్తి జీవిత కథ ఈ సినిమా అంటున్నారు?
ఆంధ్రా లో జరిగిన ఒక రియాల్ ఇన్‌సిడెంట్ ఇది. ఇప్పుడు ఆ వ్యక్తి అతను అరుణాచలంలో ఉన్నాడు. అతని జీవితంలో జరిగిన కథను స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను తయారుచేశాం. ఆయనతో మాట్లాడినప్పుడు ఆయన చెప్పిన లైఫ్ స్టోరియే సినిమా ఇది. ఆయన సొంత కొడుకు వల్ల ఆ పెద్దాయన బిక్షాటన చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది అనేది ఈ కథ. యదార్థ సంఘటన చుట్టు అల్లుకున్న కథ ఇది.

సాధారణంగా ఇలాంటి లవ్‌స్టోరీస్‌కు పతాక సన్నివేశాలు హైలైట్ అవుతుంటాయి? ఈసినిమాలో పతాక సన్నివేశాలు ఎలా ఉంటాయి?
ఈ సినిమా పతాక సన్నివేశాలు అందర్ని ఆలోచింపజేస్తాయి. సినిమా చూసిన వచ్చిన తరువాత ఆ ఫీల్ మిమ్ములను వదిలివెళ్లదుఖి అన్నారు.అందరూ ఓ మంచి సినిమా చూశామన్న అనుభూతితో థియేటర్ నుంచి బయటికొస్తారు.

హీరో, హీరోయిన్ చనిపోతారని చెప్పారు. ఎందుకని? ఇలా చెబితే సినిమాపై ఆసక్తి తగ్గుతుంది కదా?
స్క్రీన్‌ప్లేలో ఉండే మ్యాజిక్ ఇది. ఫైనల్‌గా ఎలా హ్యాపీ ఎండింగ్ అనేది ఉంటుంది. ఓవరాల్‌గా తల్లిదండ్రుల ఎమోషన్ బాగా కనెక్ట్ అవుతుంది.

హీరో, హీరోయిన్ పర్‌ఫార్మెన్స్ ఎలా ఉంటుంది?
కొత్తవాళ్లతో చేసే అవకాశం రావడం థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ మూవీకి హీరో, హీరోయిన్ పర్‌ఫార్మెన్స్ హైలైట్‌గా ఉంటుంది. వాళ్ల నటనతో సినిమాను మరో మెట్టు ఎక్కించారు.

మీ తదుపరి చిత్రం?
ఆగస్టులో ఓ పెద్ద ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించబోతున్నాను

తార

"SYSTEM" ట్రైలర్ విడుదల

ప్రైమ్ వీడియో తమ కొత్త ప్రైమ్ ఒరిజినల్ సినిమా"SYSTEM"ట్రైలర్‌ను విడుదల చేసింది. కోర్ట్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో పవర్, న్యాయం మధ్య జరిగే పోరాటాన్ని ఆసక్తికరంగా చూపించారు. ఈ చిత్రానికి అశ్విని అయ్యర్ తివారి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సోనాక్షి సిన్హా, జ్యోతిక, అశుతోష్ గోవరికర్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా మే 22 నుంచి ప్రైమ్ వీడియోలో మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో స్ట్రీమింగ్ కానుంది. ట్రైలర్‌లో నేహా అనే యువ లాయర్ పాత్రలో సోనాక్షి సిన్హా కనిపించారు. తన తండ్రిలా ఫర్మ్‌లో పార్ట్నర్ కావాలని ఆశపడే ఆమె, తన ప్రతిభను నిరూపించు కోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో కోర్ట్ స్టెనోగ్రాఫర్ సారిక పాత్రలో నటించిన జ్యోతికతో కలిసి పని చేస్తుంది. అయితే సారికకు కొన్ని గోప్యమైన ఉద్దేశాలు కూడా ఉంటాయి. కోర్ట్ సన్నివేశాలు, భావోద్వేగాలు, ఆలోచింపజేసే డైలాగు లతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది."పవర్ ముందు నిజం నిలబడగలదా? న్యాయం గెలుస్తుందా?" అనే ప్రశ్నను సినిమా ప్రధానంగా చూపించబోతోంది. దర్శకురాలు అశ్విని అయ్యర్ తివారి మాట్లాడుతూ, నిజ జీవితానికి దగ్గరగా ఉండే కథతో ఈ సినిమా రూపొందిందని తెలిపారు. అలాగే సోనాక్షి సిన్హా, జ్యోతిక ఈ చిత్రం తమ నటనకు కొత్త సవాల్‌గా నిలిచిందని చెప్పారు. ప్రేక్షకులను ఆలోచింపజేసే కథలను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లడంలో ప్రైమ్ వీడియో మంచి వేదిక అని ఆమె అభిప్రాయపడ్డారు.

రిలీజ్‌కు సిద్ధమైన 'ఆర్ కే దీక్ష'

ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లపై డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం 'ఆర్ కే దీక్ష'. డి.ఎస్ రెడ్డి సమర్పణ లో రూపొందిన ఈ చిత్రంలో ఢీ, జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్లుగా నటించగా, కిరణ్ హీరోగా కనిపించనున్నారు. తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 12న గ్రాండ్ థియే ట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మా 'ఆర్ కే దీక్ష' సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. యాక్షన్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో సెన్సార్ వారు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేశారు. పెద్దగా కట్స్ లేకుండా సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులకు ధన్యవాదాలు. ఈ సినిమా చాలా బాగా వచ్చింది.అక్స ఖాన్ ఈ చిత్రంలో డ్యాన్సర్ పాత్రలో కనిపిస్తుంది. ఆమెపై తెరకెక్కించిన 'నంది నంది' పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రోహిత్ శర్మ నెగెటివ్ రోల్‌లో నటించారు. హీరో కిరణ్ మాట్లాడుతూ – నేను ఇప్పటికే పలు చిత్రాల్లో నటించాను. ప్రస్తుతం మూడు పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నాను.

'వీరభద్రుడు' మే 14న రిలీజ్

'వీరభద్రుడు' థియేటర్స్‌లో ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో సూర్య అన్నారు. 'వీరభద్రుడు' లాంటి క్యారెక్టర్‌ను అన్నయ్య మాత్రమే చేయగలరు. ఇలాంటి సినిమాలు థియేటర్‌లోనే చూడాలి హీరో కార్తి తెలిపారు.

సూర్య మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'వీరభద్రుడు' త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. మే 14న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో హీరో కార్తి, డైరెక్టర్ వెంకీ అట్లూరి, నిర్మాత సుప్రియా యార్లగడ్డ పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో సూర్య మాట్లాడుతూ.. నేను ఇక్కడికి వచ్చిన ప్రతిసారి చాలా అదృష్టవంతుడిగా భావిస్తాను. నాకు తెలుగు అంత బాగా రాకపోవచ్చు.. కానీ తెలుగు వారి మనసు మాత్రం నాకు బాగా తెలుసు. సుప్రియతో మాకు ఎప్పటినుంచో చాలా మంచి స్నేహం ఉంది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమాను రిలీజ్ చేయడం చాలా గౌరవంగా భావిస్తున్నాం. హీరో కార్తీ మాట్లాడుతూ.. మీ ప్రేమకి హృదయపూర్వక కృతజ్ఞతలు. షూటింగ్ జరుగుతుండగా ఇక్కడ రోలెక్స్ ఉన్నారని చెప్పారు. డైరెక్టర్ వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. ఒక డివైన్ ఎలిమెంట్‌తో పాటు సోషల్ యాంగిల్‌ను అద్భుతంగా మిక్స్ చేసి ఆర్.జే. బాలాజీ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు

'రమణి కళ్యాణం' టీజర్ లాంచ్

సూర్య వశిష్ట, దీప్షిక హీరో హీరోయిన్స్‌గా విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఎమోషనల్ డ్రామా రమణి కళ్యాణం. క్రైట్స్ క్రియేటివ్స్ బ్యానర్ పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి. శ్రీనాథ్ పసుపు లేటి, సంజయ్ వెంపరాల నిర్మిస్తు న్నారు. కోర్ట్ మూవీ ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ని సహజనటి జయసుధ లాంచ్ చేశారు.టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సహజనటి జయసుధ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ఈ సినిమా నిర్మించిన నిర్మాతలకు అభినందనలు. ఈ సినిమాలో హీరో, హీరోయిన్‌లు అద్భుతంగా నటించారు. విజయ్ చాలా ప్యాషన్‌తో ఈ సినిమాను తీశాడు. ఇది ఒక బ్యూటిఫుల్ ఫిల్మ్. ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల్లో కూడా చాలా మంచి సినిమాలు వస్తున్నాయి.'రమణి కళ్యాణం' కూడా అలాంటి మంచి సినిమా. హీరో, హీరోయిన్‌లు చాలా నేచురల్‌గా పెర్ఫార్మ్ చేశారు. మ్యూజిక్ కూడా చాలా అద్భుతంగా వచ్చింది. నేను ఈ సినిమా చూశాను. ఇది ఒక మంచి ఫీల్‌గుడ్ మూవీ. మే 22న ఈ సినిమా విడుదల అవుతోంది. అందరూ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను, హీరో సూర్య వశిష్ట మాట్లాడుతూ.. రమణి కళ్యాణం అనే టైటిల్‌లోనే మంచి పాజిటివ్ ఎనర్జీ ఉంది. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. మా డైరెక్టర్ ఈ సినిమాను ప్రాణం పెట్టి చేశారు.హీరోయిన్ దీప్షిక చంద్రన్ మాట్లాడుతూ..ఈ సినిమా మే 22న థియేటర్స్‌లోకి వస్తోంది. ఇది ఒక అద్భుతమైన కథ. ఇందులో చూపులేని అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. అది సవాల్ తో కూడుకున్న పాత్ర. ఈ సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ విజయ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. . ఇది మంచి టీమ్ సపోర్ట్‌తో చేసిన సినిమా. ఈ కథను నమ్మి పనిచేసిన అందరికీ థ్యాంక్స్.

జూన్ 19న వస్తున్న 'బాలన్ ది బాయ్'



గ్రాండియర్ ఫిలిం మేకింగ్‌కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా "బాలన్ ది బాయ్". ఈ చిత్రానికి "ఆవేశం" ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్‌తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. జూన్ 19న హిందీతో పాటు మలయాళం, తెలుగు, కన్నడ, తమిళంలో "బాలన్ ది బాయ్" చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు.'బాలన్ ది బాయ్' సినిమా ప్రఖ్యాత కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో ప్రదర్శితం కానుంది. ఈ నెల 14న కేన్స్ ఫిలిం ఫెస్టివల్ బిజినెస్ వింగ్ అయిన మార్ష్ డు ఫిలింలో "బాలన్ ది బాయ్ " స్క్రీనింగ్ జరగనుంది. గ్లోబల్ సినిమాకు వేదికైన కేన్స్ స్క్రీనింగ్ కు ముందే మేకర్స్ ఈ చిత్ర విడుదల తేదీని ప్రకటించడం విశేషం. మన నేటివిటీతో సాగే కథా కథనాలతో యూనివర్సల్ గా ప్రతి ఆడియెన్ మనసును హత్తుకునే భావోద్వేగాలతో ఈ చిత్రాన్ని దర్శకుడు చిదంబరం తెరకెక్కిస్తున్నారు. థియేటర్స్‌లో తప్పక చూడాల్సిన చిత్రమిది అంటూ మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.

ఉత్తమ నర్సుగా కొర్లాపు సుజాత

రణస్థలం, మే 12 ప్రభాతవార్త :
ప్రపంచ నర్సుల దినోత్సవం (ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి) సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన నర్సులకు అందజేసిన ఉత్తమ నర్స్ అవార్డుకు రణస్థలం మండలంలో కొండములగాం సామాజిక ఆరోగ్య కేంద్రం (సి హెచ్ సీ) స్టాఫ్ నర్స్ కొర్లాపు సుజాత ఎంపికయ్యారు. శ్రీకాకుళం రిమ్స్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రశంసాపత్రాన్ని ఆమె రిమ్స్ సూపరెండెండెట్ డాక్టర్ ప్రసన్న కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. రోగుల పట్ల ఆమె చూపుతున్న అంకితభావం, నిరంతర సేవలను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబర్ (న్యూఢిల్లీ) విజయ్ భారతి సాయని, డీఎంహెచ్ఓ డాక్టర్ అనిత, జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహన్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సుజాతను సీ హెచ్ సీ వైద్యులు, సిబ్బంది అభినందించారు.

కిషోర బాలికలకు అవగాహన

కోటబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త :
కిషోర బాలికలకు శారీరక, ఆరోగ్య సమస్యలు, వారి రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలపై జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి.సీతారాములు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలో గల నిమ్మాడ, రాజపురం, వెంకటాపురం, తులసిపేట గ్రామాల్లో ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జూన్ 12 వరకు ప్రతి మంగళ, శుక్రవారాలలో ఆంగన్వాడీ కేంద్రాలలో బాలికలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. సమావేశంలో అంగన్వాడీ సూపర్ వైజరు వై.ఉషశ్రీ, మహిళా సంరక్షణ కార్యదర్శి రామలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు యం.లక్ష్మి, డి.కామేశ్వరి, కె.ఈశ్వరమ్మ, పి.సుకన్య, కె.సంధ్యారాణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభించిన జిల్లా కబడ్డీ అధ్యక్షులు వెంకన్న చౌదరి

పలాస, మే 12 ప్రభాతవార్త
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ జెడ్పీహెచ్ఎస్ గ్రౌండ్‌లో కుమార్ టీ పాయింట్ వారి సారథ్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పోటీలను జిల్లా కబడ్డీ అధ్యక్షులు వెంకన్న చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి క్రీడాకారులతో పరిచయం చేసుకుని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీలను అందజేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో యువత ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గోశాల నిర్మాణానికి తిరుపతిరావు భారీ విరాళం

పాతపట్నం, మే 12 ప్రభాతవార్త :
ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం పాతపట్నంలో వెలసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాల నిర్మాణ పూర్తి ఖర్చును ప్రముఖ హాస్పిటల్ కార్తికేయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ వాడ తిరుపతిరావు విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నేతృత్వంలో నియోజకవర్గంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ సేవా కార్యక్రమానికి స్వచ్ఛందంగా తమవంతుగా ముందుకు వచ్చినట్లు తిరుపతిరావు స్పష్టం చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి, గోసంరక్షణకు ఇంతటి భారీ విరాళం ప్రకటించిన వాడ తిరుపతిరావుకి ఆలయ కమిటీ తరపున, భక్తుల తరపున సన్యాసిరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కంచమ్మ తల్లి కోలాటం సేవ

కంచిలి, మే 12 ప్రభాతవార్త :
హనుమాన్ జయంతి సందర్భంగా కంచిలిలో కంచమ్మ తల్లి కోలాటం సేవా సభ్యులు కోలాటం నృత్యం చేశారు. కాలనీవాసుల కోరిక మేరకు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద కోలాటం నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు. కంచమ్మ తల్లి కోలాటం సేవా సభ్యులు పిలిచిన వెంటనే దైవ కార్యక్రమంలో పాల్గొని నృత్యాలు చేస్తూ అందరినీ అలరించడంతో పలువురు కమిటీ సభ్యులు కోలాటం సభ్యులను అభినందించారు.

వాడవాడల్లో హనుమాన్ జయంతి వేడుకలు

కోటబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త :
మండలంలో అన్ని హనుమాన్, శ్రీరామమందిరాల్లో ఆయా గ్రామాల ప్రజలు భక్తులు మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామి వారికి తమలపాకులు, నిమ్మకాయల దండలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం నిమ్మాడ జంక్షన్ వద్ద హనుమాన్ ఆలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హనుమాన్ జయంతి సందర్భంగా మండలం గంగరాం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, భజన కాలక్షేపంతోపాటు మధ్యాహ్నం సుమారు 3వేలు మందికి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల పోలిట్ బ్యూరో సభ్యులు సుంకరి గణపతి, అలయకమిటి సభ్యులు టెంక భాస్కరరావు, మల్లేష్, రాంబాబు, చిన్నారావు, సుంకరి మురళి, సుంకరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రేవ్ కేసుల దర్యాప్తు వేగవంతం: ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

పలాస, మే 12 ప్రభాతవార్త :
వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, కాశీబుగ్గ మరియు టెక్కలి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయాలను వార్షికంగా తనిఖీ చేసి పలు ముఖ్యమైన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది నుండి గౌరవ వందనం అందుకున్న జిల్లా ఎస్పీ ఆయా సబ్ డివిజన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, ఛార్జ్‌షీట్ల దాఖలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా సమీక్షించారు. కేసుల ఫైళ్లను పరిశీలించి,పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. రౌడీషీటర్లకు క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని, నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలును వేగవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా కాశీబుగ్గ డీఎస్పీ టి.భవాని,టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త :
ప్రస్తుత వేసవి దృష్యా గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాటిని పరిష్కరించాలని పలువురు ఎంపీటీసీలు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో సంబంధిత అధికారులను ప్రశ్నించగా ప్రస్తుతం ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారులు ఉన్నారని ఎక్కడైన త్రాగునీటి సమస్య ఉంటే వారికి చెబితే వెంటనే సమస్య పరిష్కారిస్తారని ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ వివరించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సీడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తుందని కావాల్సిన రైతులు మీకు సంబందించిన రైతు సేవాకేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వర రావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైస్ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, ఏవో నారాయణరావు, ఎంపీటీసీలు నంబాళ రాజశేఖర్, హనుమంతు గోవిం దరావు, చుక్క లోకనాథం పాల్గొన్నారు.

ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్న డి ఈ ఓ

జలుమూరు, మే 12 ప్రభాతవార్త :
జలుమూరులో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవిబాబు మంగళవారం పాల్గొన్నారు. జలుమూరు నుండి చల్లవానిపేట వరకు పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందినందున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని 18 పాఠశాలలకు చెందిన అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్, పెన్‌లు డి ఈ ఓ ఏ రవిబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు.

ప్రజల రక్షణే పోలీసుల ధ్యేయం

- పార్వతీపురం మన్యం జిల్లా పోలీసుల కీలక సూచనలు

వీరఘట్టం, మే 12 ప్రభాతవార్త :
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజారక్షణను దృష్టిలో ఉంచుకుని పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులు పలు కీలక సూచనలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ మరియు మహిళల భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత ప్రాణ రక్షణ వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం నిబంధన మాత్రమే కాదని, మీ ప్రాణాలకు రక్షణ కవచమని పోలీసులు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల పట్ల హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా గంజాయి వంటి అలవాట్ల వల్ల జీవితాలు నాశనం చేసుకుకోవద్దని పోలీసులు హెచ్చరిం చారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో ముందుకు సాగాలని, మత్తు పదార్థాల విక్రయాల గురించి సమాచారం ఉంటే 1972 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.మహిళల రక్షణకు శక్తి యాప్ మహిళలు మరియు చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 112 నంబర్‌కు డయల్ చేయడం లేదా యాప్‌లోని ఎస్ ఓ ఎస్ బటన్‌ను నొక్కడం ద్వారా తక్షణ పోలీసు సహాయం పొందవచ్చని వివరించారు.

చెరువుల భూగర్భంలో అక్రమ కట్టడాలు

సరుబుజ్జిలి,మే 12, ప్రభాతవార్త :
మండల కేంద్రం సరుబుజ్జిలి పంచాయతీలో గత కొద్ది ఏళ్ల క్రితం 7 నుండి 8 చెరువుల వరకు ఉండేవి. అవిక్రమేణా ఆక్రమణదారులు, అటు నాయకులు ఇటు అధికారుల అండదండలతో ఆక్రమణలు జరిపి ఆయా భూములకు పట్టాలు కూడా సృష్టించి సొంతం చేసుకున్నారు. మండల కేంద్రంలో గల నందికొండ పరిధి సర్వే నెంబర్ 37లో గల సిమ్మన్న చెరువు విస్తీర్ణం క్రమేనా కనుమరుదైపోతున్న పట్టించుకోని నాధుడే లేడు. దానిలో అనుమతులు లేని పక్కా అంతస్తుల కట్టడాలు నిర్మించుకుపోతున్న అధికారులు ముడుపులు అందుకుని చూసి చూడనట్టు పోతున్నారే తప్ప దానిపై చర్యలు తీసుకోవడం లేదు. ఈ సమస్యను స్థానికులు కలెక్టర్ వద్దకు తీసుకుని పోయిన కలెక్టర్ సిబ్బంది కూడా దీనిపై చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఇలా ప్రభుత్వ ఆస్తులను భూ అక్రమ దారులు ఆక్రమణలు జరుపుతుంటే రాబోయే రోజుల్లో ఏదైనా ప్రభుత్వ కార్యాలయం కట్టడం కావాలంటే స్థలము లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది అని స్థానికులు, స్థానిక నాయకులు ఎండ రామారావు అధికారులకు అధికారులకు ఫిర్యాదు చేస్తూ పత్రిక ప్రకటన పూర్వకంగా తెలియజేశారు.

8 మంది మందుబాబులకు జరిమానా

వీరఘట్టం, మే 12 ప్రభాతవార్త :
వీరఘట్టం మండలంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన 8 మంది వ్యక్తులను వీరఘట్టం పోలీసులు పట్టుకున్నారు. వీరికి పాలకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వారి ఎదుట ప్రవేశపెట్టారు. ఈ కేసును విచారించిన పాలకొండ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్.హరి ప్రియ ఒక్కొక్కరికి 2,500 రూపాయలు చొప్పున మొత్తం 8 మంది వ్యక్తులకు 20,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు స్థానిక ఎస్సై షణ్ముఖరావు మంగళవారం విలేకరులకు తెలిపారు.

ఫోటో స్టూడియోలో అగ్నిప్రమాదం - 5 లక్షల ఆస్థి నష్టం



పలాస, మే 12 ప్రభాతవార్త :
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పురుషోత్తపురం స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా మార్గంలో గల డిలైట్ ఫోటో స్టూడియోలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్టూడియో యజమాని మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో భోజనం కోసం స్టూడియోకు తాళాలు వేసి వెళ్లగా సుమారు 2 గంటల ప్రాంతంలో స్టూడియో లోపల నుండి పొగలు వస్తుండడం గమనించిన చుట్టుప్రక్కల ఉన్న దుకాణదారులు స్టూడియో యజమానికి ఫోన్ ద్వారా సమాచారమివ్వడంతో హుటాహుటిన స్టూడియో వద్దకు చేరుకున్న అతను తాళాలు తీసి చూడగా లోపల పెద్దఎత్తున అగ్ని కీలలు వ్యాపించి ఉన్నట్లు స్టూడియో యజమాని తెలిపాడు.సమాచారమందుకున్న అగ్నిమాపక దళం ఘటనాస్థలానికి చేరుకోగా అప్పటికే లోపల చాలావరకు కాలి బూడిదవగా, కంప్యూటర్లు, ఫోటో కెమేరాలు, జిరాక్స్ మిషన్‌తో పాటు విలువైన కంప్యూటర్ హార్డ్ డిస్కులు, ఫర్నిచర్ అగ్నికి ఆహుతయ్యాయని, సుమారు 5లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత ఫోటో గ్రాఫర్ బొంతల రమేష్ చెపుతూ వాపోయాడు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా వేడిమికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం చోటు చేసుకుని ఉండొచ్చని, కేసు నమోదు చేసుకుని నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు కాశీబుగ్గ ఫైర్ అధికారి సోమేశ్వరరావు తెలిపారు.

శ్రీరామ పంచక్షేత్రంలో రెడ్డి శాంతి ప్రత్యేక పూజలు

పాతపట్నం, మే 12 ప్రభాతవార్త :
హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పాతపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీరామ పంచక్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామ్ రామ్ గురుజీ రెడ్డి శాంతికి వేద ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

రూరల్, టౌన్ పోలీసు స్టేషన్లు, సరిహద్దు చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ

ఇచ్ఛాపురం, మే 12 ప్రభాతవార్త :
ఇచ్ఛాపురం మండలంలోని పురుషోత్తపురం వద్ద ఉన్న అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్, ఇచ్ఛాపురం రూరల్, టౌన్ పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద చేపడుతున్న వాహన తనిఖీలు, రాకపోకల పర్యవేక్షణ, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అప్రమత్తత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, నిషేధిత పదార్థాలు, మరియు ఇతర అక్రమ వస్తువుల రవాణాకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని హెచ్చరించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు నేర నియంత్రణలో అత్యంత కీలకమని, అక్రమ రవాణా, నేర కార్యకలాపాలు మరియు అనుమానాస్పద సంచారాన్ని అడ్డుకోవడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఇచ్ఛాపురం రూరల్ మరియు టౌన్ పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ, కంప్యూటర్ గది, కేసు ప్రాపర్టీ నిల్వ గది, రికార్డుల భద్రపరిచే గదులను పరిశీలించారు. పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలు, అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, వాటి భౌగోళిక స్వరూపం గురించి ఆరా తీశారు. రౌడీషీటర్లపై నిరంతర కౌన్సెలింగ్ నిర్వహించాలని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించి వెంటనే చర్యలు తీసుకోవాలని, గంజాయి అక్రమ రవాణా అరికట్టి చర్యలు చేపట్టి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అధికారులకు పలు ముఖ్య సూచనలు చేశారు.

యువకులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి



సంతబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త
యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని మరువాడ పంచాయతీ సామాజిక కార్యకర్త, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు చొక్కరి కృష్ణారావు అన్నారు. శ్రీ గారమ్మతల్లి గ్రామదేవత మహోత్సవ ఉత్సవాలు సందర్భంగా మరువాడ పంచాయతీ, యం.మరువాడ గ్రామంలో యువసేన యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న క్రికెట్ టోర్నమెంట్ కోసం, 15 వేల రూపాయల క్రికెట్ కిట్‌ను, మంగళవారం ఆ గ్రామంలో యువకులకు కృష్ణారావు అందజేశారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. యువసేన యూత్ అసోషియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త

ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

శ్రీకాకుళం, మే 12 ప్రభాతవార్త :
అభయాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా పెద్దపాడు గ్రామంలో వెలిసిన అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు, 10వ వార్షికోత్సవ వేడుకలు నక్క అప్పారావు చంద్రిక దంపతులు, ఆలయ ధర్మకర్త కుమారులు నక్క జ్యోతిభాస్కర్, నక్క సోమశేఖర్, నక్క రామసాయి కుమార్తెలు నక్క తేజస్వని నక్క స్నేహదీప్తి కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆంజనేయ విగ్రహానికి పంచామృత అభిషేకం, సహస్ర నామాలతో తమలపాకు పూజ నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు మాతాంగి స్వరార్చన బృందంచే భక్తి గీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

అగ్రికల్చర్ బీఎస్సీలో బంగారు పతకం సాధించిన కొల్లి మణి

కంచిలి, మే 12 ప్రభాతవార్త :
మండలం సామంత రామచంద్రపురం గ్రామానికి చెందిన సమాజ సేవకుడు కొల్లి మల్లేశ్వర రావు తమ్ముడు దివంగత ఆర్.ఎం.పి వైద్యులు కొల్లి శ్రీను కుమారుడు కొల్లి మణి అగ్రికల్చరల్ బిఎస్సీలో బంగారు పతకం సాధించాడు. మధ్యప్రదేశ్ భూపాల్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ గోల్డ్ మెడల్ సాధించినందుకు సోమవారం గవర్నర్ మంగు బై పటేల్ చేతుల మీదుగా మణి ఈ బంగారు పతకాన్ని అందుకున్నాడు. మణి ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు కంచిలి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుకొని తరువాత ఉన్నత విద్య కోసం సోంపేట గ్రామంలో గల ప్రైవేట్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది,కంచిలి గ్రామస్తులు,ఎస్ఆర్‌సిపురం గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కంచిలి, మే 12 ప్రభాతవార్త :
హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలో గల పలు హనుమాన్ దేవాలయాల్లో పూజ వేడుకలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కంచిలి బలియాపుట్టుగ కాలనీలో కొత్తకోట శేఖర్ ఇంటి వద్ద పూజ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నసంతర్పణ కార్యక్రమం జరుపుకున్నారు. పురుషోత్తపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మఠం కంచిలి, బలియాపుట్టుగ, మఠం సరియాపల్లి, అర్జునపురంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో అత్యధిక భక్తులు పాల్గొని హనుమాన్ సేవలో తరించారు. అనేక చోట్ల భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం కూడా నిర్వహించారు.

మన్యంలో హెల్మెట్ వాడకంపై వాహనదారుల మొగ్గు

సీతంపేట, మే 12 ప్రభాతవార్త :
సీతంపేట మన్యంలో హెల్మెట్ వాడకంపై ఇటీవల ఎస్సై వై.అమ్మన్నారావు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో వాహనదారులు మార్పు చెందారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం ప్రమాదాలు అరికట్టడానికి ముందడుగు పడింది. గతంలో హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపి రహదారి ప్రమాదాలతో మృత్యువాత పడిన సంఘటనలు లేకపోలేదు. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా అధికంగా నిర్వహించడం వలన మద్యం సేవించి వాహనాలు నడపడానికి వాహనదారులు కొంతవరకు ఆలోచించే పరిస్థితి ఏర్పడింది సీతంపేట ఎస్సై తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాదా సీదాగా మండల సమావేశం

ఇచ్ఛాపురం, మే 12 ప్రభాతవార్త :
మండల పరిషత్ సాధారణ సమావేశం సాదా సీదాగా జరిగింది. మంగళవారం ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సర్వ సభ్య సాధారణ సమావేశం జరిగింది. వైకాపా ప్రభుత్వ హయంలో ఈదుపురం వద్ద ఉన్న కేసుపురం గ్రోయిన్ 80 శాతం మేర పనులు పూర్తి చేయగా అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వంలో బిల్లులు చెల్లించకపోవడంతో మిగిలిన 20 శాతం పనులు నిలిచిపోయి సాగు నీటి ఇబ్బందులు తప్పడం లేదని, సాగు నీటి వనరుల నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మెల్సీ నర్తు రామారావు, కేశుపురం ఎంపీటీసీ చక్రవర్తిలు అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై.ప్రభాకరరావు, ఏవో కె.రామారావు, ఎంఈవో సూర్యరావు,ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

వాడవాడల హనుమాన్ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, మే 12 ప్రభాతవార్త :
ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా వాడ వాడలా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో ముఖ్య కూడళ్లలో ఉన్న హనుమాన్ విగ్రహాలు వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తమలపాకులతో పూజలు నిర్వహించారు. సింధూర లేపనం చేపట్టారు. అన్ని విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన మంగళవారం హనుమాన్ జయంతి కలిసి రావడంతో విశేష పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలధారణ భక్తులు దీక్ష పూర్తి కావడంతో విసర్జన చేశారు.

ఈ నెల15 నుంచి ఎన్‌జేకే క్రికెట్ టోర్నమెంట్

సీతంపేట, మే 12 ప్రభాతవార్త
ఎన్.జి.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 15న పాలకొండ నియోజకవర్గం పరిధిలో ఉన్న భామిని. వీరఘట్టం. సీతంపేట, పాలకొండ మండలాల్లో ఎన్‌జేకే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం క్రికెట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఎన్‌జేకే క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను పాలకొండ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలు రెండో బహుమతి 30 వేల రూపాయలతో పాటు షీల్డ్ కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఎటువంటి రుసుం లేకుండా క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమరక పవన్ పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి



ఆమదాలవలస, మే 11 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు (యాంత్రీకరణ పరికరాలు) అందించేందుకు సిద్ధమైందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా చిన్న సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందజేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. వరికోత యంత్రాలు నూర్పిడి యంత్రాలు ట్రాక్టర్లు పవర్ టిల్లర్లు స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ రైతుల కు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తి స్తుందని సూచించారు. ఈ నెల 19 వరకు గడువు ఉందని, ఆన్లైన్ ద్వారా వచ్చే దరఖాస్తులను ఈ నెల 23 నుండి 25 వరకు లాటరీ పద్ధతిలో రైతులను ఎంపిక చేస్తారని అన్నారు.

CHANGE OF NAME
I, GUMMA VENKATA SANKARA VASU S/o late SATYA PRASADA RAO GUMMA, R/o Temple Street, SRIKAKULAM. Have changed my name from GUMMA VENKATA SANKAR VASU (Old Name) to GUMMA VENKATA SANKARA VASU (New Name). Shall henceforth I will be called as GUMMA VENKATA SANKARA VASU (New Name) for all purpose.

13-05pg10fBVT.qxd:13-05pg10fBVT.qxd 1/1/02 6:56 AM Page 1

గుజరాత్ పేస్‌కు కుప్పకూలిన సన్‌రైజర్స్

వరుసగా అయిదో విజయం

టేబుల్ టాపర్‌గా గిల్ సేన

అహ్మదాబాద్: నరేంద్రమోదీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో గుజరాత్ పేస్ అటాక్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ పేకమేడలా కుప్పకూలింది. 14.5 ఓవర్లలోనే 86 పరుగులకే ఆలౌటైంది. దీంతో గుజరాత్ 82 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. వరుసగా అయిదో విజయం అందుకుంది. ఓవరాల్‌గా 8వ విజయంతో 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. సన్‌రైజర్స్ ఈ పరాజయంతో మూడో స్థానానికి చేరుకుంది. దీంతో ప్లేఆఫ్ చేరాలంటే సన్‌రైజర్స్ ఆడాల్సిన మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

169 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు సిరాజ్ షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో బంతికే ట్రావిస్ హెడ్(0)ను అవుట్ చేశాడు. ఆతర్వాతి వంతు రబడాది అయింది. మొదట అభిషేక్(6)ను క్లీన్ బౌల్డ్ చేసిన రబడ.. ఆ తర్వాత ఇషాన్ కిషన్(11), రవిచంద్రన్(9)ను పెవిలియన్ పంపాడు. మరో ఎండ్‌లో బౌలింగ్‌కు వచ్చిన హోల్డర్, ప్రసిద్ధ్ కృష్ణ... మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. దీంతో సన్‌రైజర్స్ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. ఏ ఒక్కరూ క్రీజ్‌లో నిలదిక్కు కోలేకపోయారు. పాట్ కమిన్స్ చేసిన 19 పరుగులే టాప్ స్కోర్. ఆరుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. గుజరాత్ బౌలర్లలో రబడ, హోల్డర్ చెరో మూడేసి వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు పడగొట్టారు. మహ్మద్ సిరాజ్, రషీద్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌ను ఆరంభంలో ప్రఫుల్ హింగే, మిడిల్‌లో సకిబ్ హుస్సేన్ దెబ్బతీశారు. స్టార్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ (5)ను అద్భుత బంతితో ప్రఫుల్ హింగే అవుట్ చేసి ఆరంభంలోనే షాకిచ్చాడు. ఆ వెంటనే మరో కీలక ప్లేయర్ జోస్ బట్లర్ (7) కూడా ఇషాన్ కిషన్ క్యాచ్ ద్వారా హింగే అవుట్ చేశాడు. దీంతో 26 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో సాయి సుదర్శన్ (44 బంతుల్లో 61), నిశాంత్ సింధు (22) కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. మూడో వికెట్‌కు 38 పరుగుల జోడించారు. ఈ దశలో నిశాంత్‌ను కమిన్స్ అవుట్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ సాయి సుదర్శన్ నిలకడగా ఆడి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇనింగ్స్‌లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉన్నాయి. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 60 పరుగులు జోడించాడు. ఈ దశలో సాకిబ్ హుస్సేన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి సుదర్శన్ అవుట్ అయ్యాడు. ఇన్నింగ్స్ చివర్లో సుందర్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 160 దాటించాడు. 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. 19వ ఓవర్లో రెండు ఫోర్లు, ఓ సిక్స్‌తో 19 రన్స్ చేశాడు. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 168 రన్స్ చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్రఫుల్ హింగే, సాకిబ్ చెరో రెండు వికెట్లు తీసుకోగా.. కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు.

కుస్తీమే సవాల్

వినేష్‌ఫోగట్‌కు మద్దతుగా సాక్షి మాలిక్

న్యూఢిల్లీ: భారత్ రెజ్లింగ్ సమాఖ్య వర్సెస్ వినేష్ ఫోగట్ వ్యవహారం రోజు రోజుకు రాజుకుంటోంది. రెజ్లింగ్ సమాఖ్య వేటు వేయడాన్ని వినేష్ ఫోగట్ సవాల్ చేస్తుంటే, మరోవైపు ఆమెకు మద్దతుగా మాజీ రెజ్లర్ల స్వరం పెరుగుతోంది. తాజాగా ఒలింపిక్ బ్రాంజ్ మెడలిస్ట్ సాక్షి మాలిక్ మద్దతు పలికింది. వినేష్‌ను రెజ్లింగ్ సమాఖ్య అడ్డుకుంటోందని విరుచుకుపడింది. రెజర్లు తిరిగి కెరీర్ ప్రారంభించడానికి ప్రపంచ వ్యాప్తంగా నిబంధనలు సడలిస్తుంటే, భారత్‌లో భిన్న పరిస్థితి ఉందని పేర్కొంది. తల్లులు అయిన తర్వాత కూడా మహిళలు దేశం కోసం ఆడటం, పతకాలు గెలవడం చూస్తున్నామని తన సోషల్ మీడియా పేజీలో వీడియా పోస్ట్ చేశారు. వినేష్‌ను అడ్డుకోవడానికి రెజ్లింగ్ సమాఖ్య నిబంధనలు తీసుకురావడం దుర్మార్గమని.. ఇప్పటికైనా ఆమెకు ట్రయల్స్ నిర్వహించాలని ప్రధాన మంత్రిని, కేంద్ర క్రీడాశాఖ మంత్రిని అభ్యర్ధించారు.

గోండా చేరుకున్న వినేష్ ఫోగట్

డబ్ల్యూఎఫ్ఐ అనర్హురాలిగా ప్రకటించినప్పటికీ.. వినేష్ ధిక్కార వైఖరితో గోండాలో జరుగుతున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌కు హాజరయ్యారు. తన 10 నెలల కుమారుడితో కలిసి మరీ ఈ టోర్నీకి వచ్చింది. ఈ సందర్భంగా డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. గోండా టోర్నీలో పోటీ చేసేందుకు అనుమతించాలని కోరారు. దీనికి డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు నిరాకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెజ్లింగ్ సమాఖ్యపై వినేష్ ఫక్షగట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసియా క్రీడల్లో తాను పాల్గొనకుండా ఉండాలనేదే డబ్ల్యూఎఫ్ఐ లక్ష్యమని ఆరోపించారు.

తాను మళ్లీ పతకాలు గెలుస్తానని వారు భయపడుతున్నారన్నారు. తాను రిటైర్ అవ్వాలని వారు కోరుకుంటున్నారని వినేష్ వాపోయింది. కాగా పలు అంతర్జాతీయ టోర్నీల్లో భారత్‌కు పలు మెడల్స్ అందించింది. నిర్ణీత బరువు పరిమితి కంటే 100 గ్రాములు ఎక్కువగా ఉన్నందుకు 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్ నుండి అనూహ్యంగా అనర్హత వేటుకు గురైన తర్వాత వినేష్ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికారు. తీవ్ర నిరాశకు గురైన ఈ హర్యానా రెజ్లర్ చివరికి రాజకీయాల్లోకి ప్రవేశించి, అదే సంవత్సరం జులనా నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.

థాయ్ ఓపెన్ డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ శుభారంభం

భారత్ షట్లర్లకు సింగిల్స్‌లో పరీక్ష

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్- చిరాగ్ శెట్టి శుభారంభం చేశారు. తొలి రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ముహ్ పుత్ర- బగాస్ మోలానాలను మూడు సెట్ల హోరా హోరీ పోరులో ఓడించారు.ప్రపంచ నంబర్ 4 భారత జోడి... తొలి రౌండ్‌ను 64 నిమిషాల్లో ముగించి తరువాతి రౌండ్‌కు చేరుకున్నారు. తొలి సెట్‌ను 19-21తో చేజార్చుకున్న భారత జోడీ... రెండో సెట్‌లో పుంజుకుంది ఓ దశలో గేమ్ పాయింట్ ను కాచుకుని గట్టెక్కింది. వరుసగా ఏడు పాయింట్లు సాధించి 23-21తో రెండో సెట్ నెగ్గి సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే మూడో సెట్‌లో భారత జోడీ మరింతగా విజృంభించింది. ప్రత్యర్థి జోడీకి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 21-10తో అలవోకగా చేజిక్కించుకుది. కాగా థామస్ కప్ కాంస్య పతకంతో సత్తా చాటిన భారత షట్లర్లు మరో పరీక్షకు సిద్ధమయ్యారు.

పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో జేసన్ హెంగ్ (సింగపూర్)తో లక్ష్యసేన్, లో కీన్ యూ (సింగపూర్)తో కిదాంబి శ్రీకాంత్, కొడయ్ నరవొక (జపాన్)తో ఆయుష్ శెట్టి, కొకి వతనబె (జపాన్)తో తరుణ్

మన్నెపల్లి తలపడను న్నారు. మహిళల సింగిల్స్‌లో సియో టాంగ్ (చైనీస్ తైపీ)తో పి.వి.సింధు, పోర్న్‌పావీ (థాయ్‌లాండ్)తో ఉన్నతి హుడా, వెన్ జాంగ్ (కెనడా)తో మాళ విక బాన్సోద్ తమ పోరాటాన్ని ప్రారంభిస్తారు.



తొలి టెస్ట్‌లో పాక్‌పై బంగ్లా విజయం

ఢాకా: పాకిస్థాన్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఢాకాలో జరిగిన తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్ సంచలనం సృష్టించింది. ఏకంగా 104 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది. అయిదు రోజు ఆటలో 268 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 163 రన్స్‌కే కుప్ప కూలింది. పాక్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా ఫజల్(66) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతావారంతా బంగ్లా పేసర్ల ధాటికి ఒకరు వెనక ఒకరుగా పెవిలియన్ చేరారు. యువ ఫాస్ట్ బౌలర్ నహిద్ రాణా అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 9.5 ఓవర్లలోనే 40 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసిం చాడు. అతడితో పాటు టాస్కిన్ అహ్మద్, తైజుల్ ఇస్లాం తలా రెండు వికెట్లు సాధించారు. కెప్టెన్ నజ్ముల్ సెంచరీతో బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 413 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆ తర్వాత పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌ను 386 పరుగులకు తెరదించి 27 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించింది. రెండో ఇనింగ్స్‌లో బంగ్లా 9 వికెట్లకు 240 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఈలక్ష్యాన్ని ఛేధించలేక పాకిస్తాన్ చతికిలబడింది. కాగా బంగ్లాదేశ్ 24 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై పాకిస్థాన్‌పై తొలి టెస్టు విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో బంగ్లాదేశ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్ట్ మ్యాచ్ మే 16 నుంచి సిల్హెట్ వేదికగా జరగనుంది.

రోమ్ డైమండ్ లీగ్‌కు నీరజ్ చోప్రా దూరం

రోమ్: భారత స్టార్ జావెలిన్ త్రోయర్, రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా... జూన్ 4నుంచి జరగనున్న రోమ్ డైమండ్ లీగ్‌కు దూరమయ్యాడు.అతని పేరు డైమండ్ లీగ్‌లో పాల్గొనే వారి ఎంట్రీ జాబితాలో లేదు. ప్రస్తుతం టర్కీలో ఉన్న చోప్రా.. తిరిగి బరిలోకి దిగేలోపు పూర్తి ఫిట్‌నెస్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. చోప్రా గైర్హాజరీలో సచిన్ యాదవ్.. డైమండ్ లీగ్‌లో బరిలోకి దిగనున్నాడు. మార్చి లో జరిగిన ఒక దేశీయ ఈవెంట్‌లో 89.37 మీటర్ల త్రో నమోదుచేశాడు. గత ఏడాది టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో యాదవ్ నాలుగో స్థానంలో నిలిచాడు.రెండుసార్లు ఒలిపింక్ పతక విజేత అయిన తన స్వదేశీయుడు నీరజ్ చోప్రాను

ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాలు రూ.1.98 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, మే 12: ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ ఆర్థిక సంవత్సరంలో గత చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.1.98 లక్షల కోట్ల నికరలాభం ఆర్జించాయి. వరుసగా నాలుగో ఏడాది కూడా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభదాయకతను పెంచుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. రుణాల్లో వృదిధ, స్థిరాస్తుల నాణ్యతలో మెరుగుదల, రికవరీలు భారీగా పెరగడం, మూలధన స్థితి పటిష్టం చేసుకోవడం ద్వారా బ్యాంకులు లాభాల్లో నిలిచాయని కేంద్రం వెల్లడిం చింది. ప్రభుత్వ బ్యాంకుల్లో కొనసాగుతున్న సంస్కరణలు కూడా ఇందుకు కీలక మయ్యాయి. 2026 మార్చి 31 నాటికి ప్రభుత్వరంగ బ్యాంకుల మొత్తం టర్నోవర్ 12.8శాతం పెరిగి రూ.283.3 లక్షల కోట్లకు చేరింది. డిపాజిట్లు 10.6శాతం వృద్ధితో రూ.156.3 లక్షలకోట్లకు పెరిగితే స్థూల రుణాలు 15.7శాతంపెరిగి 127 లక్షలకోట్లకు చేరాయి. రిటైల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఇ రంగాల్లో రుణవృద్ధి భారీగా నమోదయింది. రిటైల్‌రుణాలు 18.1శాతం, వ్యవసాయ రుణాలు 15.5 శాతం, ఎంఎస్ఎంఇ రుణాలు 18.2శాతం నమోదయ్యాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి స్థూల నిరర్థక ఆస్తులు నిష్పత్తి 193శాతానికి చేరింది.

10 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

ముంబయి, మే 12: దేశీయ స్టాక్ సూచీలు మళ్లీ భారీ నష్టాల్లో ముగి సాయి. వరుసగా నాలుగోసారి కూడా ట్రేడింగ్‌లో నష్టాలు ఎదుర్కొన్నాయి. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ క్షీణించింది. ముడిచమురుదరలు, రూపాయి క్షీణత విదేశీ పెట్టుబడులు విత్‌డ్రా, అమెరికాఇరాన్ శాంతి ఒప్పందంపై సందిగ్ధం వంటివి ముఖ్య కారణాలుగా కనిపిస్తున్నాయి. ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ఓపెన్ ఎఐ నాలుగు బిలియన్ డాలర్ల ఎఐ వెంచర్‌ను ప్రకటించడంతో ఐటి రంగానికి షాక్ తగిలింది. నిఫ్టీ 23,400 మార్కు వద్దనే నిలిచింది. ఐటి, కన్స్యూమర్ డ్యూరబుల్‌స్టాక్స్‌లో భారీ క్షీణత నమోదుకాగా ఎన్ఎస్ఇలో అన్ని సూచీలు కూడా నష్టాల్లోనే మిగిలాయి.బిఎస్ఇ సెన్సెక్స్ 1456.04పాయింట్లు నష్టపోయి 74,559.24 పాయింట్ల వద్ద ముగిస్తే నిఫ్టీ సూచీ కూడా 436.30పాయింట్లు క్షీణించి 23,379.55 పాయింట్లవద్ద నిలిచింది.నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 2.5, నిఫ్టీ 2.1శాతం చొప్పున నష్టపోయాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌తో బిఎస్ఇ టర్నోవర్ పదిలక్షలకోట్లు ఆవి రయింది. ఇన్వెస్టర్ల షేర్లు ధమాల్ కావడంతోనే సంపద కరిగిపోయింది. రిలయన్స్ 1.77శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.77శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.68శాతం చొప్పున భారీ క్షీణతను చవిచూసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.